నవంబరు నెల భారతి
వెలువడింది!
సామాజిక, విజ్ఞాన, సారస్వత విషయములపై రచనలతో కథలతో విమర్శలతో వెలువడు ఉత్తమ శ్రేణి మాసపత్రిక.
తప్పక చదవండి!

# ఆంధ్రపత్రిక

Regd. No. M. 1118 30 2073 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 51 : సంచిక 214

సోమవారం 9-11-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 8 పైసలు

తిరుపతివారి
పేరెంబు బిలాస్ చికోరి యిండస్ట్రీస్ వారి
రోజ్‌బ్రాండ్
చికోరి
అల్లప్పుడు వాడండి.
ఆంధ్రప్రదేశ్ ఏజెన్సీస్ మ్యాన్యుఫాక్చరింగ్
మురుగన్ కంబైన్స్,
జగన్నాథం బిల్డింగ్, విజయవాడ-1.

# అణ్వస్త్రాల నిర్మాణానికై భారతదేశం ఎవరితోనూ పోటీకి దిగదు

## ప్రధానమంత్రి స్పష్టీకరణ: ఇటువంటి పోటీవల్ల ఆర్థికంగా కలిగే దుష్ఫలితాలు గమనించాలని విజ్ఞప్తి

## విదేశ వ్యవహారాలపై అధికార తీర్మానానికి భారత కాంగ్రెసు సంఘ ఏకగ్రీవామోదం

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి) నెహ్రూనగర్, నవంబర్ 8:

"అణువుబాంబుల నిర్మాణం విషయంలో మిగతాదేశాలతో భారతదేశం పోటీపడదు. ఇది ఆర్థికంగా విపరీతభారంతో కూడుకున్నపని. ప్రజల ఆర్థికసౌభాగ్యాన్ని పెంపొందించాలనే ప్రభుత్వ విధానానికి విరుద్ధం" అని ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఇవాళ అఖిలభారత కాంగ్రెస్ సంఘ సమావేశంలో స్పష్టంచేశారు.

చైనా అణువుబాంబు పరీక్షలోగల అంతరార్థాలను జాగ్రత్తగా పరిశీలించిన పిమ్మటే తాన్ ప్రకటన చేస్తున్నానని శ్రీ శాస్త్రి చెప్పారు. రెండు విషయాలలో మనం స్పష్టంగా ఉండాలి. ఒకటి భారతదేశం విబంధ విధానాన్ని అనుసరిస్తుంది. రెండు: అణువు బాంబుల నిర్మాణం విషయంలో మిగతా దేశాలతో పోటీపడటంకన్నా, అణ్వస్త్రాలవల్ల కలిగే ప్రమాదాన్ని, ఉత్పాతాన్ని నిర్మూలించేందుకు మనం ప్రయత్నించాలి" అని ప్రధానమంత్రి విశదంచేశారు.

నమస్కారాలన్నీ ఉపసంహరించుకున్న తరువాత, అఖిలభారత కాంగ్రెస్ సంఘం, అంతర్జాతీయ వ్యవహారాలపై, అధికార తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం సమావేశం 3—30 గంటలకు వాయిదాపడింది. మధ్యాహ్నం ఆహారసమస్యపై చర్చ ప్రారంభమవుతుంది.

ప్రధానమంత్రి తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు.

"ఇటువంటి బృహత్ సమస్యలను పరిశీలించేటప్పుడు, ప్రజలు కలవరం చెందరాదు. అలా కలవరంపడితే, ప్రతిరంగంలోనూ దేశం దెబ్బతింటున్నది. ప్రతి పైసా ఆర్థిక అభ్యున్నతికోసం ఖర్చుపెట్టడం, దేశంలో ప్రజాస్వామిక సౌధాన్ని నిర్మించేందుకు శాయశక్తులా ప్రయత్నించడం చాలా ముఖ్యం జాతీయ, అంతర్జాతీయ పరిస్థితుల దృష్ట్యా చైనామ చూచిగాని, అణ్వస్త్రాలుగల మరి వీరాజ్యాన్ని చూచిగాని భయపడకుండా శాంతి విధానాన్ని అనుసరించడం వినా భారతదేశానికి గత్యంతరంలేదు"

ఏకూటమిలోనూ చేరకుండాఉండటం, అన్ని రాజ్యాంతో శాంతియుతంగా సహజీవనం నెరపడం—ఈ విధానాలకు భారత ప్రభుత్వం కట్టుబడిఉంది. అణ్వస్త్ర నిర్మాణం క్రిందకి పోవాలని భారతదేశం ఆలోచించజాలదు. ఏదేశానికి మనం ఆర్థికంగా రాజకీయంగా బానిసలం కాలేం, ఏమైనాసరే, మన స్వాతంత్ర్యాన్ని మనం రక్షించుకు తీరాలి."

సింహళంలోని భారతీయుల సమస్యపై శ్రీలంకప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం (ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి) గట్టిగా సమర్థించుకుంటూ, మొత్తంమీద ఒప్పందం ఆమోదించబడుతుందనడంలో తమ కెలాంటి సందేహంలేదన్నారు. భారత, సింహళదేశాలు మరింత సన్నిహితమయ్యేందుకు ఆ ఒప్పందం దోహదం చేస్తుందన్నారు.

సింహళ భారతీయుల సమస్యపై నిన్న తమను విమర్శించిన మద్రాసు సభ్యుని నెమ్మదిగా చీవాట్లుపెడుతూ (ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి) ఇలా అన్నారు:

"ఢిల్లీలో సింహళప్రధానితో సంప్రదింపులు జరుగుతుండగా — ప్రభుత్వంలోని, ప్రభుత్వంతో సంబంధములేని లేమిళప్రముఖులతో నేను ఎప్పటికప్పుడు సంప్రతిస్తూనే వచ్చాను. సింహళములోని భారతీయ సంతతివారి విషయమై తమిళనాడు ప్రజలు ఆందోళన చెందుతున్నారని నాకు తెలుసు. ఎందుకంటే సింహళములోని భారతీయులు చాలా వరకు తమిళులు.

తమిళనాడుకు చెందిన మన స్నేహితులకు వారు కేంద్ర మంత్రివర్గానికి చెందినవారైనా, రాష్ట్ర మంత్రివర్గానికి చెందినవారైనా వారికి, కాంగ్రెసు అధ్యక్షునికి చెప్పకుండా నేనేమీ మరుగువరచలేదు. ఇంకా మించుగా ఈ విషయాన్నిగూర్చి చర్చించే, వారితో పూర్తిగా సంప్రతించే మే మీ తీర్మానానికి వచ్చాను. వాళ్లు పూర్తిగా ఆంగీకరిస్తారో లేదో నాకు తెలియదు. కాని నేను చేసినదాన్ని వారు వ్యతిరేకించలేదనడంలో సందేహంలేదు.

### ధేబర్ హెచ్చరిక

**"భారతదేశానికి అణుబాంబు తయారుచేయడం అసాధ్యమైన విషయం ఏమీకాదు. తయారు చేయగలరు. అయితే ముప్పయి సంవత్సరాలనుండీ ఈ దేశం అనుసరిస్తున్న విధానం దృష్ట్యా ఈనాటికి దిగడం ఎంతమాత్రము వాంఛనీయం. యుక్తమూ గమనించవలసిందిగా సభ్యులను కోరుతున్నాను" అని శ్రీ యు. ఎన్. ధేబర్ నేడు అఖిలభారత కాంగ్రెస్ సమావేశంలో హెచ్చరించారు.**

అంతర్జాతీయ వ్యవహారాల తీర్మానముపై యివాళ ఉదయముఅఖిలభారత కాంగ్రెస్‌సంఘ సమావేశము రెండవరోజు చర్చలోపాల్గొంటూ శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తి వినియోగము, తటస్థ విధానములో భారత ప్రభుత్వ విదేశాంగ నీతిని మాజీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. యన్. ధేబర్ గట్టిగా సమర్థించారు.

శ్రీ ధేబర్ ప్రసంగానికి పెద్దగా హర్షధ్వానాలు అవీ లేకపోయినా 300 పైచిలుకు ప్రతినిధులు వారి ఉపన్యాసాన్ని శ్రద్ధగా ఆలకించారు.

భారత విదేశాంగ నీతిని సవివరంగా, సమగ్రంగా గట్టిగా వివరిస్తూ, శ్రీ ధేబర్ ఇంకా ఇలా అన్నారు:

"భారతదేశమే కాదు, ప్రపంచములో ఏదేశమైనా సరే అణుబాంబులను తయారు చేస్తే అవి శ్రేయోరాజ్యలక్షణాన్ని కోల్పోయి, "పైచిక రాజ్యాలు" అవుతాయి" అన్నారు.

ప్రారంభములో శ్రీ ధేబర్ ఇలా చెప్పారు: "నెహ్రూ స్వర్గస్థుడైనతరువాత అఖిలభారత కాంగ్రెసు సంఘం సమావేశ మవడము ఇది రెండవసారి. విదేశ వ్యవహారాలపై చర్చ జరగడము ఇదే ప్రథమం. ఈ ప్రభుత్వము విద్యుత్ స్వల్పకాలమే వస్తుటికీ దేశీయ వ్యవహారాల్లోను, అంతర్జాతీయ వ్యవహారాల్లోను ప్రశంసనీయంగా వ్యవహరించింది. శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఇరుగుపొరుగు దేశాలైన నేపాల్ బర్మా, సింహళములతో సన్నిహిత సంబంధమును ఏర్పాటు చేయగలిగారు. ఇరుగు పొరుగువారిని ప్రేమించడము చాలా కష్టం. ద్వేషించడము సులభం. కష్టాలు ఎదుర్కొనగలవారికే కష్టాలు వస్తాయి. అందువలన చైనావారి అణుబాంబు ప్రయోగానికి బెదిరిపోకూడదు. అణుబాంబు దుష్ఫలితాలను గూర్చి ప్రపంచ అభిప్రాయాన్ని సమీకరించుటకు యత్నించాలి."



భారత ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి గుంటూరుకు విచ్చేసిన సందర్భంలో, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, కేంద్ర ఉక్కుగనుల మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి స్వాగతమిచ్చినప్పటిదృశ్యం.

## కొలంబో ప్రతిపాదనలు పూర్తిగా ఆమోదిస్తేనే చర్చలు

### చైనాకు భారత్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, నవంబర్ 7:

"సరిహద్దు సమస్య శాంతియుతముగా పరిష్కారము కావాలనుకుంటే చైనా వెర్రిమొర్రి షరతులుపెట్టకుండా కొలంబో ప్రతిపాదనలను పూర్తిగా ఆమోదించాలని అప్పుడు గాని ఉభయదేశాలమధ్య రాయబారాలకు అవకాశము ఏర్పడదని నిన్న పెకింగుకు పంపిన ఒకపత్రములో భారత దేశము మరల సుస్పష్టము చేసింది.

**మరొకపత్రముద్వారా ఆగస్టు 27-న సిక్కిం సరిహద్దును అతిక్రమించినందుకు భారత్ తన అసమ్మతిని తెలియజేసింది.**

చైనా విదేశాంగ కార్యాలయంవారి 1964 సెప్టెంబరు 28 వ తేదీ నివేదికకు భారత్ యిచ్చిన సమాధానములో ఇంకా ఇలా చెప్పారు: "విదేశ వ్యవహారాల మంత్రిత్వము అక్టోబరు 5 న ఒక అధికార ప్రతినిధి ద్వారా భారత్ టిబెట్‌లో అక్రమంగా ప్రవేశించవదని చైనా ఆరోపణను నిష్కర్షగా ఖండించి వున్నారు. సిక్కిం, టిబెట్‌ల మధ్య సరిహద్దులు ఖచ్చితముగా తేలివున్నాయి. భారత్ సైన్యము ఎప్పుడూ ఎక్కడా హద్దు మీరలేదు. చైనా ఆరోపణ కేవలం కట్టుకథ, అభూత కల్పన, తప్ప మరేమీ కాదు. ప్రచార ప్రయోజనము కోసము, చైనా భారత్ సరిహద్దుల్లో ఉద్రిక్తతను నిలబెట్టుటకు చేస్తున్న ఆరోపణలు తప్ప ఇవి ఇంకేమీ గావు.

చైనావారు తమ వత్తంలో భారతసైన్యము తుంగ్‌చూలా, పీలుంగ్‌లా, తగ్గిలాదగ్గర అంతర్జాతీయ సరిహద్దునుఅతిక్రమించినట్లు ఆరోపించబడింది. సిక్కిం—టిబెట్ సరిహద్దులో భారతప్రభుత్వానికి తెలిసి కనుమలో వీని పేర్లు ఎక్కడా కనబడవు. చైనా ఈ కనుమలు ఎక్కడవున్నాయో వాటికి నామాంతరములు ఏమిటో తెలుపలేదు. చెనాన్ తమతో పాటు అక్టోబరు 9 వ పెకింగ్ రివ్యూ ప్రచురించిన వచనములో ఈ కనుమలకు గుర్తులు ఇవ్వలేదు. పెకింగ్ రివ్యూలో ప్రకటించిన చిత్రపటము కేవలం ప్రచారంతప్ప మరేమీ గాదు. భారతసైన్యము చైనావైపు 11 సరిహద్దుల్లో 7 పైనిలిస్థావరాలను నిర్మించినారనేది పూర్తిగా ఆధారరహితమైనది.

తెనాలిరైల్వేస్టేషన్‌లో ప్రధానమంత్రి లాల్‌బహదూర్‌శాస్త్రికొంచెంసేపు ఆగినప్పుడు ప్రజలు జయధ్వానాలతో వారికి స్వాగతం ఇచ్చారు.

## ఆహారం విషయంలో భయం వద్దు: కొత్తపంట రాగానే పరిస్థితి మెరుగు

### ప్రజలకు కాంగ్రెస్ కార్యవర్గం అభయం: ప్రభుత్వ చర్యలకు హర్షిస్తూ తీర్మానామోదం

నెహ్రూనగర్ (గుంటూరు), నవంబర్ 8:

**"నేటి ఆహారపరిస్థితినిగూర్చి భయపడటానికిగాని, అనవసరమైన ఆందోళనకుగాని కారణంలేదు. కొత్తపంట మార్కెట్‌కు రావడముతో సాధారణంగా సప్లయిలు బాగా లభ్యమవుతాయి. ఆ పైమాసాలలో పరిస్థితిని ఎదుర్కొవచ్చు. ఆహారపరిస్థితి విషయంలో ఉదాసీన భావంతో వ్యవహరించరాదు. పరిస్థితిని చాలా జాగ్రత్తగా గమనిస్తూవుండాలి" అని ఆహారపరిస్థితిపై కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ రూపొందించిన తీర్మానంలో పేర్కొనబడింది.**

నేడు ఎ. ఐ. సి. సి. సమావేశం ముందుంచబడే యీ తీర్మానములో రేషనింగ్ విషయం పేర్కొనబడలేదు. ధరల నిర్ణయము, ఆహారధాన్యాల కార్పొరేషన ఏర్పాటు, దిగుమతుల కొనసాగింపు, ఆహారధాన్యాల నిల్వలను పెంచుకుంటూ రావడం మొదలైన విషయాలకు సంబంధించి ప్రభుత్వ విధానాలను యీ తీర్మానం పూర్తిగా బలపరచింది.

భారత ప్రభుత్వం అర్డినెన్సును జారీచేసినందుకు యిందులో హర్షాన్ని వెల్లడించడమైనది; అధిక వ్యవసాయోత్పత్తి ఆవశ్యకతను నొక్కి వక్కాణిస్తూ, ఈ విషయంలోను లభ్యమయ్యే ఆహార ధాన్యాలు వగైరాలను సమంగా పంపిణీ చేయడంలోను కృత నిశ్చయంతో కృషి చేయాలని కోరడమైనది.

(రేషనింగు విషయంలో తుది నిర్ణయము తీసుకునే నిమిత్తము ముఖ్యమంత్రులు ఈనెల 17 వ తేదీన ఢిల్లీలో సమావేశమయ్యేందుకు నిన్న నిర్ణయించడమైనది.)

నేటి ఆహార పరిస్థితిపై కాంగ్రెసు వర్కింగ్ కమిటీ తీర్మానం పూర్తి పాఠం కింది విధంగా వుంది:

"1964 ఆగస్టులో అఖిల భారత కాంగ్రెసు సంఘం న్యూఢిల్లీలో సమావేశమైనప్పుడు అప్పటి ఆహార పరిస్థితిని గూర్చి ఆలోచించి కొన్ని నిర్ణయాలు తీసుకొన్నది. అప్పటినుండి ఆ నిర్ణయాల మేరకు భారత ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రతించి వివిధ చర్యలు తీసుకోవడమును కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సంతృప్తితో గమనించింది. ఉదాహరణకు బియ్యం, గోధుమలు, జొన్నలు, వప్పనూనెల విషయంలో ఉత్పత్తిదార్లకి చేయ్ధరలు నిర్ణయించబడినవి. ఈ ధరలు ప్రస్తుతానికి తాత్కాలిక ప్రాతిపదికపై నిర్ణయించబడినవి. సాధక బాధకాలన్నిటిని పరిశీలించిన తరువాత తృణధాన్యాల ధరల నిర్ణయించేందుకుగాను శాశ్వతసంఘాన్ని ఒకదానిని త్వరలో ఏర్పాటు చేసేందుకు భారత ప్రభుత్వము తలపెట్టడాన్ని వర్కింగ్ కమిటీ గమనించింది. ప్రజలకు ఆహారధాన్యాలు సరఫరా అయ్యేట్లు చూచేదృష్ట్యా ఆహారధాన్యాల కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వము నిర్ణయించింది. ఈ కార్పొరేషన్ స్థాపనకు సంబంధించిన బిల్లువచ్చే పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెట్టబడుతుందనికూడా కాంగ్రెసు వర్కింగ్ కమిటీ గమనించింది.

కొత్తపంట మార్కెట్‌కు రావడంతో, త్వరలో సాధారణ సప్లయిలు ప్రజలకు బాగా అందుతాయి. అయినప్పటికి పరిస్థితిని చాలా జాగ్రత్తగా యింకా కనిపెట్టి వుండవలసి వుంటుంది. సప్లయిలను పెంచేనిమిత్తము సాధ్యమైనంత ఎక్కువగా బియ్యం, గోధుమలు దిగుమతి చేసుకోవడాన్ని ప్రభుత్వము కొనసాగించదలచింది.

ముఖ్యంగా బియ్యం దిగుమతివిషయంలో విదేశీ దవ్వంలో వెంటనే డబ్బుచెల్లించడం లాంటి ఇబ్బందులున్నాయి. అంతేగాకుండా భారత్ కొనడానికి ఇతర దేశాలలో లభ్యమయ్యే బియ్యంకూడా పరిమితమే. ప్రతి ప్రదేశ్‌లోను ఆహార సంఘంను ఏర్పాటుచేయాలని, తీసుకోవలసిన చర్యకు సంబంధించిన కార్యక్రమాన్ని ఆ సంఘం రూపొందించాలని ఎ. ఐ. సి. సి. సూచిస్తున్నది. రైతులనుండి ఆహారధాన్యాలను ఖరీదుచేయడంలో సహాయ పడవలసిందిగా కార్యకర్తలకు విజ్ఞప్తిచేయాలి. ఎలాటి బలవంతము లేకుండా చూచేందుకు అన్నివిధాల జాగ్రత్త వహించాలి. ఈ విషయంలో కాంగ్రెసు వాదులపై పెద్ద బాధ్యత పడుతుంది. (ప్రజా సేవాభావంతో, మనఃపూర్వకంగా యీ పనిని కాంగ్రెసువాదులు చేబట్టుతారని ఎ. ఐ. సి. సి. ఆశిస్తున్నది.

భారతప్రభుత్వము తీసుకున్న విధాన నిర్ణయాలను పరిపాలన విభాగమువారు సక్రమంగా గట్టిగా అమలుచేయడము అవసరమని యీ కమిటీ భావిస్తున్నది. వ్యవసాయదారులనుండి ఆహార ధాన్యాలను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు కొని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ప్రజలకు అమ్మడము అవసరము, తన ధరల విధానము గట్టిగా అమలుజరుపబడేట్టు చూచే నిమిత్తము, యీ విషయంలో నేరస్థుల విషయంలో సత్వరంగా, గట్టిగా వ్యవహరించేందుకుగాను భారత ప్రభుత్వము ఆర్డినెన్సును జారీచేయడము హర్షదాయకము. ఏలాటి భయానికిగాని లేక అవసర ఆందోళనకుగాని కారణమేమీ లేదని నొక్కివక్కాణించదలచాము. వంటలు బాగున్నాయి. రానున్న మాసాలలో పరిస్థితిని విశ్వాసంతో ఎదుర్కొవచ్చు.

## పాకిస్తాన్ ఎన్నికలలో విస్తృతంగా దొమ్మీలు

### ఓటర్లపై పోలీసు లాటీచార్జీ: ఊరేగింపులో కత్తిపోట్లు, అనేకులకు గాయాలు

కరాచీ, నవంబర్ 8: కరాచిలో 8 వ రోజు పోలింగ్ సందర్భంలో నిన్న చాలాచోట్ల అల్లర్లుజరిగి పోలింగ్ పాడైపోయిందని, సంయుక్త ప్రతిపక్షాలవారు ప్రకటించారు.

గెలుపొందిన ప్రతిపక్షఅభ్యర్థి తాలూకు వారు నిన్న ఊరేగింపు బయలుదేరితీయగా అధికారపక్షానికి చెందినవారు ఆ ఊరేగింపుపై దాడిచేసి, ఒకణ్ణి కత్తితో పొడిచారు. ఈదాడిలో ఇంకా అనేకులకు గాయాలు తగిలాయి.

లాంధి, మారిక్ ప్రాంతాలలో కూడా ఎన్నికం కొట్లాటలు జరిగి పలువురు గాయపడినట్లు ప్రతిపక్షాలవారు ప్రకటించారు.

ఈ ప్రకటనలో ఇంకా ఇలాఉంది: "బురార్ కాలనీలో నిన్నఉదయం పలుగురు అభ్యర్థులు మధ్య సమాధానం కుదిరి, ఎన్నికల అధికారి అనుమతికూడా లభించినందున నాలుగుఓటర్ల క్యూలు ఏర్పాటైనాయి. పోలింగ్‌ధోరణి కనిపెట్టి అధికారపక్షం అభ్యర్థి ఒప్పందాన్ని భగ్నంచేయడానికి పూనుకొన్నారు. ఒక సీనియర్ పోలీసు అధికారిని పిలువనంపారు. ఆయన వచ్చి అందర్నీ ఒక క్యూలో నిలబడమన్నారు. మిగతా అభ్యర్థులు, ఓటర్లు ఆసంతృప్తి వెల్లడించగా, వారిపై లాటీఛార్జీచేశారు. తతిమ్మా ముగ్గురు అభ్యర్థులతాలూకు ఓటర్లక్యూలు చెదరిపోయాయి. అఅందర్నీ కొట్టారు. వారి గుడారాలను వేలుపట్టించేశారు. అధికారపక్షం అభ్యర్థి క్యూ లోలికి పోకుండా ఆక్యూలో వారిచే ఓటు చేయించారు."

మొన్న కరాచి, లాహోర్‌లలో పోలింగ్ సందర్భంలో జరిగిన పాయుధ సంఘర్షణలలో మరో వ్యక్తి మరణించాడు. 70 మందికి గాయాలు తగిలాయి.

మొత్తం పశ్చిమ పాకిస్తాన్‌లో ఈ ఎనిమిది రోజుల పోలింగ్‌లో 11 మంది మరణించారు. 150 మంది గాయపడ్డారు.

## 'ప్రపంచంలో మార్పులదృష్ట్యా విదేశీ విధానం పరిశీలించాలి'

### భారత కాంగ్రెస్ సంఘ సభలో విదేశాంగమంత్రి స్వరణ్ సింగ్ ఉద్ఘాటన

నెహ్రూనగర్, నవంబర్ 8:

**ఇటీవల ప్రపంచంలో వచ్చిన మార్పులను దృష్టిలో ఉంచుకుని భారత దేశపు తటస్థ, శాంతియుత సహజీవనవిధానాన్ని పరిశీలించాలని కేంద్ర విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ కాంగ్రెసు సంఘ సమావేశంలో హెచ్చరించారు.**

ఇటీవల వచ్చిన పెద్ద మార్పులు రష్యానాయకత్వంలో వచ్చిన మార్పు, శ్రీ జాన్సన్ అమెరికా అధ్యక్షునిగా ఎన్నికకావటం, బ్రిటన్‌లో లేబర్ పార్టీ అధికారానికి రావటం, అన్నింటికన్నా పైగా శాంతి విబంధ విధానాల మహానాయకుడు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ మరణించటం అని ఆయన పేర్కొన్నారు.

వీటన్నిటికితోడు చైనా అణుబాంబును ప్రయోగించిందని ఆయన అన్నారు.

శ్రీ స్వరణ్ సింగ్ యింకా యిలా అన్నారు "ఈ మార్పులను విడిగాపెట్టి ఆలోచిస్తే ప్రయోజనకరమైన నిర్ధారణలను చేసుకోలేకపోవచ్చును.

భారత విదేశాంగ విధానాన్ని వివిధ పరిణామాలన్నిటిని చేర్చి పరిశీలించి రూపొందిస్తే భారతవిధానం దేశ ప్రయోజనాలను మాత్రమేగాక ప్రపంచంయొక్క శ్రేయస్సును కూడా దృష్టిలో ఉంచుకుని రూపొందించబడినట్టు ఎవరికైనా నమ్మకం కలుగుతుంది.

"భారత విదేశాంగ విధానంలోని రెండు ప్రతిపదిక సూత్రాలు అనగా శాంతియుత సహజీవనం, విబంధ విధానం వీటినిగూర్చి నిన్న కొంతమంది సభ్యులు అనేకరకాలుగా వ్యాఖ్యానించారు. కొంతమంది మనం మళ్ళా కొంత పరిశీలన చేయాలని బహు అస్పష్టంగామాటాడారు. పునః పరిశీలనచేసి, ఏదైనా మార్పు అవసరమేమో చూడటానికి ప్రయత్నించటం ఎప్పుడూ మంచిదే.

"ఆగ్రరాజ్యాలు ఒకదానితో మరొకటి పోరాడటానికి సిద్ధంగాఉన్న సమయంలో, ప్రపంచశాంతికి భంగం వాటిల్లనున్న తరుణంలో భారత్ తాటస్థ్యం, శాంతియుత సహజీవనాలకు సంబంధించిన విధానాన్ని అనుసరించింది.

"కీర్తిశేషులు శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ శాంతియుత సహజీవనాన్నిగూర్చి ఎలుగెత్తి చాటారు. అప్పటినుండీ ఈ విధానాన్ని దేశదేశాలన్నీ బాగా గుర్తిస్తూవచ్చాయి. ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికాదేశాలు సైతం ఈ విధానాన్ని అనుసరిస్తున్నాయి. పాటిసంఖ్యానాటికి పెరుగుతున్నది. కైరో సభకు హాజరైన దేశాలసంఖ్య బెల్గ్రేడ్ విబంధదేశాల సభకు హాజరైన దేశాలసంఖ్యకు రెట్టింపు పైచిలుకు ఉండటమే దీనికి తార్కాణం,

"తాటస్థ్యం, శాంతియుత సహజీవన విధానం ఇంతవిస్తృతంగా ఆదరింపబడుతున్నప్పుడు భారతదేశమే ఈ విధానయొక్క సూత్రాలు ఎంతవరకు సమంజసమైనవి శంకించటం పరిస్థితిని పరిగ్గా అర్థం చేసుకోనక పొరబాటే అవుతుంది. కనుక సమస్యలే మనల పీడిస్తున్నాయి. అందువల్ల మనం విషయాలను సంకుచిత దృష్టితోనే, (పొస్వ దృష్టితోను చూసేస్థితికి వచ్చాం.

"ఇప్పుడు ప్రపంచమంతటా విబంధదేశాలు ఏర్పడ్డాయి. భారత్ ఇతర శాంతికాముక దేశాలతో సహకరించి శాంతి, నిరాయుధీకరణలకు అనుకూలంగా ప్రపంచప్రజల అభిప్రాయాన్ని సమీకరించటానికి ప్రయత్నించాలి.

"అణ్వస్త్ర పోటీని, ఉత్పత్తిని, అణ్వస్త్రాల ప్రయోగాన్ని నిరమించాలని కైరోసభ సర్వదేశాలకు విజ్ఞప్తి చేసినప్పటికీ దానిని ఉల్లంఘించి చైనా అణుబాంబు ప్రయోగం జరిపింది. దీనితో శాంతి స్థాపనకు జరుగుతున్న అంతర్జాతీయ కృషికి దెబ్బతగిలినపరిస్థితి ఏర్పడింది.

"భారత్ పాకిస్తాన్‌తో స్నేహ సంబంధాలను ఉంచుకోవటానికి తాను చేయగిల్గినదంతా చేసింది. భారత్ పాకిస్తాన్‌తో నిర్యుద్ధ సంధి చేసుకోవటానికి ప్రతిపాదనచేసింది. తగ్గాలన్నిటిని శాంతియుత సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకోవటానికి సంసిద్ధతను ప్రకటించింది. అయినా పాకిస్తాన్ వద్దనుండి తగు సమాధానం రాలేదు.

"పాక్ నాయకులలో కొందరింకా భారతపట్ల ద్వేషభావాన్ని వెలి గ్రక్కుతున్నారు. "భారత్‌ను ద్వేషించు" ఉద్యమాన్ని నడిపించుతున్నారు. పాక్‌ధోరణి ఏవిధంగా ఉన్నప్పటికీ పొరుగు రాజ్యాలతో తనకున్న పేచీలను శాంతియుతంగా పరిష్కరించుకోవటానికి భారత కృషి కొనసాగుతుంది. ఇది సులభమైన పనికాదుకాని భవిష్యత్తులో చిక్కులు రాకుండా ఉండాలంటే మనమీ విధానాన్ని అనుసరించాల్సి ఉన్నది.

"దురదృష్టవశాత్తు చైనా లోకాభిప్రాయానికి వ్యతిరేకమైన విధానాన్ని అనుసరిస్తున్నది. చైనా లోకంలో ఉద్రిక్తతను సృష్టిస్తున్నది. దురాక్రమణోద్దేశాలను పెంపొందించుకుంటున్నది. ఇటువంటి సమాదాన్ని ఎదుర్కొనటానికి భారత్ సిద్ధపడి ఉండాలి. భారత్ దురాక్రమణ జరిపినందేనికీ తలవంచజాలదు.

"మరోవంక భారత్ శాంతి విధానాన్ని కొనసాగిస్తూ, సంప్రతింపులద్వారా చైనాతో వచ్చిన వివాదాలను పరిష్కరించుకోవటానికి ప్రయత్నిస్తుంది.

### ఇందిరాగాంధి

హైదరాబాద్, నవంబరు 8: కేంద్ర ప్రభుత్వ బ్రాడ్‌కాస్టింగ్, సమాచారశాఖ మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఇవాళ ఉదయం విమానంలో ఇక్కడికివచ్చారు.

ప్రభుత్వప్రధాన కార్యదర్శి శ్రీ కె.ఎన్. అనంతరామన్, హైదరాబాదు కలెక్టరు శ్రీ ఎన్. రామన్, పోలీసు కమీషనర్ శ్రీ విశ్వనాథ్ సింగ్ తదితర అధికార, అనధికార ముఖ్యులు విమానాశ్రయంలో స్వాగతం ఇచ్చారు.

శ్రీమతి ఇందిరాగాంధి ఇక్కడి మంచి కారులో గుంటూరు బయల్దుదేరి వెళ్లారు.

# *దినఫలం*

9-11-1964 సోమవారం

[శక సం॥ 1886 కార్తికమాసం 18]

మేషం :

(అశ్వి, భర, కృ 1పా)

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలన్నీ త్రుటుకుగా నెరవేరతాయి. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు. డబ్బుకు సంబంధించిన వాగ్దానాలను చేయడంవల్ల నష్టముండు చికాకులు కలగవచ్చును. భరణి నక్షత్రజాతకులకు అంతబాగా ఉండదు.

వృషభం :

(కృ 2, 3, 4 పా, రోహి, మృ 1, 2 పా)

ఈదినంకూడా అంత బాగా ఉంటుందని ఆశించడానికి అవకాశంలేదు. స్థిరాస్తి వ్యవహారాల్లో కొత్తసమస్యలు తలఎత్తవచ్చును. రాజకీయ వ్యవహారాల్లో చేజిక్కిన అవకాశాలనుకూడా పూర్తిగా వినియోగించుకొనలేని పరిస్థితి యేర్పడుతుంది. మృగశిర నక్షత్రజాతకులకు చెడ్డగా ఉంటుంది.

మిథునం :

(మృ 3, 4 పా, ఆర్ద్ర, పున 1, 2, 3 పా)

వ్యాపారం సంతృప్తికరంగా ఉంటుంది. అధికారులవలన జరగబోయే పనులు సులువుగా నెరవేరడంవలన వృత్తిలో అభివృద్ధిని సాధించగలరు. సాహిత్య వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణించడానికి తగినఅవకాశం లభిస్తుంది. ఆర్ద్రా నక్షత్రజాతకులకు చాలా బాగుంటుంది.

కర్కాటకం :

(పున 4 పా, పుష్య, ఆశ్లే)

డబ్బుయిచ్చి పుచ్చుకోవడాల్లో కొన్ని చికాకులు రాగలసూచనలు ఉన్నాయి: ఉద్యోగంలో మీకు అంతగా యిష్టంకాని పరిస్థితులు యేర్పడవచ్చును. సాటివారితో వాద ప్రతివాదాలకు దిగడం మంచిదికాదు. ఆశ్లేష నక్షత్ర జాతకులు మిక్కిలి జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

సింహం :

(మఘ, పుబ్బ, ఉత్తర 1 పా)

భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల్లో ఆదాయం పెరగడానికి అవకాశంఉంది. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. సాంఘికకార్యక్రమాలు విరాటంకంగా నెరవేరతాయి. పుబ్బానక్షత్రజాతకులకు మాత్రం అంతబాగా ఉండకపోవచ్చును.

కన్య :

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా)

వృత్తివ్యాపారాల్లో మీ ఆలోచనలు ఫలించడానికితగిన అవకాశాలు యేర్పడతాయి. రావలసిన డబ్బు సమయానికి అందగల సూచనలు ఉన్నాయి. రాజకీయవ్యవహారాల్లో అనుకూల పరిస్థితులు యేర్పడతాయి. చిత్తానక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

తుల :

(చి 3, 4 పా, స్వాతి, విశా 1, 2, 3 పా)

ఈదినం మీరు మనవిజయాల్ని యేమీ సాధించలేకపోయినా. మీరు ప్రయత్నించిన వ్యవహారాలు శమలేకుండా నెరవేరతాయి. కొంతమంది మిత్రుల నిమిత్తం అర్థికంగా తొట్రుపాటుకు గురికాగల సూచనలు ఉన్నాయి. స్వాతినక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగుంటుంది.

వృశ్చికం :

(విశా 4 పా, అనూ, జ్యే)

కుటుంబకార్యక్రమాలు కొద్దిమార్పులతో నెరవేరగలవు. వ్యాపారవిస్తరణ ప్రయత్నాలు సామాన్యంగా ఉంటాయి. వినోదకార్యక్రమాల్లో పాల్గొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు. అనూరాధా నక్షత్రజాతకులకు మిగిలినవారికంటే బాగుంటుంది.

ధనుస్సు :

(మూల, పూ షా, ఉషా 1 పా)

భారీయెత్తున చేసే వ్యాపారాల్లో అనుకూల పరిస్థితులు యేర్పడతాయి. ఉద్యోగంలో మీ పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. కుటుంబసంతోషం లభిస్తుంది. ఆలంకార వస్తువులు కొంటారు. పూర్వాషాఢా నక్షత్రజాతకులకు మాత్రం అంతబాగా ఉండదు.

మకరం :

(ఉషా 2, 3, 4 పా, శ్రవ, ధని 1, 2 పా)

వృత్తివ్యాపారాల్లో అకస్మికంగా కొన్ని చికాకులు యేర్పడడంవలన మానసికాందోళన కలుగుతుంది. రావలసిన డబ్బు సమయానికి అందకపోవచ్చును. ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. ధనిష్ఠానక్షత్ర జాతకులు మిక్కిలి జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కుంభం :

(ధని 3, 4 పా, శత, పూభా 1, 2, 3 పా)

వృత్తివ్యాపారాల్లో మీ కార్యక్రమాలు సంతృప్తికరంగా నెరవేరతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు స్వల్పంగా లభించవచ్చును. కోర్టు వ్యవహారాల్లో మీ వాదం గెలవడానికి తగిన పరిస్థితులు యేర్పడతాయి. పూర్వాభాద్ర నక్షత్రజాతకులకు అంతగా ఉండదు.

మీనం :

(పూభా 4 పా, ఉభా, రేవ)

బాగస్వాములతో స్వల్ప భేదాభిప్రాయాలు వచ్చినా అన్ని కార్యక్రమాలూ నిరాటంకంగా నెరవేరతాయి. ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. ఉత్తరాభాద్రా నక్షత్ర జాతకులకు చాలా బాగుంటుంది.

-మహేష్]


స్టేడ్ గర్ల్స్ హయ్యర్ సెకండరీ స్కూల్
రాజమండ్రి

గ్రేడు II తెలుగు పండిట్ పుద్యోగముకు వెంటనే పూర్తి అర్హతలుగల స్త్రీల అభ్యర్థి కావలయును. నూతన జీతం స్కేలుతో సి. ఎ. మరియు డి.ఎ. యివ్వబడును. కరస్పాండెంటుకు దరఖాస్తు చేస్తూ ఒక కాపీని ఇన్‌స్పెక్ట్రస్ ఆఫ్ గర్ల్స్ స్కూల్స్, రాజమండ్రికి పంపవలయును. హెడ్‌మిస్ట్రెస్ & కరస్పాండెంట్.

మడకలవారిపల్లె గ్రామపంచాయతీ
కడప జిల్లా, బద్వేల్ తాలూకా

టెండరు నోటీసు

కడపజిల్లా, బద్వేల్ తాలూకా, మడకలవారిపల్లె గ్రామ పంచాయతీకి 31-3-65 తేదీవరకు కిర్బ్రాయల్ సప్లయిచేయుటకుగాను, మరియు లైటింగు అర్టికల్సు సప్లయిచేయుటకు 28-11-64 తేదీ శనివారము సాయంత్రము 4 గంటలవరకు పంచాయతి సర్పంచ్ గారిచేగాని, లేక వారి అధికారముపొందిన వారిచేగాని, సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. టెండర్లు అప్పుడు హాజరైన టెండరుదారుల సమక్షమున టెండర్లు తెరవబడును. ప్రతి యొక్క టెండరుదారుడు యీ క్రింద కనుబరచిన డిపాజిటుకట్టి టెండరు చేయవలయును.

పూర్తి వివరములు పంచాయతి ఆఫీసులో పనిచేయు కాలమునందు తెలుసుకొనవచ్చును.

| వివరము | కట్టవలసిన ధరావతు |
|---|---|
| 1. క్లోరోసిన్, విధి దీపములు పూర్తి శెట్లు (అనగా ఇనుపచట్టము, డోము అడ్డములు, బర్నర్లు, ఆయల్ కాన్‌తోసహా) 10 శెట్లకు | 50/- |
| 2. 31-3-65 తేదీవరకు కిర్బ్రాయల్ సప్లయిచేయుటకు. | 50/- |

జి. వెంగల్ రెడ్డి, సర్పంచు.
మడకలవారిపల్లె పంచాయితి.
బద్వేలు తాలూకా, కడపజిల్లా, 5-11-64.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు
హైదరాబాదు.

టెండరు నోటీసు నెం. TP/7/64

శ్రీశైలం ప్రాజెక్టువద్ద మనుష్యులను మరియు సామగ్రిని పైకి చేర్చుటకుగాను అవసరమైన "యిన్‌క్లయిన్డ్ హోయిస్ట్" సప్లయి చేయుటకు మరియు ఎరక్షన్ చేయుటకును పూర్తి సాంకేతిక వివరములతోను, అవసరమైన వివరముల తరవత్రములతోను సీలువేసిన టెండర్లు యీ క్రింద సంతకముదారువిచే, డూప్లికేటులో జతపరుస్తూ, దాఖలు చేయగోరబడుచున్నవి. టెండరులన్నియు 5-12-64 తేదీ మధ్యాహ్నం 2 గంటలవరకు అందుకొనబడి, అదేదినము మధ్యాహ్నం 3 గంటలకు అప్పట్లో హాజరుకాగోరు టెండర్లు లేక వారి ప్రతినిధుల యెదుట తెరువబడును. టెండరు ఫారముల పెట్టు విలువ సేల్సుటాక్సుతోసహా చొ॥ రు. 5-10. టెండరు ఫారములు, షరతులు మరియు పూర్తి వివరములుగల స్పెసిఫికేషనులు బయానా సొమ్ము వివరములు కావలసిన వారు టెండరు ఫారము పెట్టు ఖరీదు చెల్లించి, పనిదినములలో 10-11-64 తేదీనుండి 25-11-64 తేదీలోగా యేనాడైనను పొందవచ్చును. టెండరు డాకుమెంట్లు విలువ తిరుగు బడురాదు. దానిని బ్యాంకు డ్రాఫ్ట్ రూపములో మార్కాపూరునందలి స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచిమీద బ్యాంకు డ్రాఫ్టు రూపములో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వర్క్సెస్సు అండ్ స్టోర్సు డివిజన్, శ్రీశైలం ప్రాజెక్టు. శ్రీశైలం, కర్నూలుజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి పేరు మీద చెల్లింపవలెను లేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని ట్రెజరీలు, సబ్ ట్రెజరీలయందు "P. W. Remittances-III-Other Remittances" అనే శీర్షికకు పై ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారిపేర జమకట్టి, పొందిన బ్యాంక్ డ్రాఫ్ట్ లేక చలానా దరఖాస్తులకు జతపర్చి పంపవలెను. టెండరు డాకుమెంట్లకై అన్ని దరఖాస్తులను, రు. 5-10 లకు చలానాతో సూపరింటెండింగ్ ఇంజనీరు మెకానికల్ సర్కిల్, శ్రీశైలంప్రాజెక్టు రోడ్ హిల్స్, హైదరాబాదు-4 వారికి చేరవలెను.

తేది 25-11-64 తరువాత టెండరు డాకుమెంట్లు విక్రయించుటకై దరఖాస్తులు అందుకొనబడవు. టెండరుఖరీదు క్రింద పోస్టల్ ఆర్డర్లు, మనియార్డర్లు అంగీకరింపబడవు.

తక్కువ టెండరు అంగీకరించుటకు గాని, లేదా టెండరును అంగీకరించుటకుగాని, డిపార్టుమెంటువారు అధికారమును రిజర్వు చేసికొనియున్నారు. మరియు టెండరును విడగొట్టి, ఒకే అయిటములకుగాని ఒకరికిగాని, వేరు వేరు టెండర్లకుగాని యివ్వే అధికారమును రిజర్వు చేసికొనియున్నారు.

సి. సంజీవరావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి.డబ్ల్యుడి
మెకానికల్ సర్కిల్, శ్రీశైలము ప్రాజెక్టు,
పబ్లిక్ వర్క్సు, ఇరిగేషన్ రివర్సు లాట్స్ విభాగము
హైదరాబాద్-4. ఫోన్: 34094.


## కడప సెషన్సుపై విద్యార్థుల దాడి

### 60 మంది అరెస్టు: టికెట్ కలెక్టరుతో ఘర్షణ

కడప, నవంబరు 6: ప్రభుత్వ ఆర్ట్సు కళాశాల హాస్టలు విద్యార్థులు 150 మంది గతరాత్రి రైల్వే స్టేషనుపై దాడి చేశారు. పోలీసులు వెంటనేవచ్చి 60 మందిని అరెస్టు చేశారు. వారిని జామీనుపై విడుదల చేశారు.

జరిగిన కథ ఇది: ఒక ఫస్ట్‌క్లాస్ రైల్వే ప్రయాణికుడువెయిటింగు రూంలో ముగ్గురు విద్యార్థులు తిష్ఠవేసి వుండడం గమనించి టికెట్ కలెక్టరు సహాయం కోరాడు. ఆయన జోక్యం చేసుకుని గది ఖాళీ చేయమని కోరాడు. ఇది విద్యార్థులలో వాగ్యుద్ధంగా పరిణమించింది. వారు నిరాకరించారు. దానితో రైల్వే పోలీసులు కల్పించుకున్నారు. స్థానిక పోలీసులకు తెలిసి ఆయనవచ్చి మందలించగా విద్యార్థులు క్షమాపణ వ్రాసి ఇచ్చారు.

కాని తరువాత నాల్గు ఒక పెద్దవిద్యార్థి గుంపును ప్రోగుజేసుకు వచ్చారు. టికెట్ లేకరును తన్నుదామని చూశారు. కాని మరో టికెట్ కలెక్టరువచ్చి రక్షించాడు. అతనిని ఒక గదిలో పుంచాడు. కాని విద్యార్థులు తమకు కావలసిన టికెట్ కలెక్టరు ఇంకో టికెట్ కలెక్టరు ఇంట్లో దాక్కున్నాడని భావించి ఆ ఇంటిపై రాళ్లు విసిరారు. ఒక రైల్వే పోలీసుపై దౌర్జన్యంచేసి తలపాగా పూడ్చివేశారు. దానితో పోలీసులువచ్చి 60 మందిని అరెస్టు చేశారు.

## ఆడంబర వ్యతిరేక సత్యాగ్రహం గుంటూరులో ప్రారంభం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

గుంటూరు, నవంబరు 7: ఇక్కడ ఎ. ఐ. సి. సి. సమావేశం జరిగే వందిరికి సమీపంలో ఆడంబర వ్యతిరేక సత్యాగ్రహాన్ని సర్వోదయ నాయకుడు శ్రీ గోపరాజు రామచంద్రరావు, మరో 12 మంది వేడు ప్రారంభించారు.

శ్రీ 'గోరా' భార్యతో పాటు ముగ్గురు మహిళలు యీ సత్యాగ్రహంలో పాల్గొన్నారు. ఎ. ఐ. సి. సి. సమావేశాలు జరిగే యీ మూడురోజులు తమ సత్యాగ్రహం కొనసాగుతుందని శ్రీ 'గోరా' పత్రికా విలేఖరులకు చెప్పారు.

'ప్రధానికి బహిరంగ లేఖ' అన్న శీర్షికతో గుంటూరు సదావారసమితి వారు ఎ.ఐ.సి.సి. సమావేశాలకుగాను పెద్దగా ఖర్చు చేయడాన్ని విమర్శిస్తూ కరపత్రాలను వేశారు.

ఈ రెండు సంఘటనలు ప్రజలను ఆలోచనామగ్నులను చేశాయి.

# గోదావరి బరాజ్‌కు రైతులవద్ద డబ్బువసూలుచేయడం తగదు

## కోనసీమ రైతుసమావేశంలో తీర్మానం: ప్రభుత్వమే నిర్మించాలని అభ్యర్థన

అమలాపురం, నవంబర్ 6:

గోదావరి బరాజ్ నిర్మాణానికి రైతులనుండి డబ్బు వసూలు చేయడం ఎంతమాత్రం తగదని, ప్రభుత్వమే అప్పుచేసిగాని మరోవిధంగాగాని ఈ బరాజ్‌ను నిర్మించాలని మొన్న ఇక్కడ జరిగిన కోనసీమ రైతులసమావేశంలో తీర్మానించారు.

'గోదావరి బరాజ్' విషయం చర్చించడానికి మొన్న శ్రీ రుద్రరాజు రామలింగరాజు ఎం. ఎల్. సి. అధ్యక్షతన సుబ్బరాజు భవనంలో కోనసీమ రైతుల సమావేశం జరిగింది. సమావేశానికి కేంద్ర ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి ప్రారంభోత్సవం జరిపారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ కూచిమంచి వెంకటరత్నం స్వాగతోపన్యాసాన్ని చదివారు. ఉపన్యాసకులు ఆనకట్టను సత్వరం పునర్నిర్మించవలసిన అవసరాన్ని గూర్చి నొక్కి చెప్పారు. వారు ప్రభుత్వం సంకల్పించిన లెవీ విధింపును విమర్శించారు. జాతీయ సమస్యగా వెంటనే ఆనకట్ట పునర్నిర్మాణానికి పూనుకోవాలని రాష్ట్రపతికి, కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. అవసరమైతే ప్రభుత్వం విద్యుచ్ఛక్తి, మున్నగు పనులకు బుణాలను జారీ చేయవచ్చునని సూచించారు.

శ్రీ మూర్తి సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ ఆనకట్ట పునర్నిర్మాణసమస్యమన ప్రాణాళికు సంబంధించిన సమస్య అని తెల్పారు. పూనా పరిశోధనా సంస్థ చేసిన పరిశీలన వల్ల ఆనకట్టలో రంధ్రాలున్నట్టు తెలిసిందని, వెంటనే దీనిని కట్టకపోతే గొప్ప విపత్తు సంభవించవచ్చునని ఆయన పేర్కొన్నారు. ధవళేశ్వరం వద్ద ఒక బరాజ్‌ను, శబరి వద్ద ఒక రిజర్వాయరును నిర్మించాలని ఆయన సూచించారు. ప్రజలు స్వచ్ఛందంగా విరాళాల నిచ్చి ప్రభుత్వానికి సాయపడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ రామలింగరాజు మాట్లాడుతూ శ్రీ ప్రభ్నానందరెడ్డి, శ్రీ సుబ్బారెడ్డి కనబరచిన సామర్థ్యానికి, చొరవకు, తమ కోర్కెనట్లు పూర్తి సామభూతిని సూచించినందుకు అభినందించారు. కాని దురదృష్టవశాత్తూ వారు అసలు విషయంతో సంబంధంలేని అభిప్రాయాలను వెలిబుచ్చటం జరిగిందని ఆయన అన్నారు. లెవీ విధింపు సంకల్పం అనుకోవిది, న్యాయానికి, ధర్మసూత్రానికి వ్యతిరేకమైనదని ఆయన విమర్శించారు.

గోదావరి ఆనకట్టవల్ల ఇప్పుడే రు 300 కోట్లనుండి రు 400 కోట్లవరకు వస్తున్నదని, ఇప్పుడు అనకట్ట పునర్నిర్మాణానికి విరాళాల నడగటం సమర్థనీయం కాదని ఆయన ఉద్ఘాటించారు. ఎటువంటి ఆలస్యంలేకుండా ఆనకట్ట పునర్నిర్మాణానికి పూనుకోవటం ప్రభుత్వయొక్క విధియని ఆయన పేర్కొన్నారు.

శ్రీయుతులు ఆకుల బులిస్వామి, దంటు భాస్కరరావు ఎం. ఎల్. ఏ. కాకినాడ, పి. తమ్మిరాజు (పరపూర్), ఎన్. రామభద్రరాజు, ఆర్. రామచంద్రరావు, గంగిపెట్ట ఎం. ఎల్. ఏ, పళ్లా వెంకటరావు ఎం.ఎల్.ఏ. (నూకాల), వెంకటరత్నం, జి. వి. సుబ్బారావు, డి. వరహాలరాజు మాట్లాడారు.

వారు ప్రారంభంలో ప్రస్తుత ఆనకట్ట నిర్మాణానికి సాయపడిన సర్ ఆర్థర్ కాటన్, తదితరులకు జోహార్లర్పించారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు పునర్నిర్మాణానికయ్యే ఖర్చును భరించాలని, పునర్నిర్మాణం వెంటనే జరగాలని వారు కోరారు. లెవీ విషయమై అధికారులకు సత్వరం విజ్ఞప్తులు చేసుకోవాలని ప్రజలను, గ్రామ పంచాయతీలనుకోరారు.

స్థానిక సంఘాన్ని, కార్యాచరణసంఘాన్ని ఎన్నుకున్నారు. ఆనవరాన్బట్టి హైదరాబాదుకు, ఢిల్లీకి ప్రతినిధిబర్గాలను పంపటానికి వాటికి అధికారాలనిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరద నివారణల సంఘం పరిశీలించే ప్రాంతాలలో తూర్పు గోదావరినికూడా చేర్చాలని సభ కోరింది.

ఎన్నికైన కార్యాచరణ సంఘం: శ్రీ టి. రామలింగరాజు (అధ్యక్షుడు), శ్రీ కె. వెంకటరత్నం, శ్రీ ఏ. బులిస్వామి, శ్రీ ఎం. సుబ్బరాయుడు (ఉపాధ్యక్షులు), శ్రీ వెంకటరత్నం (కోశాధికారి, శ్రీ జి. భాస్కరరామమూర్తి, శ్రీ ఎన్. సత్యనారాయణమూర్తి (కార్యదర్శులు), శ్రీ జి.వి. సుబ్బారావు, శ్రీ సి. హెచ్. వరదరాజు, శ్రీ పళ్ళా వెంకటరావు (కో ఆప్ట్‌చేసే అధికారం ఉన్న సభ్యులు.)

సభకు హాజరైనవారిలో శ్రీయుతులు ధార్ (బాయంటు రిజిస్ట్రారు, కో ఆపరేషన్), వి. వెంకటేశ్వరరావు ఆర్.డి.ఓ., సూర్యనారాయణరాజు, డాక్టర్ మంథా సుబ్బారావు, పి. సత్యనారాయణరాజు (కోనసీమ బ్యాంకు ప్రెసిడెంటు), డి.యస్. నాయుడు (అమలాపురం బ్యాంకు సమితి ప్రెసిడెంటు), ఆర్.వి. సూర్యనారాయణరాజు బి.డి.ఓ., అమలాపురం.

శ్రీ జి. భాస్కరరామమూర్తి వందనసమర్పణకావించారు.

ప్రారంభంలో ఉపమంత్రి అమలాపురం సమితి కార్యాలయాన్ని సందర్శించారు. అక్కడ ఆయనకు శ్రీ డి. ఎస్. నాయుడు (ప్రెసిడెంటు), శ్రీ ఆర్.వి.ఎస్. రాజు (బి.డి.ఓ) స్వాగతమిచ్చారు.

## మనిషికి రోజుకు లీటరు బియ్యం

### నగరంలో పంపిణీ ఏర్పాటు

మద్రాస్, నవంబరు 9 నుండి ఒకవారము వరకు వగరములో మనిషికి రోజుకు ఒక లీటరు బియ్యం, ఒక లీటరు గోధుమలు లైసెన్సు దుకాణాల్ద్వారా విక్రయిస్తారు. పస్తుతము రోజుకు ఛెడు లీటర్లు ఇస్తున్నారు. సహకార సంఘం సభ్యులకు వారానికి 5 లీటర్ల బియ్యం 4 లీటర్ల గోధుమలు ఇస్తారు.

బియ్యం, గోధుమల నిల్వలనుబట్టి ఈ మార్పు జరిగినట్లు తెలుస్తోంది ఇందువలన ఎక్కువమందికి బియ్యందొరికి ఒకేరోజునవరల మరల వచ్చి తీసుకోవడము తగ్గగలదని అశిసున్నారు. లైసెన్సు దుకాణాలకు 5బస్తాల బియ్యం 5 బస్తాల గోధుమలను వరపరా చేస్తారు.

బరిస్సాలో 10 వేల టన్నుల బియ్యం ఖరీదుచేయుటకు వెళ్లిన ఉద్యోగి 50 వాగనులకు సరుకు ఎక్కించబడినట్లు (సుమారు వెయ్యిటన్నులు) మరో 50 వాగనులకు భర్తీ చేస్తున్నారని ప్రభుత్వానికి తెలియజేశారు.

## సింకియాంగ్

### రష్యాకు చైనా హెచ్చరిక

టోక్యో, నవంబర్ 6: సింకియాంగ్ రాష్ట్రంలో ప్రవేశించటానికి రష్యా ఎటువంటి ప్రయత్నం చేయరాదంటూ చైనానేడు హెచ్చరిక చేసింది.

చైనా రష్యాపేరుపెట్టి ఈ హెచ్చరిక చేయలేదు కాని చైనా-రష్యా సరిహద్దు తగాదా విషయమై చైనా ఇట్టి హెచ్చరిక చేసినట్టు స్పష్టంగా కనబడుతూనే ఉంది. సరిహద్దు తగాదావల్ల ఈ రెండు ప్రముఖ కమ్యూనిస్టుదేశాల సంబంధాలు ఇటీవల బాగా క్షీణించాయి.

మాస్కోలో చైనాప్రధాని శ్రీ చౌ ఎన్ లై రష్యా కొత్తనాయకులకు 'ఆదరపూర్వకమైన, హృదయపూర్వకమైన' శుభాకాంక్షలను అందచేస్తున్న సమయంలోనే పెకింగ్ రేడియో ఈ హెచ్చరికచేసింది.

శ్రీ చౌ ప్రతినిధివర్గం విషయ పరిశీలన చేసేనిమిత్తం మాస్కో వెళ్ళినట్టు ఇది సూచిస్తున్నదని ఇక్కడి పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. క్రెమ్లిన్‌లో వచ్చిన మార్పులు చైనా-రష్యా సంబంధాలపై ఎటువంటి ప్రభావాన్ని చూపగలవో మాత్రమే వారు మదింపు చేస్తారని, శ్రీ చౌ నివారణస్థితియున్న సమస్యజోలికి వెళ్ళటానికి ప్రయత్నమైనా చేయకపోవచ్చునని పరిశీలకులు అంటున్నారు.

# క్రీడారంగం

## సర్వీసెస్‌పై గెలుపు: సంతోష్ సెమిఫైనలుకు ఆంధ్ర రాక

గౌహతి, నవంబర్ 7: నేడిక్కడ నెహ్రూ స్టేడియమ్‌లో సంతోష్ ట్రాఫీ జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఆంధ్రప్రదేశ్, సర్వీసెస్ (సాయుధ బలాలు) అంతటి పటిష్ఠమైన జట్టును 3-1 గోలులతో ఓడించి సెమిఫైనల్సులో అడుగుపెట్టింది.

నిరుటి ఛాంపియన్‌షిప్ పోటీలో ఆంధ్రప్రదేశ్ ద్వితీయస్థానం వహించింది.

నేటి పోటీలో ఆంధ్రటీములోని జేమ్స్, జుల్ఫికర్, నయూమ్ తలా ఒకగోలుకొట్టారు.

ఆంధ్ర ఆటగాళ్లు యంత్రభాగముల వలె పొందికగా కదలి, నెలవులుతప్పక ఆడి ప్రేక్షకులమన్ననలు పొందారు.

నలుగురు ఫార్వర్డ్‌లు, ఇద్దరు హాఫ్‌లైన్సు, నలుగురు బ్యాకులపద్ధతి వారికి బాగా లాభించింది.

సర్వీసెస్ రక్షణశ్రేణి బలహీనంగావున్నది.

నెహ్రూనగర్ సమీపంలోని విఘ్నేశ్వరుని మూర్తి

## ఆంధ్ర క్రీడా సంఘాలకు గ్రాంట్లు

హైదరాబాద్, నవంబర్ 7: ఆంధ్రప్రదేశ్ క్రీడామండలి గ్రాంటుల ఉపసంఘం రాష్ట్రంలోని వివిధక్రీడా సంఘాలకు 29,200 రూపాయలమేరకు గ్రాంటులు మంజూరుచేసింది.

మండలి ఉపాధ్యక్షుడు శ్రీ శివరామప్రసాద్ అధివారంనాడు జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ ఖోఖో సంఘానికి వార్షికపు గ్రాంటుక్రింద 2,000 రూపాయలు, ఆరవ జాతీయపోటీలు హైదరాబాద్‌లో నిర్వహించేందుకు 5,000 రూపాయలు మంజూరు చెయ్యబడినవి.

ఆంధ్రప్రదేశ్ అమెచూర్ అథ్లెటిక్ అసోసియేషన్‌కు వార్షికపు గ్రాంటుక్రింద 3000 రూపాయలు, డిసెంబర్‌లో హైదరాబాదులో అంతరమండలం పోటీలు నిర్వహించేందుకు 3000 రూపాయలు మంజూరు అయినవి.

ఆంధ్రప్రదేశ్ జిమ్నాస్టిక్ సంఘానికి వార్షికపు గ్రాంటుక్రింద వెయ్యి రూపాయలు లభించినవి. హైదరాబాదులో డిసెంబర్‌లో దక్షిణమండలం జిమ్నాస్టిక్ ఛాంపియన్‌షిప్పు నిర్వహించేందుకు మరొక వెయ్యి రూపాయలు పదివింపు లభించింది.

## తూర్పు జర్మనీపై భారత్ విజయం

### హాకీ టెస్ట్ పోటీలో 4-1 గోలులు

బొంబాయి, నవంబర్ 7: నేడిచ్చట జరిగిన రెండవ (చివరి) హాకీ టెస్టు పోటీలో భారత్ తూర్పు జర్మనీని 4-1 గోలులతో ఓడించింది.

మొదటి గోలును తూర్పు జర్మనీయే కొట్టింది. తర్వాత బిందూ పాటిల్ (1), పృథ్వీపాల్‌సింగ్ (2), హరిపాల్ కౌశిక్ (1) గోలులు సాధించారు.

## గోవా సమస్య

### కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు చర్చకు చవాన్ ప్రయత్నం

నెహ్రూనగర్, నవంబర్ 7: 'తగు సమయం' చూసుకుని గోవా భవిష్యత్తును గూర్చి చర్చ జరపాలని తాము కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీబోర్డును కోరనున్నామని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ వేడు పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ చెప్పారు.

ఈ సందర్భంలో శ్రీ చవాన్ కాంగ్రెసు అధ్యక్షునికి ఒకలేఖ పంపుతున్నట్టు తెలుస్తున్నది.

గోవాను మహారాష్ట్రలో విలీనం చేయాలంటున్న మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నాయక్ ఈసమస్య 'బహు స్పష్టంగా, మాటిగా' ఉన్నదని నేడు అన్నారు.

### ఏ. ఐ. సి. సి. సభకు గోవా కాంగ్రెసు సభ్యులు

ఏ. ఐ. సి. సి. సమావేశంలో పాల్గొనటానికి అయిదుగురుసభ్యుల గోవా కాంగ్రెసు బృందం నేడిక్కడకు వచ్చింది. వారిలో నలుగురు ఏ. ఐ. సి. సి. సభ్యులు, ఈ అయిదుగురిపేర్లు ప్రొఫెసర్ శంకర్ సర్దేశాయ్, శ్రీయుతులు అల్బర్టో అల్వారిస్, తులసీదాస్ మల్కార్నేకర్, ఎం. ఆర్. టిర్. డాక్టర్ రామా పెడ్జి.

పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ గోవావిభ్యులు గోవా లవిస్కుతకు సంబంధించిన సమస్యను వదిళ్ళపాటు వాయిదావేయ తగదని అన్నారు. గోవా కేంద్రపాలిత ప్రాంతంగా ఉన్నంతకాలం అనుకు 'ప్రథమశ్రేణి పౌర స్వాతంత్ర్యం'ఉండదుకావున గోవాను మహారాష్ట్రలో విలీనంచేయాలని పట్టిడేస్తున్నామని డాక్టర్ పెడ్జి చెప్పారు. గత ఎన్నికలలో గోవా ప్రజలు తమ తీర్పు ఇచ్చారని, వారి అభీష్టాన్ని మళ్లా తెలుసుకొనగోరితే వెంటనే ఆయన కావించాలి గోవా సభ్యులు సూచించారు

## దక్షిణాదికి మూడు ఉక్కు ఫ్యాక్టరీలు

### —శ్రీ సంజీవరెడ్డి ధైర్యం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 6: "దక్షిణాదిని ఒక్కటే ఉక్కు కర్మాగారం రావాలని లేదు. మూడుచోట్ల రావచ్చు ముందో, వెనుకగానో" అని కేంద్ర ఉక్కు, గనులశాఖా మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి యివ్వాళ పత్రికా విలేఖరులతో చెప్పారు.

తాము బిలాయ్, రూర్కేలా కర్మాగారాలను చూచామని, అక్కడ నిజంగా గర్వించదగిన కృషి జరుగుతున్నదని కేంద్ర మంత్రి అన్నారు.

నాలుగో పణాళికలో అయిదవ ఉక్కు కర్మాగారమును గూర్చి త్వరలో నిర్ణయించబడుతుందని, ఆరవ కర్మాగారాని గూర్చి కూడా లాంఛనంగా కేటాయింపు నాలుగవ ప్రణాళికలోనే జరగవచ్చునని శ్రీ సంజీవరెడ్డి వెల్లడించారు.

బొకారో, బిలాయ్‌వంటి సంస్థలను చూచి ఉప్పొంగేవారికి, దేశంలో 'బియ్యం లేవు', మంచిని యివ్వడంలేదు' అనే మాటలు వింటే, ఆ ఉత్సాహం సల్లారుతుందని, సభానమంత్రి చెప్పినట్లు ప్రజలకు కూడు గుడ్డ ముందు తీర్చవలసిన అవసరాలని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

# మతం ద్వారా సమైక్యతాసాధన

## భారతీయవిద్యాభవన్ గోష్ఠిలో నాయకుల సలహాలు

మద్రాస్, నవంబర్ 7: "మతము స్వార్థమునకు సంసార అనుబంధమునకు' దుడును ప్రవర్తనకు ఎల్లాకాలమో అల్లాగే అతి జాతీయ అభిమానమునకు కూడా కళ్లిముగా ఉపయోగిస్తుంది" అని శ్రీ సి. రాజగోపాలాచారి అన్నారు.

"మత సాధాన్యము" పై గోష్ఠి ప్రారంభిస్తూ, మన విద్యావిధానములో మతమునకుకూడా స్థానము వుండాలని అయితే అది కేవలం కర్మకాండ కాకూడదని, అధిక సంఖ్యాకుల బలవంతముపై జరిగే ప్రార్థన కాకూడదని" రాజాజీ అన్నారు.

శనివారమునాడు భారతీయ విద్యాభవన్ మద్రాస్ కేంద్రము మైలాపూర్‌లో ఏర్పాటు చేసిన గవర్నర్ శ్రీ జయరామరాజ ఒడియర్ అధ్యక్షత వహించారు.

శ్రీ రాజగోపాలాచారి ఇలా చెప్పారు: "శీలం, సత్ప్రవర్తనకు సర్వమతాలు తోడ్పడుతాయి. మతము లేకుండా ఏ దేశానికి అభివృద్ధిచెందుటకుగాని, సౌభాగ్యవంతమవుటకుగాని సాధ్యంకాదు. సర్వమతాలకు ఆధారమైన ధర్మం జాతీయజీవితమునకు అండగా వుండగలదు. హిందూమతములో సర్వమ

# అణ్వస్త్రనిర్మాణావశ్యకతపై ఎ.ఐ.సి.సి.లో తీవ్రవాదోపవాదాలు

## చైనా అణ్వస్త్రపరీక్షవల్ల మన శాంతివిధానం మారరాదని బ్రహ్మానందరెడ్డి హెచ్చరిక

### పెకింగ్‌కు ప్రతిగా రష్యాఅమెరికాలతో పొత్తు: నరసింహారావు

### సూచన: ప్రభుత్వ వైఖరిపై సభలో పలువురి విమర్శ

నెహ్రూనగర్ (గుంటూరు), నవంబరు 7 :

భారతదేశం విధిగా అణ్వస్త్రం ఉత్పత్తిచెయ్యాలని నేటి మధ్యాహ్నం అఖిలభారత కాంగ్రెస్ సంఘ సమావేశంలో అంతర్జాతీయ వ్యవహారాలపై కార్యవర్గం రూపొందించిన తీర్మానంపై చర్చ జరిగినప్పుడు చాలామంది కాంగ్రెస్ నాయకులు గట్టిగా కోరారు.

అయితే కొందరు సభ్యులు అణుశక్తిని శాంతియుతకార్యాలకే వినియోగించేవిధానం కొనసాగించాలని కోరారు.

ఇంకోవర్గంవారు, చైనా అణ్వస్త్రపాటవ పరీక్ష జరిపినందువల్ల భారత్ తన రక్షణ, విదేశాంగవిధానాలను మొత్తంగా పునఃపరిశీలన జరపడం అవసరమన్నది.

విదేశాంగమంత్రి స్వరణ్‌సింగ్, రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్, హోంశాఖ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్‌లతోకూడిన ఉపసంఘం అంతర్జాతీయ వ్యవహారాల తీర్మానాన్ని రూపొందించింది.

ఏ. ఐ. సి. సి. సమావేశంలో అస్సాం అర్థికమంత్రి శ్రీ ఫక్రుద్దీన్‌అహమ్మద్‌చే ప్రతిపాదించబడి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిచే బలపరచబడిన అతీర్మానం సంపూర్ణ సార్వత్రిక నిరాయుధీకరణ సాధనకే భారత్ కృతనిశ్చయమై వున్నదని, శాంతియుత సహజీవనం, విజంధవిధానం భారత వైదేశికనీతికి ఇకముందుకూడా ప్రాతిపదికలని విశదపరచింది.

శ్రీ ఫక్రుద్దీన్‌అహమ్మద్ పైతీర్మానాన్ని ప్రతిపాదించిన సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ నెహ్రూ రూపొందించిన శాంతి, విజంధ విధానాలు భారత్ కు మేలుచేసినవని, వాటి నేలను సరిగా చాలని అన్నారు. చైనా అణ్వాయుధాన్ని పాటవ పరీక్షనిమిత్తం ప్రేల్చినప్పటికీ భారత్ ధైర్యం సంపూర్ణ సార్వత్రిక నిరాయుధీకరణ, అణుశక్తి శాంతియుత వినియోగమూ అని, ఇక ఈ విషయాలలో సందేహం అనవసరమని వాక్రుచ్చారు.

సోవియట్ నాయకులూ, అమెరికా అధ్యక్షుడూ తాము విధ్వంసకార్యాలకు అణుశక్తి వినియోగించబోమని పోటీ యిచ్చినట్లు మన్నారు. శాంత్యభ్యుదయాలకే అణుశక్తిని వినియోగించేందుకు ప్రపంచాభిప్రాయాన్ని మళ్ళించ భారత్ ఇకముందుకూడా ప్రయత్నించగలదన్నారు.

సమస్తదేశాలూ సమస్తరాజ్యాలు ప్రదేశికాధికారాన్ని, అఖండత్వాన్ని గుర్తించి గౌరవించాలని ఇటీవల కైరోలో జరిగిన విజంధ రాజ్యాలమహాసభ ప్రకటించినందుకు శ్రీ అహమ్మద్ హర్షం వ్యక్తంచేశారు.

పాకిస్తాన్‌తోసహా పొరుగురాజ్యా లన్నింటికీ అభయమిస్తూ పరరాజ్యంలోని అంగుళం ప్రాంతమైనా భారత్ ఆక్రమించబోదన్నారు. అందరితోనూ శాంతే భారత్ అభిలషిస్తున్నదన్నారు. భారత్ గురించి పాకిస్తాన్ అనవసరపు భయాలు పెట్టుకోనవసరంలేదన్నారు. శ్రీలంకతో శాంతంగా భారత్ సమస్యలను పరిష్కరించుకొన్న సంగతి గమనార్హమన్నారు. పాకిస్తాన్ భారత్‌తో వివాదాల పరిష్కారాన్ని మనసారా అభిలషించవలెనని కోరారు.

భారత్ మతాతీత దృక్పథాన్ని పాకిస్తాన్ కూడా పాటించాలని కోరుతూ పాకిస్తాన్‌లో అల్పసంఖ్యాకవర్గాలవట్ల వివక్షత చూపితే దాని ప్రభావం భారత్‌లోకూడా వుండగలదని, ఇది ఉభయదేశాలకూ మంచిదికాదని చెప్పారు.

### ముఖ్యమంత్రి వివరణ

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆ తీర్మానాన్ని బలపరుస్తూ సమస్త రాజ్యాలు సంపూర్ణంగా ఆయుధ నిరసన చెయ్యడంలోను, శాంతియుత సహజీవనంలోను భారత్ విశ్వాసాన్ని తీర్మానం దృఢతరం చేస్తున్నదన్నారు.

చైనా అటంబాంబును ప్రేల్చినంత మాత్రాన భారత్ తన శాంతియుత విధానాన్ని సవరించవలసిన అగత్యంలేదని వక్కాణించారు. విశ్వశ్రేయస్సుకే అణుశక్తిని వినియోగించడం భారత్ ఆశయమై వున్నదన్నారు.

తీర్మానంపై చర్చ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మాట్లాడుతూ చైనా అణ్వస్త్రాన్ని తయారు చేసినందువల్ల రాజకీయంగా, సైనికంగా పొందిన పాటవమును సమ్మె చెయ్యడానికి ఇతర అణ్వస్త్ర రాజ్యాలు, విజంధరాజ్యాలు మరింతగా పరస్పరం సహకారం చేసుకోవాలని, సహకరించాలని అన్నారు.

రష్యా, అమెరికాలతోసహా శాంతిప్రియ రాజ్యాలన్నీ ఒక పక్షమూ, చైనావంటి శాంతి శత్రు రాజ్యాలు ఇంకొకపక్షము వుండేటట్లుగా ప్రపంచవ్యవస్థ పునర్నిర్మాణం జరుగవలెనన్నారు.

శ్రీ కొండా లక్ష్మణ్ (ఆంధ్ర) మాట్లాడుతూ భారత్ తదితరశాలు అణ్వస్త్రరాజ్యమైన చైనాను ఒకకంట కనిపెట్టి స్వాతంత్ర్య రక్షణకు మరికొన్ని చర్యలు తీసుకోవాలన్నారు.

తీర్మానంలో చైనా మత అసహన, జాత్యహంకార విధానాలు ఖండించి వుండవలసిందన్నారు. అలానే టిబెట్‌లో చైనా సాగించిన జాతి నిర్మూలనకాండను నిరసించి విమర్శించి వుండవలసిందన్నారు. ఐక్యరాజ్య సమితిలో టిబెట్‌ను భారత్ బలపరచవలెనన్నారు.

శ్రీ కె. వి. రెడ్డి (ఆంధ్ర) మాట్లాడుతూ భారత వైదేశిక నీతిపై విదేశాలలో సరిగా భాష్యం చెప్పేందుకు రాజకీయ నాయకులకే దౌత్య ప్రతినిధి పదవులివ్వాలని సూచించారు.

కాంగ్రెస్‌పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి బిభూతి మిశ్రా మాట్లాడుతూ భారత్ అణ్వస్త్రాన్ని ఉత్పత్తిచేసి తీరవలసిందేనన్నారు. కావలిస్తే ఈ విషయంపై రిఫరెండం జరుపవచ్చునన్నారు. తీర్మానాన్ని ప్రస్తుతరూపంలో తీసుకొనిరాదన్నారు.

డి. సి. శర్మ, శ్రీ భగత్ ఝూ ఆజాద్ (పార్లమెంటుసభ్యులు) భారతవిధానం మారవలెనని కోరుతూ భారత్ సుస్థిరత్వానికి సంబంధించిన విషయాన్ని కాంగ్రెస్ కార్యవర్గం మరింత దీక్షాసక్తులతో పరిశీలించి వుండవలసిందన్నారు.

శబ్దమును మించిన వేగంతోపోయే విమానాలను, అధునాతన అస్త్రములను భారత్ కోరుతున్నప్పుడు అణ్వస్త్రాన్ని వినియోగించే హక్కుకూడా పొంది వుండాలని శ్రీ ఆజాద్ వక్కాణించారు.

'లల వెరసిన' కాంగ్రెస్ నాయకులెవ్వరూ నేడు కార్యవర్గ తీర్మానం బలపరచేందుకై చర్చలో చొచ్చవీసుకొని మాట్లాడలేదు.

మూడురోజులపాటు జరిగే ఏ. ఏ. సి. సి సమావేశానికి ఏ. ఐ. సి. సి సభ్యులు 700 మందిలో దాదాపు 400 మంది హాజరైనారు. వేలాది ప్రజలతో సభాస్థలి క్రిక్కిరిసిపోయింది.

దాదాపు నాలుగుగంటలసేపు తీర్మానంపై చర్చ జరిగింది కాని ఇంకా ముగియలేదు. రాత్రి 7-45 కు సభవాయిదా పడింది. తిరిగి అదినాడు ఉదయం చర్చ కొనసాగిస్తుంది.

చర్చ సందర్భంలో వివిధ సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలివి:

శ్రీ కేదార్‌పాండే (బీహార్) : చైనా అణ్వస్త్రం ప్రేల్చును ఏ. ఐ. సి. సి. మరింత తీవ్రంగా విమర్శించాలి.

శ్రీ ప్రభునాథ్‌సింగ్ (బీహార్) భారత్ నాయకత్వం అభిలషిస్తున్న చిన్నరాజ్యాలకు, భారత్ అణ్వస్త్రం పొందివుంటేనే మనోధైర్యం వుంటుంది.

శ్రీ కె. కె. ఘటర్జీ (పశ్చిమ బెంగాల్): సరిహద్దులు, ప్రదేశికాధికారం గుర్తింపుపై కైరో మహాసభ ప్రకటనను బలపరచవలసిందిగా ఐక్యరాజ్యసమితిని కోరాలి. (శ్రీ ఘటర్జీ సవరణరూపంలో ఈ మాటన చేశారు.) చైనాకు ఐక్యరాజ్యసమితి సభ్యత్వమిచ్చి సమితి క్రమశిక్షణలో వుంచాలి.

శ్రీ శివభద్రయాజి (బీహార్) భారత్ సుస్థిరతకు చైనా, పాకిస్తాన్‌లనుంచి ముప్పు వచ్చినట్లు తీర్మానంలో స్పష్టంగా పేర్కొనాలి.

శ్రీ బభూతి మిశ్రా (బీహార్) భారత్‌కు అణ్వస్త్రంవుండి అది యుద్ధనివారణ సాధనం అయితే తప్ప చైనా మనలను బెదరించడం మానదు. నేడు కాకపోతే రేపయినా భారత్ అణ్వస్త్రం ఉత్పత్తిచెయ్యక తప్పదు. ఈ తీర్మానం ప్రజలకు ఆమోదయోగ్యం కాదు. ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయం పేక్షించాలి. ప్రభుత్వాలూ, మంత్రులూ కార్చులు తగ్గించి విమాన విరాసాలు తగ్గిస్తే అణ్వస్త్రం ఉత్పత్తిచేసేందుకు డబ్బు లభించకపోదు.

శ్రీ సి. ఎమ్. స్వీషే: చైనా దురాక్రమణ చర్యలను, భారత్ జాతీయైక్యతను భంగపరచే శక్తులను గట్టిగా ఎదుర్కొనాలి (సవరణ ద్వారా ఈ సూచన చెయ్యబడింది.)

శ్రీ ఆర్. వి. స్వామినాథన్ (మద్రాసు): ఈమధ్య మన విజంధవిధానం పరుల మెప్పింపు విధానస్థితికి దిగిజారి పోయిందనడానికి బర్మా, సింహళ భారతీయుల సమస్యలు చాలు. రేపు ఆఫ్రికా రాజ్యాలుకూడా భారతీయుల విషయంలో ఇలా వ్యవహరిస్తే ఏం కావాలి?

శ్రీ ఎన్. శ్రీరామరెడ్డి (మైసూర్): నెహ్రూ రూపొందించిన విదేశ విధానాన్ని ఎటువంటి మార్పులేకుండా అనుసరించాలి.

శ్రీ సీతారామకేసరి (బీహార్): చైనా అణ్వస్త్రం ప్రేల్చును తీవ్రంగా ఖండించాలి.

శ్రీ రాజేంద్రప్రసాద్‌సింగ్ (బీహార్): భారత్ శాంతియుత విధానాన్ని అనుసరిస్తూ అణ్వస్త్రం సంపాదించుకోవాలి. రక్షణబడ్జెటును వృద్ధి పరచుకోవాలి. అప్పుడే మన ప్రజలకు, ఇరుగుపొరుగు ప్రజలకు ధైర్యస్థయిర్యాలు వుంటవి.

శ్రీ కమల్‌నాథ్ తివారి (బీహార్): భారత్ అణ్వస్త్రం పొందివుంటేనే నేపాల్, భూటాన్, శ్రీలంక, బర్మా మొదలైన రాజ్యాలకు ధైర్యం వుంటుంది.

శ్రీ పి. జి. రాజభోజ్ (మహారాష్ట్రి) : మధ్యలోనే విశ్వాసాన్ని భారత్ పునరుద్ధాటించాలి. శ్రీ పి. ఆర్. చక్రవర్తి (బీహార్): చైనాప్రేల్పు పరిణామాల పరిశీలనకు ప్రవీణులనంఘం నియమించాలి.

## ప్రధానమంత్రి బ్రిటన్ యాత్ర

### వీలైనంత త్వరలో సంభవం

నెహ్రూనగర్ (గుంటూరు) నవం 7: "నాకు వీలుపడినంత త్వరలో బ్రిటన్ సందర్శించా లనుకుంటున్నాను" అని ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఇవాళ పి. టి. ఐ. విలేఖరితో చెప్పారు.

"ఎప్పుడు వెడతానో ప్రస్తుతం చెప్పలేను. బ్రిటిష్ ప్రభుత్వంతో సమాలోచించగాని అది నిర్ణయించడానికి వీలులేదు. ఇంతవరకూ ఏమీ తేలలేదు" అని ప్రధానిన్నారు.

### రక్షణమంత్రి కార్యక్రమం ఖరారు

రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ బ్రిటన్ సందర్శనకు సంబంధించిన కార్యక్రమం ఖరారైంది. ఆయన నవంబర్ 10 వ తేదీ రాత్రి బొంబాయినుంచి బయలుదేరి మరునాటి ఉదయం లండన్ చేరతారని తెలుస్తోంది.

బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్‌ను ప్రతిపక్షనాయకుడు సర్ డగ్లస్ హోంను కలుసుకుంటారు.

కామన్వెల్త్, రక్షణశాఖ కార్యదర్శులతో చర్చిస్తారు. విదేశాంగశాఖ ప్రధానకార్యదర్శి జార్జి బ్రౌన్‌తోనూ, ఆర్థిక వ్యవహారాలశాఖ మంత్రితోను, విదేశాంగమంత్రిగార్డన్ వాకర్‌తోనూ, విమానశాఖ మంత్రి జెంకిన్స్‌తోనూ సమాలోచనలు జరుపుతారు.

రక్షణ వ్యూహాల పరిశోధక సంస్థలోనూ, భారతీయ వస్తికా ప్రతినిధుల సంస్థలోనూ, రక్షణ మంత్రి ప్రసంగిస్తారు. బి. బి. సి. టెల్విజన్ కార్యక్రమంలో పాల్గొంటారు.

బ్రిటిష్ సేనాధ్యక్షుడుతో అధిపతి లార్డ్ మౌంట్‌బాటెన్ ఏర్పాటుచేసే విందుకు బ్రిటన్ రక్షణ మంత్రిత్వశాఖ ఏర్పాటుచేసే విందుకు హాజరవుతారు. ఎక్కర్‌స్టాల్‌కు స్ప్రింగ్ (లిమిటెడ్) సంస్థ ఏర్పాటుచేసే విందులోకూడా పాల్గొంటారు. భారత హైకమీషనర్ రక్షణమంత్రి గౌరవార్థం విందు ఏర్పాటు చేస్తున్నారు.

నవంబర్ 7 వ తేదీన లండన్ బయలుదేరే భారత అధికారుల బృందంలో ఈ దిగువవారు ఉంటారు.

రక్షణశాఖ కార్యదర్శి పి. వి. ఆర్. రావు, లెఫ్టినెంట్ జనరల్ పి. పి. కుమారమంగళం, రియర్ అడ్మిరల్ ఎస్. ఎం: నందా, (నౌకాబల ఉపసేనాని), ఎ. వి. ఎం. లాల్, (విమానబల ఉపసేనాని) ఆర్థికశాఖ జాయింట్ కార్యదర్శి అజిత్ మజూందార్, రక్షణ మంత్రిత్వశాఖ కార్యదర్శి ఎస్. సౌందరరాజన్, రక్షణశాఖ ఉపకార్యదర్శి ఎస్. కె. సుబ్రహ్మణ్యం, కాప్టెన్, సి. ఎల్. భండారి, ఎం. సింధి (జనరల్ మేనేజర్-భారీ శకటాల నిర్మాణ సంస్థ).




## రెడ్ స్క్వేర్ విన్యాసాలలో సరిక్రొత్త రాకాసి రాకెట్లు

### సోవియట్ యూనియన్‌చే ప్రదర్శన :

### శాంతియుత సహజీవనానికి మద్దతు: మాలినోవ్‌స్కీ

మాస్కో, నవంబర్ 7 :

47 వ అక్టోబర్ విప్లవ వార్షికోత్సవం సందర్భంలో సోవియట్ యూనియన్ నేడు సరిక్రొత్తరాకసిబాంబులతో రెడ్ స్క్వేర్‌గుండా పెరేడ్ జరిపించింది. ఈ ఉత్సవాలకు హాజరవుతున్న ప్రపంచ కమ్యూనిస్టు అగ్రనాయకుల సమక్షంలో యీ పెరేడ్ జరిగింది. సోవియట్ సైన్యం, తన రహస్య ఆయుధాగారాలలో భద్రపరచిన అయిదు కొత్త రకాల రాకెట్‌లను చక్రపు శకటాలమీద తరలించుకొని వచ్చింది. ఇది వరలో ఎన్నడూ బహిరంగంగా ప్రదర్శించబడని బ్రహ్మాండమైన ఒక రాకెట్ గూడా వీటిలో ఉంది.

దాదాపు 82 అడుగుల పిడివిగల యీ రాకాసిరాకెట్లు, మధ్యరకానికి చెందిన కొత్త తరపు 'బాలిస్టిక్ మిసైల్'గా కనిపించినట్లు నిపుణులు పేర్కొన్నారు.

మాస్కో టెలివిజన్ వ్యాఖ్యాత, వీటిని అసామాన్య ప్రమాణంగల రాకెట్లుగా అభివర్ణిస్తూ, ముగ్గురు మనుష్యులతో గూడిన అంతరిక్ష నౌకను 'వోస్‌ఖోడ్' గత మాసం ప్రయోగించిన రాకెట్లకు 'వెళ్లెళ్లు'గా పేర్కొన్నారు. 'వోస్‌ఖోడ్'ను ప్రయోగించిన రాకెట్లు అదనపుశక్తితో కొత్తగా రూపొందించ బడ్డాయి.

అరగంటసేపు పరిగిన యీ సైనిక విన్యాసాలలో యింకా అనేక యితరరాకెట్లుగూడా ప్రదర్శించ బడ్డాయి. ఇవి కేవలం కొత్త రకాలుగాని, లేక కొద్దిమార్పులు చేయబడిన వెనుకటి రాకెట్లుగాని అయిఉంటాయని భావించవలుతున్నది. వీటిలో చాలా వాటిని శకటాలమీద అధిరోహింపజేశారు. కొన్ని రాకెట్లు, అమెరికా తయారుచేసిన పోలారిస్ జలాంతర్గామి చోదితాస్త్రాలు ('సబ్‌మెరీన్ మిసైల్') పద్ధతిలో కనిపించాయి. జలాంతర్గాములమీద కొనిపోయే దూరపుబారు రాకెట్లు మిస్కిలి పటిమగల యింధనాన్ని ఉపయోగిస్తాయని సోవియట్ వార్తాసంస్థ 'టాస్' అభివర్ణించింది.

అత్యంత శక్తివంతమైన అణు నాసాగ్రాలతో అవి అమర్చబడ్డాయనీ, నీటి అడుగు భాగంనుంచి వాటిని ప్రయోగించవచ్చునని గూడా టాస్ తెలిసింది.

అలాంటి రాకెట్లుగల అణు జలాంతర్గాములు అనేకవేల కిలోమీటర్లు దూరంలో ఉన్న లక్ష్యాలనుగూడా భేదించి గట్టిదెబ్బ కొట్టగలవని సోవియట్ వార్తాసంస్థ వెల్లడించింది.

ఈ పెరేడ్‌కు ముందు సోవియట్ రక్షణ మంత్రి మార్షల్ మాలినోవ్‌స్కీ, రెడ్ స్క్వేర్ వద్ద బారులుదీర్చిన సైనికబలాల వందనాన్ని స్వీకరించారు.

సమ్మట, నూతన సోవియట్‌నాయకులు శ్రీ బ్రెజ్నేవ్, శ్రీ కోసిగిన్‌లమధ్య నిలబడి, సోవియట్ సాయుధబలాలనుద్దేశించి ప్రసంగిస్తూ శాంతియుత సహజీవనంతోగూడిన సోవియట్ విదేశాంగ విధానాన్ని, కమ్యూనిస్టు ఉద్యమంలో సమైక్యతాసాధనను గురించి ఉద్ఘాటించారు.

తాము యికముందుగూడా అంతర్జాతీయ సహజీవన విధానాన్ని బలపరుస్తూనే ఉంటామని ఆయన నొక్కి చెప్పారు.

తమ మాతృదేశాన్ని రక్షించుకోనవలసిన తమ కర్తవ్యపాలనకు సోవియట్ సాయుధ బలాలు నిరంతరము సన్నద్ధంగా ఉంటాయన్నారు.

ఏడుకలు కొరికేవేటంటి చలిలో యీ పెరేడ్ ప్రారంభమైంది. మొత్తం పెరేడు మార్చిపాస్టు తదితర కార్యక్రమంయావత్తూ ఈ ంసున్నా డిగ్రీకంటె తక్కువ ఉష్ణోగ్రతలో జరిగింది.

పెరేడ్‌లో ప్రదర్శించిన కొత్తరాకెట్లను కాన్వాసులో కప్పిఉంచారు. వాటిలో కొన్ని విడిగా ఉండి చుట్టు ఆకారంలో ఉన్నాయి.

### బ్రెజ్నేవ్ సరసన చౌ

ఈ ప్రదర్శనలు జరిగేసమయంలో చైనా ప్రధాని శ్రీ చౌఎన్‌లై, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ముఖ్య కార్యదర్శి శ్రీ లియోనిడ్ బ్రెజ్నేవ్ సరసన నిలబడ్డారు. ఇతర కమ్యూనిస్టురాజ్యాల ప్రతినిధులుగూడా వీరితో నిలబడ్డారు.

ఈ వార్షికోత్సవాలకు ఒక్క అల్బేనియా తప్ప మిగతా కమ్యూనిస్టురాజ్యాలన్నీ ప్రతినిధులను పంపిఉన్నాయి.

### ఢిల్లీలో జెనిడిక్టోవ్ విందు

న్యూఢిల్లీ, నవంబర్ 7 : 47 వ అక్టోబర్ విప్లవ వార్షికోత్సవాలను పురస్కరించుకొని యిక్కడి సోవియట్ రాయబారి శ్రీ ఐ ఏ. జెనిడిక్టోవ్ యీ సాయంత్రం రాయబార కార్యాలయ ఉపవనాల్లో విందుచేశారు.

రాజధానినగరంలో ఉన్న కేంద్రమంత్రులు, దౌత్యప్రతినిధులు, యింకా పలుపురుఉన్నతాధికారులు, అధికార ప్రముఖులు ఈ విందుకు హాజరైనారు.

### చైనానాయకుల సందేశం

తమ మాతృదేశ రక్షణలోను, సామ్రాజ్యవాద దురాక్రమణను ప్రతిఘట్టించటంలోను, శాంతి సంరక్షణలోను నూతన విజయాలను సాధించటానికి, ఈ భూప్రపంచంమీద ఏ శక్తీ సోవియట్ యూనియన్‌ను అడ్డగించజాలదని, రష్యన్ నిస్సోత్సవ సందర్భంలో చైనానాయకులు, క్రెమ్లిన్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ ఒక సందేశం పంపించారు.

## గోవా సమస్య: చవాన్ వైఖరి

బొంబాయి, నవంబరు 7 : గోవానుగురించి కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ చేసినట్లు ప్రచ్చబడుతున్న నిర్ణయంతో తనకు ఎటువంటి సంబంధమూలేదని రక్షణమంత్రి శ్రీ వై. బి చవాన్ నిన్న ఇష్టపట విశదంచేశారు.

ఈ విషయంపై గుంటూరు కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు ప్రతినిధి చెప్పినమాటలు తనకు ఆశ్చర్యాన్ని కల్గించాయనిగూడా శ్రీ చవాన్ అన్నారు.

కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు ఏప్రిల్ 7 న సమావేశమైనప్పుడు, గోవా ప్రతిపత్తిపై నిర్ణయం చేసిందని, ఆ తర్వాత జరిగిన అధికారవర్గం సమావేశంలో శ్రీ చవాన్ ముందు సమావేశం 'మినిట్స్'ను ధృవపరిచారని గుంటూరులో పార్లమెంటరీబోర్డు ప్రతినిధి అన్నట్లు వార్తలు ప్రచురింపబడినాయి.

పారిస్, నవంబర్ 7 : కొత్త అణుబాంబుల నిర్మాణానికి ఫ్రాన్సు వచ్చేసంవత్సరం పూనుకుంటుందని ఫ్రెంచి సాయుధబలాలమంత్రి శ్రీ పియర్‌మెస్మర్ చెల్లడిచేశారు. ఫ్రెంచి విమానబలం పటిష్టం కావడానికి ఈ కృషి జరుగుతుందన్నారు.

## పెళ్లివారిబస్సు బోల్తా

### ఒకరి మరణం: 10 మందికి గాయాలు

నెల్లూరు, నవంబరు 7 : ఇక్కడికి నమీపములోని కొన్నవాడలో పెళ్ళిచేసుకొని ఇక్కడికి వస్తూవుండగా బస్సు బోల్తాపడి పదిమందికి గాయాలు తగిలాయి. పురోహితుడు కె. వెంకట సుబ్బయ్య చనిపోయాడు. పెళ్ళికొడుకు, పెళ్లికుమార్తెలకుకూడా గాయాలు తగిలాయి. నలుగురికి ఆస్పత్రిలో వుంచి చికిత్స చేస్తున్నారు. (స్వ. వి.)

## ఒరిస్సా వ్యవహారాలపై కామరాజుకు నివేదిక

### గోవా భవిష్యత్ చర్చకురాదని వెల్లడి

నెహ్రూనగర్(గుంటూరు),నవంబరు 7 : కేంద్ర రైల్వేశాఖ సహాయమంత్రి డా. రావ్ సుభాగ్‌సింగ్ ఒరిస్సావ్యవహారాలపై తమ నివేదికను వేడుక్కడ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజుకు సమర్పించారు.

ఇటీవల ఒరిస్సాలో జరిగిన విద్యార్థుల ఆందోళన ముఖ్యాంశంగా యీ నివేదిక సమర్పించబడినది.

ఒరిస్సాపరిస్థితిని సరిగా లంచేందుకు డా. రావ్ సుభాగ్ సింగ్‌ను శ్రీ కామరాజ్ ఒరిస్సాకు పంపారు.

19 పేజీలలో గల యీ నివేదికలో—విద్యార్థుల ఆందోళనకు ముందు, ఆందోళన సమయంలో వుండినపరిస్థితి ప్రస్తావించబడినదని, నివేదిక రాష్ట్రనాయకత్వాన్ని విమర్శించేదిగా వుందని తెలుస్తున్నది.

ఒరిస్సా మంత్రివర్గానికి సంబంధించిన విషయాలు కాని, పోలీసులో జరుగనున్న ఎన్నికలకు సంబంధించిన విషయాలుగాని కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశంలో చర్చించబడవని, గోవా భవిష్యత్‌పై చర్చజరిగే అవకాశం కూడా లేదని నిన్న వర్కింగ్‌కమిటీ ప్రతినిధి చెప్పారు

### శ్రీ శివలెంక శంభుప్రసాద్

మద్రాస్, నవంబర్ 8 : ఆంధ్రపత్రిక సంపాదకులు శ్రీ శివలెంక శంభుప్రసాద్ నేడు విమానములో హైదరాబాద్‌నుండి ఇక్కడికి తిరిగి వచ్చారు.

## రొడీషియా స్వాతంత్ర్య సమస్యపై ప్రతిష్టంభన

### బ్రిటన్, దక్షిణరొడీషియా ప్రధానుల ధోరణి

సాల్‌స్బరీ, నవంబరు 7 : దక్షిణ రొడీషియా స్వాతంత్ర్యం సమస్యపై బ్రిటిష్ దక్షిణ రొడీషియా ప్రధానులకు కొత్తగా జరిగిన ఉత్తరప్రత్యుత్తరాల సంగతిచూస్తే ఈ రెండు దేశాలమధ్య ప్రతిష్టంభన ఏర్పడినట్లు కనిపిస్తోందని రాజకీయ అభిజ్ఞవర్గాలవారు చెబుతున్నారు.

"దక్షిణ రొడీషియా ప్రధాని శ్రీ స్మిత్ తమదేవానికివచ్చి తమతో మాట్లాడవలసిందిగా బ్రిటిష్ కామన్వెల్త్ వ్యవహారాలమంత్రి అర్థర్‌బాటంలేని ఆహ్వానించినట్లు వెల్లడించారు. రొడీషా ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోగలందులకు, అన్నివర్గాల ప్రతినిధులను కలుసుకొనే విధంలేనే తాము రొడీషియాకు రాగలమని బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ వెంటనే జవాబుపంపారు.

"బాటంలీ ఇక్కడికివచ్చి ఎవరినైనా కలుసుకోవచ్చు. ఆయనకు పూర్తిస్వేచ్ఛ ఉంది" అని శ్రీ స్మిత్ పత్రికావిలేఖరులతో అన్నారు. అయితే, జాతీయ నాయకులైన ఇద్దరిని—జోషుషా నన్‌కోవెలా (ప్రస్తుతం నిర్బంధంలో దున్నారు) ఎండ చానింగిసిథోరి (ప్రస్తుతం శిక్ష అనుభవిస్తున్నారు) కలుసుకోడానికి వీలు లేదేల్లేదని స్మిత్ చెప్పినదానిపై అభిజ్ఞులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఈమధ్య బాటంలీ జాంబియా స్వాతంత్ర్యోత్సవాలకు లుసాకావచ్చిన సందర్భంలో, రొడీషియావంపిన ఆహ్వానాన్ని ఆయన తిరస్కరించారు. ఆఫ్రికన్ జాతీయ నాయకులను కలుసుకునే అవకాశం తనకివ్వరని ఆయన అన్నారు.

అయితే ఇప్పుడు బ్రిటిష్‌ప్రధాని హెరాల్డ్ విల్సన్ పంపిన సందేశం సకారం స్మిత్ లండన్ వచ్చి బ్రిటిష్ ప్రధానితో మాట్లాడే అవకాశం కల్పించబడింది. ఈ సందేశాన్నిగురించి స్మిత్ ఏమీ చెప్పలేదు కాని రొడీషియా ప్రభుత్వం సోమవారంనాడు సమావేశమై ఈ విషయం చర్చిస్తుందని అన్నారు.

లండన్ వెళ్లడంవల్ల రొడీషియాకు ఏమైనా ప్రయోజనం ఉంటుందని తేలితేగాని తాను వెళ్లనని ఈ వారంలో స్మిత్ చెప్పి ఉన్నారు. క్రితం గురువారంనాటి రెఫరెండంలో స్వాతంత్ర్యం విషయమై ప్రభుత్వ వైఖరికే అనుకూలంగా ప్రజాభిప్రాయం వ్యక్తమవడం చేత, బాటంలీని తమ దేశానికివచ్చి మాట్లాడ నలసిందిగా ఆహ్వానించామని ఆయన ఆహ్వానాన్ని నిరాకరించేట్లయితే ఏంచేయాలో ఆలోచించవలసి ఉంటుందని శ్రీ స్మిత్ పత్రికా విలేకరులకు సమావేశంలో చెప్పారు. తమలండన్ వెళ్లవలసివస్తే ముందు ఉత్తర ప్రత్యుత్తరాలద్వారా, ఆ విషయం తేల్చుకుంటామని కూడా ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ వర్క్స్ ఎక్స్‌పోర్ట్స్ నెల్లూరు

నవీ నేదు: నెల్లూరు సర్కిల్ వసులకుగాను స్టీలు సప్లయిచేయుట. నెల్లూరు, కావలి, పొన్నూరు, తిరుపతి కడప.

సూపరింటెండింగ్ యింజనీరువారి ఆఫీసులో 27-11-64 తేదీన పై నవికి కె. ఆ ఫారములో సీల్డు టెండర్లు తీసికొనబడును. టెండరు డాక్యుమెంట్ల ఖరీదు: రు.10-20 టెండరు డాక్యుమెంట్లు కోరుటకు ఆఖరు తేది: 20-11-64.

టెండరు ధరావతు మొత్తము:—రు10,000

(సం) సి. హెచ్. జగన్మోహనరావు
సూపరింటెండింగ్ యింజనీరు,
నెల్లూరు సర్కిల్—నెల్లూరు.

4SG4

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

4 రిజిస్టర్డ్ ఆఫీసు: స్టీల్ స్ట్రీట్ హౌస్, పఫ్లర్, దిన్‌షావాచారోడ్, బొంబాయి-1.

పోర్టు బ్లయర్/మద్రాస్ సర్వీస్

m. v. నికోబార్

మద్రాసునుకు 20-11-64 న వస్తుంది తిరిగి 24-11-64 న బయలుదేరుతుంది.

ఇంకా వివరములకు ఏజెంట్లతో సంప్రదించండి:

కే.పి.పి. షేక్ పి.హమ్మద్ రౌథర్ & కో
41, లంగ్‌టన్ వీధి, మద్రాసు-1.
ఫోన్: 22761 తంతి: "SHIPINDIA"

తామరకు లిచెవ్‌సా

సుప్రసిద్ధమైన జర్మన్ వివాణి ప్రపంచాలా డాక్టర్లు సిఫారసు చేస్తారు. ఈ క్రిందివాటికి నిరపాయకరమైన అమోఘము అగు శీఘ్రనివారిణి

- పుళ్లు
- కాలివ్రేళ్ల మధ్యపాసిన పుళ్లు
- మడమపగుళ్లు
- చాకలి గజ్జి
- మొటిమలు ఇంక ఇతర చర్మదోషములు

అసలు జర్మన్ సూత్రాన్ని అనుసరించి ఇంటిలోనే పిరికి తయారు చేయబడును.

ది డాలర్ కంపెనీ
337, శంబుచెట్టి స్ట్రీటు. మద్రాసు.1
పెద్ద కెమిస్టులు అందరిపద్ద లభిస్తగలదు.

BIDOL-1 TG

పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీభవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్ని, మీసరియైన వర్ణము గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపై నా మీకు ఇష్టమగు ఒక పుష్పం పేరున్నూ,

నాలుగు దశాబ్దాలనాడు జరిగిన

# పెదనందిపాడు కథ

1921 లో గాంధి మహాత్ముడు తన అధ్యక్షత్రం క్రింద నడిపిన అసహాయోద్యమానికి చిహ్నంగా బార్డోలి తాలూకాలో పన్నుల నిరాకరణతోసహా సమష్టి శాసనోల్లంఘనం ప్రారంభించడానికి సంకల్పించాడు. ఆ సమయంలో అట్టి ప్రయత్నానికి సిద్ధపడినది గుంటూరు జిల్లాలో పెదనందిపాడు గ్రామానికి చుట్టుకొనివున్న మూరు గ్రామాల వలయం. అప్పటికి 1922 సంవత్సరం ప్రవేశించింది. జనవరిమాసం. ప్రభుత్వం పన్నులు వసూలు ప్రారంభించాలం. ఈ నూరు గ్రామాలు పన్నుల నిరాకరణకు పూనుకోవడానికి కారణం కాంగ్రెసు ఆదేశకాదు. దేశంలో తాత్కాలిక రాజకీయ పరిస్థితినీ ప్రజా హృదయాన్ని ఆవేశించిన స్వాతంత్ర్య తృష్ణయున్నూ ఇవే ముఖ్యంగా పురికొల్పినాయి. ఈ విషయాన్ని గమనించి గాంధి మహాత్ముడు వైస్రాయికి పంపిన లేఖలో బార్డోలీతోపాటు ఈ నూరు గ్రామాలలో కూడా సమష్టి శాసనోల్లంఘనానికి తాను అంగీకరించవచ్చునని తెలిపారు. ఆ సమయంలో ఈ నూరు గ్రామాల ప్రజా దీపం చూసిన ఉత్సాహమూ కార్యదీక్షా త్యాగమూ మన స్వాతంత్ర్య చరిత్రలో మహత్తర్క రాలలో లిఖించదగినవని నిస్సందేహంగా చెప్పవచ్చు.

పెదనందిపాడు గ్రామం గుంటూరు జిల్లా బాపట్ల తాలూకాలోనిది. గుంటూరుకు బాపట్లకు దాదాపు 18 మైళ్ల దూరంలో ఉంటుంది. ఆ గ్రామానికి ఏ వైపునుంచి కూడా రస్తాల సంబంధం లేదు. గ్రామానికి ఇరువైపులా వాగులు వొర్రెలు. జవాబా దాదాపు మూడువేలు.

పెదనందిపాడు నా జన్మస్థానం. అది పిర్కా గ్రామం. చిన్నప్పటినుంచి ప్రజా హితోద్యమాలలో పాల్గొనడం నాకు అభ్యాసం. చిన్నతనంలోనే నేను గాన విద్యలో కృషి చేశాను. విద్యోద్యమాలలో పాల్గొనడం మూలంగానూ, మా గ్రామంలో నాటక సంఘంలో పాత్రలను నిర్వహించడంవల్లనూ అప్పుడప్పుడూ హరికథలు చెప్పుతూ ఉండటం వల్లనూ నాకు మంచి పరిచయాలు కలిగాయి. గాంధి మహాత్ముడు అసహాయోద్యమ శంఖాన్ని పూరించి శాసన సభల ఎన్నికలను బహిష్కరించాలని ఆదేశించిన వెంటనే నేను గ్రామాలలో పర్యటనంచేసి ఎన్నికల బహిష్కారానికి ప్రజలను ఉద్బోధించాను. ఈ సందర్భంలో ముఖ్యం చెప్పదగిన విషయం ఒకటి ఉన్నది. నాకు మొదటినుంచి గాన విద్యలో ప్రవేశం ఉండటంవల్లనూ, మా వాడుక పదంలో ముఖ్య పాత్ర ఎవరికి కిందరు మిత్రవర్గం ఏర్పడడమూ, వారి సమష్టి కృషితో గ్రామాలలో హైస్కూలు, పోస్టాఫీసు మొదలగు సంస్థల స్థాపనము కావడమూ సాధ్యమైంది. ఈవిధంగా ప్రజలలో నాకు గల పలుకుబడిని గమనించి 1921 జనవరిలో జిల్లా కాంగ్రెసు సంఘం నన్ను పిర్కా ప్రచారకునిగా నియమించింది. అట్టి తరువాత మా గ్రామానికి చుట్టు కానివున్న దాదాపు 60 గ్రామాలలో ప్రచారమే గ్రామ సంఘాలు స్థాపించాను. నేను విశేషంగ గుర్రపుస్వారీతో గ్రామాలలో పర్యటనం చేసేవాణ్ణి. కాంగ్రెసు ఆదేశంక్రింద నడిచిన విదేశ వస్త్ర బహిష్కారం, మద్యపాననిషేధం, వీటిలో కూడా శక్తి వంచన లేకుండా కృషి చేశాను. 1921 నవంబరు నెలలో శాంతి సైన్యం స్థాపించబడింది. మా పిర్కాలో దాదాపు ఆరువేల మంది శాంతి సైనికులుగా చేరారు. శాంతి సైనికు నేను వాయకత్వం వహించాను. శాంతిసైన విషయంలోనూ, ఉద్యమ ప్రచారంలోనూ కీ. శే. కమ్మమూరి లక్ష్మీనారాయణగారు వాతో కలిసి పని చేసేవారు.

1921 డిసెంబరు 28 తేదిన మా గ్రామానికి సమీపంలోవున్న పుసులూరులో గ్రామోద్యోగుల సమావేశం జరిగింది. అంతకుపూర్వం గ్రామోద్యోగుల సంఘ పక్షాన కొన్ని తీర్మానాలు కల్పించాలని తీర్మానాలు చేయడమూ ప్రభుత్వానికి పంపడమూ వాటిని ప్రభుత్వం పాటించకపోవడమూ జరుగుతూ ఉండేది. ఆకారణంవల్ల గ్రామోద్యోగులకు అసంతృప్తి, ప్రభుత్వం యెడల విముఖత్వమూ పూర్తిగా ఏర్పడినాయి. గ్రామోద్యోగులకు రాజకీయ చైతన్యమూ, స్వాతంత్ర్య పిపాస కూడా కలిగాయి. తమ బాధలు నివారణ కావడానికి కాంగ్రెసు వాంఛించే స్వాతంత్ర్య స్థాపనతప్ప గత్యంతరం లేదనేభావం దృఢపడింది. ఈ అవకాశంచూచి గ్రామోద్యోగుల అసంతృప్తిని స్వాతంత్ర్య సాధనకు అనుకూలంగా వినియోగించుకోవాలన్న సంకల్పం మాకు కలిగింది. గ్రామోద్యోగుల సహకారం లేని పక్షంలో పన్నులు వసూలు చేయడం ప్రభుత్వానికి సాధ్యమయేపనికాదు. పుసులూరు సమావేశానికి నేను శాంతి సైన్యంతో కలిసి వెళ్లాను. పుసులూరు సమావేశంలో ముఖ్యపాత్ర వహించినది కీ. శే. మాచిరాజు రామమూర్తిగారు. ఆయన చందవోలు గ్రామ కరణం. గుంటూరుజిల్లా కాంగ్రెసులో సభ్యుడు. గ్రామోద్యోగుల సంఘానికి కార్యదర్శి. చాలా దేశాభిమానం కలిగిన వ్యక్తి. పుసులూరు సమావేశంలోకూడిన

## శ్రీ పర్వతనేని వీరయ్యచౌదరి

గ్రామోద్యోగులు తమ కర్తవ్యాన్ని గురించి ఆందోళన పడుతున్నారు. తమ పదవులకు రాజీనామాలు పెట్టాలనే సంకల్పం బీజరూపంగా ఏర్పడింది. ఆ సమయంలో నేను శాంతి సైన్యంతో సభకు వెళ్లగానే వారు నాతో సంప్రతించారు. అందరూ రాజీనామాలు పెట్టడమే మంచిదని నేను సలహా చెప్పాను. తాము రాజీనామాలు పెట్టిన తరువాత ఇతరులు తమ పదవులను ఆక్రమించుకోకుండా తగిన కట్టుబాట్లను వీరు చేయుగలరా అని మళ్లీ ప్రశ్నించారు. అందుకు నేను హామీ ఇస్తానని వాగ్దానం చేశాను. అనాడే ఆ సమావేశంలోనే దాదాపు 20 మంది గ్రామోద్యోగులు రాజీనామా పెట్టారు జనవరిలోపుగా పరిసర గ్రామాలలో 80 మంది గ్రామోద్యోగులు రాజీనామాలు పెట్టారు. గ్రామోద్యోగులు రాజీనామాలు పెట్టడమనేది కాంగ్రెసు అదేశానుసారం జరిగినదికాదు. అది పన్నుల వసూలు సమయం కావడము, గ్రామోద్యోగులలో అదివరకే తీవ్రమైన అసంతృప్తి ప్రబలి ఉండడము, అసహాయోద్యమము పరిపాక స్థితికి రావడము ఈ పరిస్థితిలో గ్రామోద్యోగుల నిర్లక్ష్యాన్ని వినియోగించుకొని వారికి హామీ ఇవ్వడానికి శాంతి సైన్యం పక్షాన నేను సిద్ధపడడము, ఇవన్నీ ముఖ్యకారణాలు. గ్రామోద్యోగులకు ఇందుమూలంగా తమ వాంఛలన్నీ నెరవేరుతాయనే నమ్మకం కలిగింది. ప్రభుత్వాన్ని స్తంభింపజేయడానికి ఇంతకుమించిన ఉపాయం లేదనే నిశ్చయం మాకు కలిగింది. రాజీనామాలు పెట్టిన స్థానాలకు ఎవరైనా వచ్చిన పక్షంలో అట్టి వారికి స్థానిక ప్రజలు ఏ విధమైన సహకారాలు చేయగూడదని సాంఘికంగా బహిష్కరించాలని కట్టడి చేశాము. కేవలం చిత్తగా ఎవరైనా వస్తే వారికి ఉప్పు పప్పు కూడా పుట్టలేదు. ఈ స్థితినిచూచి ప్రభుత్వం తత్తర పడింది. అప్పుడు గుంటూరులో కలెక్టరు రూథర్‌ఫర్డ్. 1921 డిసెంబరు 31 దిన పాలకుర్తిలో రైతు సభ జరిగింది. రమారమి 10 వేలమంది రైతులు హాజరైనారు. పన్నులుకట్టే విషయంలో కాంగ్రెసు నిర్ణయాన్ని అనుసరించాలని సభలో తీర్మానించారు. జనవరి 12 దిన పొన్నూరులో జిల్లా కాంగ్రెసు కమిటీ సమావేశమై పెదనందిపాడు పరిసరం 100 గ్రామాలలో పన్నుల నిరాకరణ ప్రారంభించాలని తీర్మానించారు. జిల్లాలో మిగతా ప్రాంతాలలో గ్రామాలు కూడా పాక్షికంగా పన్నులు కట్టడం అపుడుపుడల చేశాయి.

1922 జనవరి మొదటి వారంలో ప్రభుత్వ సైన్యం పెదనందిపాడు ప్రక్కన దిగింది. అందులో కొందరు సోల్జర్లు, కొందరు పోయుధపోలీసులు ఈ సైన్యంపైన నాయకుడుగా పర్గిసును పంపారు. స్థానిక పరిస్థితులు తెలిసినవారు కావడంచేత తాళాలు దారుగావున్న శ్రీ జంపాల వెంకటేశంగారిని సైన్యానికి మార్గదర్శకులుగా పంపారు. శ్రీ జంపాల వెంకటేశంగారి అవుదలేని పక్షంలో గ్రామంలో కొన్ని పొరపాట్లు అయ్యేవి. సైనికులకు ఎట్టి పరవరా లభ్యం కాలేదు. నిప్పుపెట్టి కావాలన్నా గుంటూరునుంచి తప్పించుకోవాలి. శాంతి సైనికుడు వస్తే చెప్పు ఇతరులకు ఏ మర్యాదలు అమర్యాదలు చేయగూడదని కట్టుబాటు చేశాము. సైనికులచేత గ్రామంలో అల్లరి చెయించాలని ఎన్నో ప్రయత్నాలు చేశారు. స్త్రీలు బైట తిరగపెట్టడానికి లస్కారంలేదు. ప్రభుత్వోద్యోగి ఎవడు వచ్చినా అతనితో మాట్లాడరాదని కట్టుబాటు చేశాము. రోడ్డు వసతి లేపడంవల్ల వారు ఫిరంగులను మాత్రం పల్చూరులో నిలిపి సైనికులు మాత్రం పెదనందిపాడు సమీపంలో మకాం చేశారు. పెదనందిపాడులోను కొన్ని ఇతర గ్రామాలలోనూ వీధులలో నూరు గజాలకు ఒకరు చొప్పున శాంతి సైనికులను నిలబెట్టాము. దృఢకాయులైనవారిని, బాధలకు సహించే వారిని, శాంతిని వీడని వారిని మాత్రమే నిలబెట్టాము. మిలిటరీ అట్టివారిమీద ఉమిసినా ఇంకా బాధలు పెట్టినా వారు తొణకలేదు. ఇరవైనాలుగు గంటలు శాంతి సైనికులు కాపలా కాస్తుండేవారు. ప్రభుత్వంవారు కరణాలవద్దనుంచి రికార్డులు తీసుకున్నా పన్నులు వసూలు చేసేదానికి చివరకు పెట్టి మనిషి కూడారేడు. ఇండ్లమీద నంబర్లు కూడా తుడిచివేశారు. అన్నులు జప్తు చేయాలంటే ఎవరు ఎంత కట్టాలో ఏ ఇల్లు ఎవరిదో చెప్పే మనిషిలేడు. చివరకు అడ్డ సోలుగా ఏదో నెంబరు క్రింద ఎవరిదో ఆస్తిని జప్తు చేయ నారంభించారు. కాని జప్తు చేసిన ఆస్తిని చేర్చడానికి బండ్లు పెట్టేవారు. కూలీలులేరు. నేనూ గుర్రపుస్వారీతో ప్రతిరోజూ అందరూ గ్రామాలు తిరుగుతూ ఎక్కడ సంఘర్షణ కలగకుండా జాగ్రత్త వహించేవాణ్ణి. గ్రామ గ్రామాల మధ్య శాంతి సైనికుల ద్వారా వర్తమానాలు అందుతూ ఉండేవి. గృహస్తులు వెండి బంగారు నగలు దాచడంవల్ల అవి జప్తు



గుంటూరు స్త్రీల కళాశాల.

# కాంగ్రెసు: నిన్న; నేడు; రేపు

ప్రపంచంలో అనేక సామ్రాజ్యాలు పుట్టినవి. గిట్టినవి. రాజులు పాలించారు, గతించారు. నిరంకుశులు విజృంభించారు. అంతరించారు. కాని సత్ప్రధర్మాలు, నీతినియమాలు, సహజ ఔదార్యాలు మాత్రమే కలకాలం నిలవగలవు. ఇది చరిత్ర ఋజువు చేసిన సత్యం. భారతదేశం ఎప్పుడు సామ్రాజ్యాలు స్థాపించ కాంక్షించలేదు. పర రాజ్యాల పరిధిని తలపెట్టనూలేదు. భారత వౌకులు తమ వాణిజ్య ధ్వజాన్ని ఖండాంతర సముద్రాలలో ఎగురవేసినవి. వాణిజ్యంతోపాటు సంస్కృతి బీజాలను కూడా వెదచల్లినవి. ఆ బీజాలు త్వరలోనే మహోవృక్షాలై నేటికి సజీవంగా నిలిచి భారతీయ సంస్కృతి ప్రభావాన్ని చాటుతున్నవి. కొంతకాలం అయిన తరువాత విదేశీయుల దండయాత్రలు ప్రారంభమయినవి. మహమ్మదీయులు కొంత దేశాన్ని కొల్లగొట్టి చిన్న చిన్న రాజ్యాలు స్థాపించుకున్నారు. దేశంలోని వివిధ రాజవంశములలో తిలికలు రాచిపెట్టారు. దేవాలయాల నడగొట్టి హిందూమత విధ్వంసం సాగించారు. మసీదులు నిర్మించారు మరికొంతకాలానికి ప్రజలు ఏరోవిధంగా స్థిరపడిపోయినారు. తరువాత కొంత కాలానికి వర్తకంకోసం బ్రిటిష్‌వారు ఇక్కడికి వచ్చారు. దేశ పరిస్థితులు గమనించారు. అవగాహన చేసుకున్నారు. రాజులకు రాజులకు మధ్య పోటీలు పెట్టారు. తరువాత వారితో బేరం సాగించారు. రాజ్యాన్ని సాధించారు. చిన్న చిన్న రాజ్యాలన్నికలిపి ఏకరాజ్యంగా ఏర్పాటు చేశారు. పెద్ద పెద్ద రాజ్యాధినేతలతో ఒడంబడికలు చేసుకొని వారికి రక్షణ లిచ్చారు. పరిపాలనకోసం ఇంగ్లీషు ప్రవేశపెట్టారు. ఆ చదువు చదువుకున్న వారికి ఉద్యోగా లిచ్చారు. రైళ్లు వేయించారు. పరిపాలన కట్టారు. అంతి తపాలా సౌకర్యాలు ఏర్పాటు చేశారు. విదేశీ ప్రయాణం సులభం చేశారు. తత్ఫలితంగా దేశంలో పాశ్చాత్య వ్యామోహం జరిగింది. సంఘం మీద మతంమీద అభిమానం పోయింది. సంస్కరించాలన్నారు. "మహాదారుడైన మన రాజును భగవంతుడు కాపాడుగాక" అని పాఠశాలల్లో సమావేశాల్లో ప్రార్థనలు చేశారు. పాశ్చాత్య సాహిత్య సంపర్క ప్రభావంవల్ల విద్యార్థులలో స్వతంత్రేచ్ఛ, స్వతంత్ర భావాలు అంకురించినవి.

ఇంతలో 1856 సంవత్సరపు శిపాయి తిరుగుబాటు జరిగింది. ప్రథమ సాంతంత్ర్య సమరము ఇది అని అభివర్ణింపబడినది. ఝాన్సీ లక్ష్మీబాయి నాయకత్వంలో ఉద్యమం విజృంభించింది. కాని ఎంతో కాలం సాగలేదు. 1885 లో ఇండియన్ నేషనల్ కాంగ్రెసు జన్మించింది. పెద్ద పెద్ద పదవులలోనున్నవారే కాంగ్రెసు స్థాపకులు. వీరు సంస్కరణలు, అధికారాలు కావాలని కోరేవారు. రాజభక్తి ప్రకటించేవారు. విజ్ఞాపనాలు చేశారు. విజ్ఞప్తులు చేసారు. అర్జీలు దళాలు చేశారు. వాడియా, తీయబ్జీ, సురేంద్రనాథ్ బెనర్జీ, గోపాలకృష్ణ ఘోఖ్లే, శ్రీనివాసశాస్త్రి, మోతీలాల్ రామచంద్రరావు, కె. వి. రెడ్డిరాయుడు వెండలగువారెందరో మహనీయులు రాజకీయరంగాన ప్రకాశించారు. కాని వీరి కార్యక్రమం అంతా విద్యావిధులలోనే నిలిచిపోయింది.

తిలక్ మహాశయుడు దేశంలో రాజకీయ రంగంలో ప్రవేశించాడు. "స్వరాజ్యం మన జన్మ హక్కు" అని బహిరంగగా నిర్భయంగా చాటాడు. ప్రభుత్వం ఆయనకు కారాగార శిక్ష విధించారు. జైలులో శిక్షను అనుభవిస్తూ భగవద్గీతకు వ్యాఖ్యానంచేశారు. కార్యాచరణకు ప్రబోధం చేశారు. మహా రాష్ట్రమంతా ఉర్రూత లూగింది. బెంగాలులో ఎండేమాతర ఉద్యమం ప్రారంభమయింది. బిపిన్‌చంద్రపాల్, అబ్బల్ కలాం ఆజాద్, అరవిందుడు, లాజపతిరాయ్ మొదలగువారు ఉద్యమం సాధ్యపడక పూర్వం ఎంతో కృషి చేశారు. పోలీసుల చేతిలో అనేకమంది ప్రజలు తీవ్రమైన శిక్షలకు గురయినారు. ఉద్యమం ఉధృతమయింది. ఆ సమయంలో ఈ నూరు గ్రామాల ప్రజా దీపం చూపిన ఉత్సాహమూ కార్యదీక్షా త్యాగమూ మన స్వాతంత్ర్య చరిత్రలో మహత్తర్క రాలలో లిఖించదగినవని నిస్సందేహంగా చెప్పవచ్చు.



శ్రీ శీలం సిద్ధారెడ్డి
కార్యదర్శి [ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘం]

మయింది: "సుజలాం, సుఫలాం, మలయ శీతలాం" అని గీతాలాపన ఇంటింట వినపడేది. "జన గణ మన అధినాయక జయహే భారత భాగ్యవిధాతా" అని విశ్వకవి రవీంద్రుడు గానం చేశాడు." ఏమైనప్పటికీ ఉద్యమం విద్యాధికులలోను నిలిచిపోయిందే కాని జనబాహుళ్యంలోమాత్రం నాటుకోపోలేదు.

బ్రిటిష్ పాలకులో జాతి అహంకారాన్ని ఎదుర్కొని గాంధిజి ఎన్నో కష్టాలు అనుభవించాడు. త్యాగాలు చేశాడు. అహింసను ఆయుధంగా ప్రయోగించాడు. సత్యాగ్రహం సాగించాడు. ప్రజల హృదయాలను ఆకళింపు చేసుకున్నాడు. వారి విశ్వాసాన్ని చూరగొన్నాడు. ఈ అనుభవంతో గాంధిజీ స్వదేశానికి తిరిగి వచ్చాడు. భారతదేశంలో జరుగుచున్న ఆందోళనా స్వరూపం తికమకచేశాడు. అతని కది పునాదులేని సౌధంగా కనిపించింది. అందువల్ల కట్టుదిట్టమైన పునాది ఉద్యమానికి అవసరం అని గ్రహించాడు. భారతీయ సంస్కృతి విశిష్టాన్ని అవగాహన చేసుకున్నాడు. భారతీ హృదయం అర్థం చేసుకున్నాడు. ధర్మాన్ని అనుష్ఠించాడు. సత్యాన్ని బోధించాడు. అహింసను ప్రచారం చేశాడు. విశాలమైన భారతదేశయోక్క సమగ్ర స్వరూపం ఏర్పించాడు. స్వతంత్రత కేవలం ఏ జాతిగాని, దేశంగాని ఉండటం మానవ లక్షణానికే విరుద్ధం అన్నాడు. సరాయి పాలనను అంత మొందించటం మన ధర్మం అన్నాడు. స్వరాజ్యాన్ని సాధించటం మన కర్తవ్యం అని ప్రబోధించాడు. ఉద్యమాన్ని ధార్మికమైన పునాదులమీద పునర్నిర్మాణం చేయ సమర్థుడైనాడు. ఉద్యమానికి నైతిక విలువను సమకూర్చాలని సంకల్పించాడు మనకి ధర్మయుద్ధం అని ప్రకటించాడు. సత్య, అహింసల మహాత్మ్యాన్ని పునరుద్ఘాటించాడు. బ్రిటిష్ ప్రభుత్వాన్ని అంతా మొందించుగాని బ్రిటిష్ వారిని ద్వేషించకూడదు. ప్రేమించవలెను అని బోధించాడు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహ ఉద్యమాల నడిపించాడు. మహాన్ని సైతం దాటుకో నేర్చుకొని కొట్లాడి వస్త్రహీనుడై చూచి అస్త్రంతోపాటు వస్త్రాన్ని కూడ త్యజించి అంగవస్త్రం ధరించాడు. మట్టిని మనుష్యులుగా మార్చాడు. మనుష్యులను వీరులుగ, ధీరులుగ మృత్యుంజయులుగ రూపొందించాడు. ఆత్మాభిమానం, ఆత్మ విశ్వాసం, ఆత్మగౌరవం సుప్రతిష్ఠితం చేశాడు. స్వదేశ సంస్థాల సహితంగా దేశవ్యాప్తంగా కాంగ్రెసు సంస్థను వ్యాప్తం చేశాడు. కాంగ్రెసును సమరరంగదళంగా భారత భూమిని ధర్మ సంగ్రామ క్షేత్రంగా మార్చివేశాడు. స్వాతంత్ర్య యుద్ధం ప్రకటించాడు. అవసరాల పట్టి సేవలను ముందుకు నడిపించాడు. ఉపసంహరించాడు. స్వాతంత్ర్యం సిద్ధించింది. నెహ్రూ తన వారసుడని ప్రకటించాడు. స్వతంత్ర భారతానికి సస్థిర నాయకత్వాన్ని ప్రసాదించాడు. గాంధి కాంగ్రెసు నేత సమర సేనాని అంటే సంస్థలో పాసివా సభ్యుడు కూడ కాడు.

పండిత నెహ్రూ వెండి బంగారాలు ధరించి పుట్టాడు. పాశ్చాత్య సాంప్రదాయంలో పెరిగాడు. భౌతిక విజ్ఞాన ప్రభావంలో మునిగిపోయాడు. మతానికి దూరుడైనాడు. సామ్యవాద సిద్ధాంతాలు కృష్ణుణంగా జీర్ణించుకున్నాడు. ఉత్సాహం, ఆవేశం అతనికి సహజమైన సద్గుణాలు. భారత దేశానికి స్వతంత్రం సాధించే సంగ్రామం అతని ఆకర్షించింది. గాంధిజీ చెంత చేరాడు. తన స్వంత భావాలను అణచుకొని కాంగ్రెసు కార్యక్రమంలో పాల్గొని గాంధీజీ నాయకత్వాన్ని స్వీకరించాడు. కోట్లాది ప్రజల విశ్వాసంపొంది వారందరితో అతి సామాన్యుడుగ జీవించి ఆత్మీయుడైనాడు. ఆదర్శ నాయకుడైనాడు. కాంగ్రెసు నాయకత్వంతోపాటు పరిపాలనా బాధ్యత కూడ స్వీకరించాడు. గాంధిజీ మరణించాడు. నెహ్రూ హృదయమంతా అశ్రుపూరితమయింది. అయినా జాలిపోలేదు. ధైర్యాన్ని చిక్కబట్టుకొని ఆత్మ విశ్వాసంతో తన భావాలకు అనుగుణంగా పాలనావిధానాలు కార్యక్రమాలు రూపొందించాడు. అంతర్జాతీయ రంగంలో పంచశీలను ప్రవేశ పెట్టాడు. దేశీయ విధానంలో ప్రణాళికా యుగం ప్రారంభించాడు. భారతదేశానికి అతర్జాతీయఖ్యాతి నార్జించాడు. ఆయన వ్యక్తిత్వంలో అనుయాయులు వ్యతిరేకులు కూడ అతి చిన్నవారై పోయారు. తమ హృదయ భావాలను ఆయనకు వివరించలేక పోయారు. అందువల్ల ఆయన మాటకు ఎదురు లేదు. సవాలు లేదు. ఇటువంటి పరిస్థితులలో ఎవరైనా నియంత అయిపోయేవాడే. అయితే ప్రజా స్వామ్యంలో అతని విశ్వాసం గాంధి పట్ల పొందిన శిక్షణ అతని నియంతగా మార్చలేక పోయింది. తాను చేసే ప్రతిపని తలచే ప్రతి అభిప్రాయము తన సహచరులు జన బాహుళ్యము అంగీకరించేటట్లు చేశారు. సామ్యవాదంలో అతని నమ్మకం పదేపదే ప్రజలముందు తన ధ్యేయాన్నుంచింది. ప్రజలు ఆమోదించారా లేద అని అతనికే సందేహమేమో! సామ్యవాద ప్రజాస్వామ్యం తన ధ్యేయం అనికొన్నాళ్లు ప్రకటించారు. అది ప్రజలకు అంతగా రుచించలేదేమో తోచిందేమో ప్రజా స్వామ్యం సామ్యవాదం తమ దేయమని పునరుద్ఘటించారు. అందరు ఆంకరించినట్లు తోచింది. నెహ్రూ పాలనలో ప్రపంచశాంతి యుద్ధకూటమిలో చేరుచేరుటం, శాంతియుత సహజీవనం అంతర్జాతీయంగా సాధించిన విజయాలు. దేశీయ రంగంలో ప్రజాస్వామ్య సుస్థిరత,సామ్యవాదాన్ని పెంపొందించటం, ప్రణాళికాగతాభివృద్ధి సాధించబడ్డాయి. అయితే నెహ్రూ దృష్టి విశాల ప్రపంచం. అందుకనే పాకిస్తాన్ సమస్య కాశ్మీరు తగాదా, చైనా సరిహద్దు విషయంలో అంతగా దృష్టి కేంద్రీకరించలేక పోయాడు. ఈ పరిస్థితులలో నెహ్రూ మరణం సంభవించింది. అతడు కాంగ్రెసునేత కాకపోవచ్చు. ప్రభుత్వాధినేత కావచ్చు!. అయినా కాంగ్రెసు సంస్థ కాంగ్రెసు ప్రభుత్వాలు అన్నీ ఆయన మాట మీదే నడిచాయి. కాంగ్రెసు నాయకుడాయనే. తనవారసుని పేర్కొన నిరాకరించాడు.

గాంధీ నెహ్రూలు సూర్య చంద్రులుగా ప్రకాశించారు. నెహ్రూ అంతరం ఏమిటి? అనే ప్రశ్న ఆయన సజీవుడై ఉండగనే పదేపదే వేశారు. ఆయన సమాధానం చెప్పలేదు. ప్రజాస్వామ్యంలో అంతటి విశ్వాసం అతనిది. భారతదేశ ప్రజాస్వామ్యానికొక సవాలు. నాయకత్వం కోసం పెనుగులాట ప్రారంభమవుతుందని ప్రతి పక్షీయులు ఆశించారు. దేశంలో అరాచకం, అల్లకల్లోలం చెలరేగుతుందని కొందరు భయపడ్డారు. కాని వీరు జరిగలేదు. తెల్లవారేసుటికల్లా లాల్‌బహాదూర్ భారత ప్రధానిగా నిర్ణీకయినారు. ప్రపంచం ఆశ్చర్యపోయింది. ఇది ఒక అసాధారణ పరిణామం గాంధిజీ కేవలం అవతారమూర్తి అని ప్రజలు పూజించారు. నెహ్రూ అవతార మూర్తి కాకపోవచ్చు. కాని మహిమాన్వితుడు. తండ్రి మోతిలాల్‌పాదించిన సంఘగౌంపం,నాయకుడు గాంధీజీ అందించిననాయకత్వం తనలోని సహజమైన సుగుణ శక్తి అతని పాటలేని మేటి నాయకునిగా రూపొందించాయి. గాంధిజీ నెహ్రూల పాలనములో ఏక నాయకత్వం ఏకధాటిగా సాగింది.

కాని లాల్‌బహాదూర్ మధ్య తరగతికి చెందిన కార్యకర్త; పెద్ద చదువులు లేవు. గొప్ప నాయకత్వ లక్షణాలు లేవు. సుశిక్షితుడైన సైనికుడుగా మాత్రం పేరు పొందాడు. కామరాజు కాంగ్రెసు సంఘ నాయకత్వం చేపట్టాడు. సామాన్య చదువు కూడా లేదు. సామాన్య రైతు. అయినా ఎంతో కాలంనుండి మద్రాసు రాష్ట్రానికినాయకుడాతడే. అందుకు ముందు కాంగ్రెసు అధ్యక్షులవలెగాక ఇప్పుడు కాంగ్రెసు అధ్యక్షునికి భారత ప్రధానితోపాటు సమాన గౌరవం సంప్రాప్తమయింది. ప్రభుత్వానికి పై చెయ్యా, పార్టీది పై చెయ్యా అనే ప్రశ్న తలుపు ప్రత్యక్షం కావచ్చు. ఆ సమస్య ఇపుడు పరిష్కారం అయిపోయింది. పార్టీ, ప్రభుత్వము రెండు సమ భాగాలని సంప్రదింపులతో పరిపాలన ప్రణాళిక రూపొందాలని చరిత్ర సమాధానం చెప్పింది. శాస్త్రి కామరాజుల సంయుక్త నాయకత్వం సిద్ధించింది. ఏక నాయకత్వం ద్వయనాయకత్వం అయింది. అయినా నాయకత్వం ఇంకాపోకొద్దిగా నుంచి చేతుల్లో మాత్రమే నిలిచిఉంది. ప్రజాస్వామ్యంలో ప్రజల నాయకత్వం రూపొందాలి. బహు నాయకత్వం అవుతుందని భయపడ వలిలేదు. ప్రజాస్వామ్యంలో సహజ గౌరవం పొందే ప్రతి పక్షం ఇంకా దేశంలో రూపొందలేదు. ఇది మంచిది కాదు. కేవలం ఎన్నికల పత్తులలో ప్రతిపక్షాలు ఎంతో కాలం వ్యవహరించలేవు.

చైనా దండయాత్ర కమ్యూనిస్టు పార్టీలో చీలికలు తెచ్చి పెట్టింది. కాని కృష్ణుడ్ పడిపోవటంతో మరల చీలికలు పోయి ఒకటిగా కలిసిపోవచ్చు. అయినా కమ్యూనిస్టులకు దేశంలో చోటు లేదనేది స్పష్టంగా తేలిపోయింది. కమ్యూనిస్టు ఆశయాలను కాంగ్రెసు ఆచరణలో సాధిస్తున్నది. వర్గపోరాటాలు కాని హింసాత్మకాలు కాని వర్ధిల్లకుండా చేసింది. ప్రణాళికలు ఒక్క నియంతృత్వ రాజ్యాలలో మాత్రమే అమలు జరుగుతాయి కాని ప్రజాస్వామ్యంలో సాధ్యం కాదు అనే మాటతప్పు. కాంగ్రెసు ప్రజాస్వామ్య సామ్యవాదలక్ష్య సాధనలో కార్యాచరణలో ముందు వుంటే. మార్క్సు తరం అయి పోయింది. మార్క్సిజం పని తీరిపోయింది. రష్యాలోనే మార్క్సిజం అమలు లేదు. అందువల్ల ఇంకా మార్క్సిజంనే పట్టుకొని వేలాడుదామనేవాళ్లు తాడు తెగి క్రింద పడటం లభ్యం. కాంగ్రెసు ప్రభుత్వ పథకాలు వేగంగా నడవటం లేదు. తాపీగా నడవటం లేదని కమ్యూనిస్టులు విమర్శ చేస్తూంటే, కాంగ్రెసుకు కమ్యూనిస్టులకు భేదమే లేదు. కాంగ్రెసు కమ్యూనిజమే ఇంకా ప్రచారం అని స్వతంత్ర పార్టీ ప్రచారం చేస్తున్నది. ఇందులో ఏది సత్యం ? ఏదీ సంపూర్ణంగా సత్యం కాదు. సత్యదూరమూ కాదు. ప్రజాస్వామ్య రథం గమనం అంత వేగంగా ఉండదు. అంత వేగంగా నడిచే రథచక్రాలకు ప్రజాస్వామ్యం బలికావటం అనివార్యం. అందువల్ల ప్రజాస్వామ్యం సామ్యవాదగమ్యం సాధించాలంటే అందరి సంప్రదింపులతో ప్రజలందరి సహకార ఆమోదంతో జరగాలి. అప్పుడు గమనం వేగంగా ఉండదు. లేకపోతే నియంతృత్వమే అవుతుంది.

నెహ్రూ అనంతరం నాయకత్వంలో మార్పు వచ్చిందే కాని ప్రధాన ఆశయాలలోను, విధానాలలోను మార్పులుండవు అని లాల్‌బహాదూర్ స్పష్టంగా ప్రకటించారు. అయినా మార్పు సహజం అనివార్యం. గాంధిజీ రచించిన కార్యక్రమం అంతా ఇప్పుడు ఆచరణలో ఉందా! అందువల్ల కాశ్రీ, కామరాజు సంయుక్త నాయకత్వంతో పరిపాలనా యంత్రాంగాలలోనూ విధానాలలోనూ కొద్దిపాటిమార్పులున్నా మూల సిద్ధాంతాలు విధానాలు మాత్రం యథాతథంగా ఉంటాయనేది నిస్సందేహం. బాట తప్పకుండా ప్రయాణం సాగుతుంది. గమ్యం పాధించటానికే కృషి జరుగుతుంది. అయినా నాయకత్వం సామాన్య కార్యకర్తలకు అందుబాటులో ఉంటేగాని ప్రజల అవసరాలు భావాలు కార్యక్రమాలలో ప్రతిబింబించలేవు.

ఇకముందేమి జరుగుతుంది ? అనే విషయం చర్చించటం అవసరం. కాంగ్రెసు కాక తప్పదు అని ప్రతి పక్షాలు విచ్ఛిన్నం అవుతాయని అనుకోవటం కూడ అతి చిన్నవారై పోయారు. కాంగ్రెసు నశించటం అనివార్యం అని ప్రతిపక్షాలు ఆశపడ్డారు. కాని అనుకున్నటికి జరగదని కాంగ్రెసు కార్యకర్తలు బుజబుజు చెయగలరని నా దృఢవిశ్వాసం. లాల్ బహాదూర్ ఎన్నికే ఈ విషయం కొంత వరకు తేల్చివేసింది. కమ్యూనిస్టు పార్టీ ఉండబోదు అని నా అభిప్రాయం. కాంగ్రెసే వారి ఆశయాలను సాధిస్తుంటే ఇక ఆ పార్టీ ఎందుకు. ఆ పార్టీ ప్రజల విశ్వాసాన్ని గోల్పోయింది. పార్టీ లేక పోతే కమ్యూనిస్టులేమవుతారనే ప్రశ్న ఉత్పన్నం కావచ్చు. శాస్త్రంలో నివసించలేరుకదా! వారి ఆశయాలను సన్నిహితమైన పార్టీని ఆశ్రయించవచ్చు. సోషలిస్టు, ప్రజా సోషలిస్టు ఫార్వర్డు బ్లాక్ లాంటి పార్టీలన్ని కాంగ్రెసులో విలీనం కావటం లభ్యం. పోతే ప్రధానంగా స్వతంత్ర జనసంఘ పార్టీలు ఉన్నాయి. ఇంకా చిన్న పార్టీలు రామరాజ్

కృష్ణా, గోదావరి డెల్టాల్లో :

# వరదల నివారణకు సమగ్ర పథకం

## మార్చినాటికి నిపుణులసంఘం నివేదిక : కృష్ణాజిల్లాకు రు 119 లక్షలు మంజూరు

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి

నెల్లూరు (గుంటూరు), నవంబర్ 7: కృష్ణా, గోదావరి డెల్టాలలో వరదల నివారణకు సమగ్రపథకానికి సంబంధించిన నివేదికను నిపుణుల సంఘంవారు 4 నెలల్లో, అనగా మార్చినాటికి సమర్పిస్తారని ఆశిస్తున్నామని కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి డా. కె. ఎల్. రావు 'ఆంధ్రపత్రిక' ప్రత్యేక ప్రతినిధికి చెప్పారు.

కృష్ణాజిల్లాలో వరదబాధితులకు సహాయంగాను, మురుగుకాల్వలు, చెరువులు ఏగైరాల మరమత్తులకు గాను, వ్యవసాయదారులకు ఋణాలు యిచ్చేందుకుగాను రాష్ట్రప్రభుత్వము రు 1 కోటి 19 లక్షలు మంజూరు చేసినదని నిన్న కృష్ణాజిల్లా కలెక్టరు శ్రీ అంజద్ ఆలీఖాన్ పత్రికావిలేఖరులకు చెప్పారు.

ఇంతపెద్ద మొత్తము ఏ యితర జిల్లాకు కూడా మంజూరు చేసివుండలేదు. ఇటీవల రాష్ట్రంలో వరదలవల్ల బాగా దెబ్బతిన్న జిల్లాల్లో కృష్ణాజిల్లా ఒకటి. మచిలీపట్నంలో పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ కలెక్టరు యింకా ఇలా చెప్పారు: "గడిసెలు వగైరా తిరిగి వేసుకునేందుకుగాను వరదబాధితులకు యీవారకే రు 6 లక్షలు పంచి పెట్టడమైనది. మురుగుకాల్వలు, చెరువులు, వంటకాల్వలకు మరమ్మతులు జరిపించేందుకూ, వ్యవసాయదారులకు ఋణాలు మంజూరు చేసేందుకుగాను తక్కిన మొత్తమును వివిధ తహసీల్దార్లకు కేటాయించడమైనది.

కొత్తసంవత్సర దృష్ట్యాను, జిల్లాలో తగినంతగా ధాన్యం నిల్వవున్నందునను కృష్ణాజిల్లాలో బేవూచీ రేషనింగ్ పెట్టవలసిన అవసరములేదు. బియ్యం అమ్మే నిమిత్తము మచిలీపట్నంలో 83 చౌకధర దుకాణాలు తెరువబడినవి."

కేంద్రమంత్రి డా. కె. ఎల్. రావు 'ఆంధ్రపత్రిక' ప్రత్యేక ప్రతినిధితో యింకా ఇలా అన్నారు : "కేంద్ర ప్రభుత్వము శ్రీ ఎ. సి. మిత్రా నాయకత్వాన నియమించిన నిపుణుల సంఘంవారు దీనిపరిశీలనకు నిపుణులు గోదావరి డెల్టాలలో పర్యటిస్తారు. నివేదికను సమర్పించడానికి ముందు రెండు మూడుసార్లు యీ ప్రాంతాలలో నిపుణులబృందంవారు పర్యటిస్తారు. నిపుణులసంఘం నివేదికపై కేంద్ర ప్రభుత్వం సత్వరమే తీసుకుంటుంది.

4 వ ప్రణాళికలో—ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖలకింద ఖర్చుచేస్తే వద్దు కేంద్ర రు 1000 కోట్లు, విద్యుచ్ఛక్తి వద్దు కేంద్ర రు 2000 కోట్లు కేటాయించడమైనది. ఇటీవల జరిగిన జాతీయ అభివృద్ధిమండలి సమావేశము యొక్క మొత్తాలు చాలవని భావించింది. ఈ రెండు వద్దులకింద మొత్తాలను తగినంతగా పెంచుతూ సూచించే నిమిత్తము ఒక ఉప సంఘాన్ని జాతీయ అభివృద్ధిమండలి నియమించింది: ఈ ఉపసంఘం సఫాయ్ ఫలితంగా ఎక్కువ నిధులు ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖలకు కేటాయించబడుతుననీ ఆశిస్తున్నాను.

శ్రీ డి. వెంకటరావు

గుంటూరు పురపాలకసంఘం సభ్యులు : అఖిలభారత కాంగ్రెస్‌సంఘ సమావేశం నిమిత్తం పట్టణ అలంకరణ కార్యక్రమాన్ని దక్కుగా నిర్వహించారు.



గుంటూరు గాంధిపార్కు దృశ్యం.

## గుంటూరు జిల్లా

# స్వాతంత్ర్యసమర నాయకులు

[ఆంధ్రపత్రిక గుంటూరు విలేఖరి]

పంపసందపువుబంధాలి ఏ యుద్ధమైనా విజయువంతం కావాలంటే. కురుక్షేత్ర సంగ్రామంలో పంచపాండవులు ఏలాగో స్వాతంత్ర్యభారత ధర్మసంగ్రామంలో కూడ గుంటూరు జిల్లాకు పంచనాయకులు ఏర్పడ్డారు. వీరి అయిదుగురిని కేవలం గుంటూరు జిల్లా వాయకులని వ్యవహరిస్తే వారిని కించపరచినట్లవుతుంది. అవచారమవు అవుతుంది. వారు నిజంగా యావదాంధ్రానికీ నాయకులే. కొందరు యావద్భారత నాయక శ్రేణికికూడ చెందినవారు.

### 'దేశభక్త'

ప్రపథమంగా చెప్పవలంటే ప్రజాదేశ్వాసం అంతగా చూరగొనకపోయినా మహాత్ముని విశ్వాసం సంపూర్ణంగా చూరగొనిన నాయకుడు కొండ వెంకటప్పయ్య పంతులు. పుట్టింది పెరిగింది గుంటూరుజిల్లాలో. న్యాయవాదవృత్తి చేపట్టి గుంటూరుజిల్లా కృష్ణాజిల్లాలే కలిపివేయటంతో బందరులో ప్రముఖ న్యాయవాదిగా పేరొంది మరల గుంటూరుజిల్లా ప్రత్యేకంగా ఏర్పడటంతో గుంటూరు చేరారు.

ఆంధ్ర రాష్ట్రోద్యమంలో ప్రజాజీవితం ప్రారంభించి గాంధి మహాత్ముని శంఖారావాన్ని అందుకొని కాంగ్రెసులో చేరిపోయారు. అప్పటినుండి దేశ భక్తుడుగ పేరుపొందారు. గాంధిజీ సిద్ధాంతాలను త్రికరణ శుద్ధిగా నమ్మారు. ఒకప్పుడు కాంగ్రెసుకు తాత్కాలిక అధ్యక్షుడుగా వ్యవహరించారు. వీరి మాటంటే గాంధిజీకి గొప్ప గౌరవం. స్వాతంత్ర్య అవతలోత్సవ ప్రథమ దినాన అప్పటికే దేశంలో వ్యాపిస్తున్న కలుషభావాలున్న వైన వాతావరణాన్ని సహించలేక కన్నమూశారు. తన హృదయంలోనున్న ఆవేదనంతా గాంధిజీకి నివేదించుకున్నారు. గాంధిజీ వీరి భావాలకు గొప్ప విలువ ఇచ్చి ప్రచారం చెశారు. భాష రాష్ట్రాల విషయంలో అనేక పర్యాయాలు అగ్రనాయకులతో చర్చించారు. మద్రాసు నగరాన్ని కొంత భాగ వైనా ఆంధ్ర రాష్ట్రంలో కలపాలని పట్టబట్టారు. శ్రీ బాగ్ ఒడంబడికను గౌరవించనని వాదించారు.

### 'ఆంధ్రకేసరి'

వీరు గాంధిజీ విశ్వాసం సంపాదించుకోలేక పోయారు గాని ప్రజావిశ్వాసం సమకూర్చుకోగలిగారు. ఆంధ్రులకు నాయకుడైనాడు. జన్మించింది గుంటూరు జిల్లా ఒంగోలు తాలూకా. ఒకపూట కూళ్లమ్మకునూరుడు. పెద్దచదువు చెప్పించలేని పరిస్థితి. పిల్లవాని ప్రతిభావిశేషాన్ని గమనించిన పెద్దలు ఉన్నతవిద్య చెప్పించటమే కాకుండా విదేశాలకు కూడ పంపారు. బారిస్టరు అయ్యారు. ఎంత మీటరికంలో పెరిగినా అంత ధనాన్ని ఆర్జించాడు. భోగాన్ని అనుభవించాడు. ఒంగోలునుండి మద్రాసు, బెంగుళూరు ఉటకమండలం మొదలగు ప్రాంతాలలో కోటగోడలలాగ భవనాలు నిర్మించారు. గాంధిజీ పిలుపు విని స్వాతంత్ర్య సమరంలో ప్రవేశించారు. ముండు వెనుకలు చేసు. రేపటి చూపే లేదు. చిన్నతనంలో నే రాజమహేంద్రవర్మ షేర్మన్ అయినారు, సైమన్ కమిషన్ మద్రాసు వచ్చినప్పుడు బహిరంగ సభలో ప్రసంగిస్తుండగా తన కుమారుడు పోయాడని ఒక ఆభాగ్యకల్పన ప్రచారంచేసి వారికి తెలిపితే ఏ మాత్రం చలించకుండా తన ప్రసంగాన్ని సాగించారు. తు పాకీకి ఎదురురొమ్మిచ్చిన ధీశాలి. ఆంధ్రరాష్ట్ర మొదటి ముఖ్య మంత్రిగా ఎన్నికై 'ప్రకాశం బరాజ్' తన శాశ్వతస్మృతి చిహ్నంగా నిర్మించుకున్నారు.

### 'ఆంధ్రరత్న'

నిజంగా ఆంధ్ర రత్నమే. నిజమైన ఆంధ్రుడు. ఎవర్డీ లెక్కచేయడు. ఇతరుల సందర్శిని విమర్శించి 'గోపాలకిష్టయ్య కొక్కిరాయి' అని ఆత్మ విమర్శ చేసుకున్న వేదాంతి. ఇంగ్లాండు వెళ్లి ఉన్నత విద్య వార్జించాడు. రాజమహేంద్రవరంలో కళాశాల ఆచార్యుడుగా కొంతకాలం పనిచేసి రాజీనామా చేశాడు. బందరు జాతీయ కళాశాలలో పనిచేసి అదీ త్యజించాడు. కాంగ్రెసులో చేరి అపూర్వమైన ప్రతిభావిశేషాన్ని ప్రదర్శించాడు. అసాధారణమైన వ్యక్తిత్వం కలవాడవటంతో గాంధిజీ నాయకత్వాన్ని ఆయన అహింసా సిద్ధాంతాన్ని తరుచు ప్రశ్నించాడు. సత్యాగ్రహానికి తరుచు ప్రమ్లాయని దృష్టాంతాలను చెపుతుంటే ఉగ్రమూర్తి నరసింహునితోకదా పోరణ్యకశిపు సంహారం అని జవాబు చెప్పారు. వీరాలపేరాల సత్యాగ్రహం ప్రపంచ చరిత్రలోనే అద్వితీయమైనది. ఆ విషయం ప్రస్తావిస్తూ "వీరాల పేరాల చిన్న గ్రామంలో తోక మెంచక కొంపదీసి నెగడు ?" అని తన్ను వర్ణించుకున్నాడు. చిత్తరంజనదాసు, సి. ఆర్. దాసు అధ్యక్షతన కాంగ్రెసు విధాన సంఘం గుంటూరులకు వచ్చినప్పుడు అప్పటి రహదారి ఇంగళాలో బహిరంగసభ ఏర్పాటు చేసి దేశభక్తుడు అధ్యక్షత వహించి స్వామి సీతారాం (అప్పటికింకా గొల్లపూడి సీతారామశాస్త్రిని) తర్జుమా చేయటానికి పిలిస్తే, ఆయన వచ్చేలోపుగా వేదికి మీదికి ఉరికి "సి. ఆర్. దాసు మాట్లాడుతుంటే సి. ఆర్. దాసే తర్జుమాచేయాలి" అన్నాడు. ప్రేక్షకులు అధ్యక్షులు అందరు దిగ్భ్రమచెందిచూస్తుంటే "ఆయన చిత్తరంజనదాసు, నేను వీరాల రామదాసు" అని సమాధానం చెప్పారు. అందరి కరతాళ ధ్వనులు సి. ఆర్. దాసును అబ్బురపరచకతప్పక్కడ్డి చేసింది.

క్షయవ్యాధితో పీడితుడై ఇంకో నెల రోజుల్లో చనిపోతాడనగా గుంటూరులో జరిగిన ఆంధ్ర విద్యార్థి మహా సభకు సర్వేపల్లి రాధాకృష్ణ అధ్యక్షత వహించటానికి వచ్చారు. సాయంత్రం మున్సిపల్ కైబ్రరీ ఆవరణలో బహిరంగసభ జరిగింది. ఏ. సి. కాలేజి ప్రిన్సిపాల్ డా॥ జె. రథస్ట్రాక్ అధ్యక్షత వహించాడు. అత్యంత ప్రియమిత్రుడైన రాధాకృష్ణను చూడడానికి కుర్గర్ ఆసుపత్రి నుండి స్ట్రెచర్‌తో వచ్చాడు ఆంధ్రరత్న. ప్రసంగాలు ముగిశాయి. దూరంగా ఉన్న ఆంధ్రరత్నాన్ని చూచినవారు "గోపాల కృష్ణయ్యగారు మాట్లాడాలి" అని ఆందోళన చేశారు. ఆయన ఆరోగ్యం బాగా లేదు. బాధపెట్టకండి అన్నారు దగ్గిరున్న వైద్యులు. "ఒక్క మాట" చాలు అని కేకలు పెట్టారు. 'ముడుపో' అన్నారు ఆంధ్రరత్న. ఇనిగో అని రు 116లు సమర్పించారు. ఉపన్యాసానికి రు 116లు ఇవ్వాలి గోపాల కృష్ణయ్యకు. అప్పుడు చెప్పిన వాక్యం అనాటికేకాదు ఈ నాటికే కాదు ఏ నాటికైనా విజం. అవే ఆతని చివరిమాటలు. ఆ మాటలివి. " "India preaches. America listens." భారత దేశం ఉపదేశమిస్తున్నది. అమెరికా శ్రద్ధగా ఆలకిస్తున్నది. పతాధ్యక్షులు చేయవలసిన ముఖ్యమైన పని ఉపన్యాసకుడు చెప్పేది శ్రద్ధగా వినటం. ప్రేక్షకులు, రాధాకృష్ణ తెనుగు నేర్చిన స్ట్రాకుడోర అందిట సంతోషించారు.

### స్వామీ సీతారాం

స్వామి సీతారాం. బాపట్ల తాలూకాలో జనసం. పాట్టి మనిషి. వ్యాధుల దిగా పేరు ప్రతిష్ఠలు అర్జించారు. 1921లో వృత్తి చాలిస్తే ఆయన పాక్షికనును పలుగురు ప్రముఖ న్యాయవాదులు పంచుకున్నారు. శ్రీరాములకి అంజనేయులువల దేశం మొత్తం మీద గాంధీజీకి, స్వరాష్ట్రంలో దేశభక్తి, ఆంధ్రదేశానికి తన జీవితం అంకితం చేశాడు. నిర్మాణకార్యక్రమం చేపట్టాడు. ప్రతిదీ క్షుణ్ణంగా తెలిసినవాడు. గొప్ప వ్యక్తి. గాంధిజీ పర్యటనలో ఆయన వచ్చే గ్రామంలో ఏర్పాట్లు ముగింపి అక్కడక్క ఏచేలోపుగానే ఆయన రాబోవు గ్రామానికి పోయేవాడు. గాంధిజీ ఎక్కడకు పోయినా, ఆయన విడుచున్నాడుకాని మనిషిని చూడటం లేనే లేదు. పర్యటన పూర్తి అయింతరువాత దేశభక్తుడు ఈ పొట్టిమనిషిని ఆయన ప్రదర్శించాడు. ఆయన కార్యనిర్వహణశక్తికి, కార్యదీక్షకు విస్తుపోణదక్షతకు గాంధిజీ ఆశ్చర్యపోయి "దాకిరీ అయినది, పేరుహీధా" అని హిందీలో దేశభక్తుని ప్రశ్నించాడు. బెంగాలునుండి భట్టాచారిబృందంవారు సూర్యనమస్కారాలు, కర్రసాము ప్రదర్శనలు చేయటానికి వచ్చారు గుంటూరుకు. ఒక ఇ.సి.ఎస్. కలెక్టర్ ఆఫీసరు ఆ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశభక్తుడు అధ్యక్షత వహించారు. హిందూకళాశాల ఆవరణలో పెద్ద సభావేదం స్వామి సీతారాం ఎక్కడ్నుంచో రోడ్డు మీదపోతూ సమావేశం మాదా ధ్వని వచ్చి చివర నిలుచున్నాడు. ప్రేక్షకులలో ఎవరో గుర్తించి స్వామి సీతారాం వచ్చాడని అని అందించారు, దేశభక్తుడు ఆశ్చర్యపోయారు. స్వామి సీతారాం గ్రామంలో ఉన్నాడా అని. సభలో స్వామి సీతారాం అని పెద్దగా కేకపెట్టారు. దేశభక్తుడు అక్కడ శిరసావహించి బయల్దుడ్డాడు. స్వామి. మనాడు నిముషాలుమాత్రమే ప్రసంగించారు. ఆ వాగ్ధారి ప్రభావమేమోకాని ప్రసంగానంతరం ఆ ఉత్తమ నాయకుడు స్వామీజీకి సాష్టాంగ నమస్కారంచేశాడు.

### ఉన్నవ దంపతులు

లక్ష్మీబాయమ్మ, లక్ష్మీనారాయణ దంపతులు—వీరిద్దరు సత్యాగ్రహోద్యమ నాయకులు. వీరిద్దరిలో లక్ష్మీబాయమ్మే నాయకురాలు. స్త్రీశక్తి, పురుషుని కార్యదీక్ష లక్ష్మీనారాయణగారు బారిస్టరు చదివారు, ఇంగ్లాండు వెళ్లారు. 1921లో వృత్తి చాలించారు. పల్నాడులో అటివిరుత్యాగ్రహోద్యమ నాయకత్వం హిందూ రాజకీయాలకంటె సంఘసంస్కరణసాహిత్యం అంటే ఎక్కువ మక్కువ. శారదానికేతనం స్థాపించి స్త్రీలకు జాతీయవిద్య చెప్పించి వీరనారీమణులుగా తయారుచేయాలని ఆ దంపతుల ఆశయం. స్త్రీపునర్వివాహాలు ఎన్నో చేయించారు. పరాంతరులైన హరిజనులను మరల హిందూమతంలో ఆర్యసమాజసిద్ధాంతాల ప్రకారం కల్పారు. 'నాయకురాలు' అను మహత్తరమైన గ్రంథాన్ని సాహిత్యలోకానికి ప్రసాదించారు. తిక్కన గ్రంథం రచించారు. ప్రకటనకాలేదు, వీరైదుగురు పంచపాండవులే నిజంగా.

### నెల్లూరులో వర్షం

నెల్లూరు, నవంబరు 7 :

గత రాత్రినుండి నెల్లూరులో వర్షము జోరుగావుంది. పాఠశాలలను మూసివేశారు. 36 గంటల్లో వర్షము లంకాపెక్కువగావస్తుందని స్థానిక అధికారులద్వారా తెలుసుంది. గాలి కి అక్కడక్కడ చెట్లుకూడా పడిపోయినాయి. (స్వ. వి.)

గుంటూరు ఏ. ఐ. సి. సి. ఏర్పాట్లు

# నిర్వహించిన కొందరు ప్రముఖులు

ఒక విలేఖరి

గుంటూరు పట్టణంలో జరుగుతున్న అఖిలభారత కాంగ్రెసు సంఘ సమావేశానికి కావలసిన ఏర్పాట్లు చేయటానికి గాను అభ్యర్థనసంఘమును విస్తృత ప్రాతిపదికపై ఏర్పాటుచేసినా గుంటూరులో జరగటంవలన ఎక్కువ భారం గుంటూరు ప్రజలమీదే పడింది. ఈ విషయం ప్రప్రథమంలోనే నిష్కర్షగ ప్రకటింపబడింది. ఏదైనా లోపం జరిగితే ఆ అపఖ్యాతి గుంటూరుదే. బాగ జరిగితే—బాగానే జరుగుతుంది కూడ— ఆ ఖ్యాతి, ప్రతిష్ఠ అంతా రాష్ట్రప్రభుత్వానిది, ప్రదేశ్ కాంగ్రెసు సంఘానిది. అందువల్ల కీర్తి సంపాదించుకోటంకోసం రాష్ట్ర ప్రభుత్వ మంత్రులు, ప్రదేశ్ కాంగ్రెసు అధినేతలు కృషిచేస్తున్నారు. అసఖ్యాతి రాకుండా చూచుకోటానికి పట్టణ ప్రముఖులు తంటాలు పడుతున్నారు. ఇరవాత సంగతి ఏమైనేనేం. ప్రస్తుతం పట్టణం బాగుపడుతున్నది కదా అని ప్రజలు సంతోషిస్తున్నారు.

అయితే ప్రజలు అనుభవిస్తున్న బాధలు లేకపోలేదు. ఈ సమావేశాలకు వచ్చేవారికి యిబ్బంది లేకుండా పట్టణ ప్రజలకు పంచదారు తగ్గించారు. కార్డుమీద 3 కిలోలు ఉంటే 2 కిలోలే యిస్తారు.

అయినా పరవాలేదు. ఏ పెద్ద పనికైనా కొంత త్యాగం అవసరమే కదా. రెండు లక్షల జనం వచ్చి చూస్తారని అంచనా. ఇంతమంది ప్రజలు ఇక్కడ సమావేశమవుతున్నప్పుడు ఇంత జాగ్రత్తగా ఏర్పాట్లు చేయటం అవసరమే.

శ్రీ వీరం సంజీవరెడ్డి : తొలి వెనకాల ఎవరు ? ప్రప్రథమంలో ఆంధ్రకేసరి వారసుడు, శ్రీ వీరం సంజీవరెడ్డి. ప్రకాశంగారి తరువాత ముఖ్యమంత్రి, అంటకుముందు రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు. ముఖ్య మంత్రిగా ఉండి అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షులయ్యారు. మరల రాష్ట్ర అవసరాల దృష్ట్యా రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి చేబట్టి కాంగ్రెసులో అనైక్యతను పోగొట్టి కాంగ్రెసుకు మస్తిరత చేకూర్చి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారికి ఆ పదవి అందజేసి, మరల కేంద్ర మంత్రిమండలిలో పౌరాదా పొందారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి: 40 సంవత్సరాల అలయింది అఖిలభారత కాంగ్రెసు సంఘ సమావేశం ఆంధ్ర ప్రాంతంలో జరిగి. మరల ఈ వాడు 'కాసు' వారి నాయకత్వంలో జరుగుతున్నది. కాసువారు గుంటూరుజిల్లావారు. అందువల్ల గుంటూరు సంగతి వారికి బాగా తెలుసు. ఈ భారం మోయగలరని వారికి సంపూర్ణ విశ్వాసం. తాలామంది సమావేశం వాయిదా పడుతుంది అనుకున్నారు. ఏర్పాట్లు పూర్తి అవుతాయా ? అని సందేహించారు. 'బ్రహ్మానంద స్టేడియం' అని నామకరణం చేసిన తరువాత ఏర్పాట్లు పూర్తికాకపోతాయా ? అందరికీ చురుకు పుట్టింది. స్టేడియం కమిటి చెరువును పూడ్చించింది. పురపాలక సంఘం నగరాన్ని సుందరంగా రూపొందించింది. వీరివల్లనే యీ కాంగ్రెసు సమావేశం గుంటూరులో జరగటం.



శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య : గుంటూరు జిల్లానుండి ఒక ముఖ్యమంత్రే కాక యింకో మంత్రి కూడా ఉన్నారు. వారు శ్రీ ఆలపాటి. ముఖ్యమంత్రి నాయకత్వంలో ఈ సమావేశం గుంటూరులో జరగటం నిర్ణయం అయిన మరుక్షణం నుంచి నడుము కట్టారు శ్రీ ఆలపాటివారు. తన మంత్రిత్వశాఖ ఏరిపాలన కొంచెం వెనక్కు నెట్టాలేమో సామాన్య కాంగ్రెసు కార్యకర్తగా కృషిచేస్తున్నారు. ఇంత చురుకుగా ఏర్పాట్ల కార్యక్రమం జరగటానికి వీరే కారకులు.

శ్రీ సి. తిమ్మారెడ్డి : ఇదివరలో మంత్రి. తరువాత భూదాన్ అధ్యక్షుడు. ఇప్పుడు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు. మొదట ఆశ్చర్యకరంగా సహచరులు. ప్రదేశ్ సౌహార్దత్వం రాష్ట్ర మంత్రి పరిపాలనా అనుభవం, భూ సోర్థ్ అధ్యక్షులుగా గడించిన నిర్మాణ కౌశలం—ఇవన్నీ కల తిమ్మారెడ్డి పర్యవేక్షణ క్రింద అభ్యర్థనసంఘం కార్యాలయం రాత్రింబగళ్లు చురుకుగా పనిచెస్తున్నది.

శ్రీ సిద్ధారెడ్డి : ప్రదేశ్ కాంగ్రెసు సంఘ కార్యదర్శి. ఉత్సాహం గల యువకులు. ధైర్యంతో, ఆలోచనతో కార్యదక్షతతో కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించగల ప్రతిభాసంపన్నులు.

పి రైతుగుళు కాంగ్రెసు సమావేశ నిర్వహణకి సంబంధపడ్డవారు వంటివారు. వీరు అతిథులు, మహాథులు.

శ్రీ వల్లూరు బసవరాజు : నేటి కాంగ్రెసు సంఘంలో అతిథులు, మహాథులు కోవలో చెందిన వ్యక్తి. ఇదివరలో మంత్రి. అధ్యక్షుడు ప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు. పుట్టింది గుంటూరుజిల్లా. బాల్యం తాడేపల్లి. స్కూలుఫైనలు వరకు చదివింది గుంటూరు హిందూ కాలేజి హైస్కూలులో. తరువాత పరిశీలించగల సమర్థులు. 1921 నుండి వీరి కుటుంబం కాంగ్రెసుకు ఎంతో అండగా ఉండటమే కాకుండా వీరు, వీరి తండ్రి కారాగారశిక్షకూడా అనుభవించారు.

శ్రీ కె. ఎస్. ప్రకాశరావు : జన సౌకర్యం ఏర్పాటుచేయటం వీరి బాధ్యత. సమావేశానికి వచ్చే ముఖ్య అతిథులకు తగిన బసలు ఆంధ్రప్రదేశ్‌లో మిగతా పట్టణాల కన్నా గుంటూరు పట్టణంలో ఎక్కువగా ఉన్నాయనే భావంతోనే ఈ సమావేశం యిక్కడ ఏర్పాటుచేయటానికి నిర్ణయం జరిగింది. ఈ సౌకర్యం పొగాకు వర్తకులు గుంటూరు పట్టణానికి యిచ్చిన సమాప్రసాదం. ఈ పొగాకు సంఘానికి శ్రీ ప్రకాశరావు అధ్యక్షులు. యువకులు, ఉత్సాహవంతులు, సమర్థులు. మంచి బసలు ఏర్పాటు చేశారు.

శ్రీ తెల్లాకుల జాలయ్య; శ్రీ మంగళదాసు : భోజనాలు వీరి పార్టు ప్రతిభిలియా. కష్టమైనది. ప్రతిష్ఠ, అప్రతిష్ఠలు ఆధారపడి ఉంటాయి. ఈ భోజనాలమీదనే ఆధారపడి ఉంటాయి. శ్రీ జాలయ్య అనుభవజ్ఞుడు. ఇదివరలో శాసనసభ్యుడు. చాలకాలం గుంటూరు పట్టణ పురపాలక సంఘానికి అధ్యక్షులు. కష్టనిష్ఠురాలు తెలుసు. పొగాసం, ధైర్యశాలి వ్యక్తి. ప్రస్తుతం భగవద్గీత పారాయణ చేసుకొంటూ, యింటిలో గీతా భవన నిర్మాణం పూర్తిచేసి భగవత్కార్యక్రమాలతో కాలం గడుపుతూ యీ పెద్ద కార్యక్రమం మోయటానికి అజ్ఞాతంలోనుంచి బయటికి వచ్చారు.

వీరికి తోడు పెద్ద పొగాకు కంపెనీ నిర్వహించిన మంగళదాసు. ధనవంతులు, మాట్లాడగాహి, చాకచక్యంగల వ్యక్తి.

శ్రీ చావలి సూర్యనారాయణ : వివరణ, సమాచార, ప్రచారశాఖ చార్జి వీరిది. వీరు పట్టణంలో వృద్ధ కాంగ్రెసు ప్రముఖులలో ఒకరు. శ్రీ నడింపల్లి నరసింహారావు పంతులకు దగ్గర శిక్షణ పొందినారు. పట్టాభివుర కాలనీ నిర్మాత. ప్రస్తుతం పురపాలక సంఘ సభ్యులు. పని సాధించగల సమర్థుడు. పట్టణంలో పూర్తిగావు జరిగే మార్పుల అలంకరణ వీరి బాధ్యత. పదువుకున్నవారు, యువకులు, ధనవంతులు. బుద్ధిమంతులు. 1921 నుండి కూడ వీరి కుటుంబం కాంగ్రెసుకు అండగా ఉంది.

శ్రీ సుబ్రహ్మణ్యం. : ఆభ్యర్థనసంఘ కార్యదర్శి. వీరు, సమాచారం, నిధానాలకు మూర్తీభవించిన వ్యక్తి. రోజుకు గంటలు పనిచేస్తున్నారు. సమర్థత, అనుభవం తెలివితేటలు గలవారు.

శ్రీ బి. పోసుయాజులు : ప్రెస్ కమిటి సమావేశకర్త. సమావేశానికి విచ్చేసే భారులుగా వచ్చే పత్రికా ప్రతినిధులకు ఆభ్యర్థనం, వసతి, భోజనం ఏర్పాట్లు చేయటం కోసం ప్రత్యేకంగా పట్టణంలోని పత్రికా విలేకరులు అభ్యర్థనసంఘంగా ఏర్పడింది. వివిధ పత్రికలవారితో ఉత్తరప్రత్యుత్తరాలు సాగిస్తూ, ఏ. జి. సి. సి. విషయాలన్నీ పత్రికలలో నక్రమంగా ప్రచురణకు కావలసిన ఏర్పాట్లు చేసి బాధ్యత వీరిది. వర్కింగ్ జర్నలిస్టుగా పేరు గడించుకున్నారు.

శ్రీ బి. ఎస్. రెడ్డి : విజయా వాహినీ స్టూడియోస ప్రచారకులు. పందిళ్ల అలంకరణ, గేట్లు నిర్మాణం, అంతా వీరిదే. అందుకు బాధ్యత వహించటమే గాక అందుకు అయే ఖర్చంతా స్వంతంగా భరిస్తున్నారు. కనీసం 50, 60 వేల రూపాయలైనా వీరు ఈ సందర్భంలో ఖర్చు భరించటానికి సిద్ధపడి ఎవరు అడగకుండానే వాగ్దానం యిచ్చారు.

శ్రీ మాధవపెద్ది గోళ్లే : విజయా స్టూడియోస్ లర్జు టెక్నిక్కరు. విజయవాడ, వరంగల్లు శ్రీశైల రూపశిల్పి వీరుంటారు. కృష్ణాంగా అవగాహన చేసుకున్న ప్రతిభాశాలి. కుంచె తిప్పటంలోను, రంగులు మిశ్రితం చేయటంలోను సిద్ధహస్తుడు. వారి చేయి తగిలితే చాలు, శిలే శిల్పం అయి అందచందాల విగ్రహం తయారవుతుంది. చేతి మహిమో, హస్తలాఘవమో లేక నేత్రతీక్షణ ప్రభావమో తెలియదు, ఒక రాజప్రాసాదం. ఒక పెద్ద కోట తయారయింది. కంటికి నిద్రలేకుండా పనిచేస్తున్నారు, ఆయన కృషి ఎంతైనా శ్లాఘించబడి, శ్రీ బి. ఎస్. రెడ్డికి కీర్తిప్రతిష్ఠలు చేకూరుతున్నది.



శ్రీ తమ్మా రంగారెడ్డి

ఏ. ఐ. సి. సి. సమావేశానికి 'సప్లయిల' బాధ్యతను జయప్రదంగా నిర్వహించారు.

శ్రీ తమ్మారంగారెడ్డి : వ్యాయవాది. సిటీ కన్స్యూమర్సు కో ఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షుడు. వేమనలీ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు నాయకులు, సమావేశానికి వచ్చే ప్రతినిధులకు, పత్రికా విలేకరులకు, ప్రముఖ అతిథులకు, స్వచ్ఛంద సేవకులకు భోజనానికి కావలసిన బియ్యం, గోధుమ, చక్కెర మొదలగునవి సకాలంలోనే సేకరించి అభ్యర్థన సంఘంవారికి ప్రత్యేక పర్మిట్ల ద్వారా అందజేస్తున్నారు. పెద్దలందరి అభిమానాన్ని సంపాదించుకున్నారు.





సియెట్ వారి సూపర్ ట్రాన్స్‌పోర్ట్ హైవే టైర్ నైజెట్‌తో కూడా లభిస్తుంది. నైజెట్ ఉక్కుకన్నా చాలా గట్టిదైన నైలాన్ టైర్ కార్డ్

సియెట్ టైర్స్ ఆఫ్ ఇండియా లి., CEAT




గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయం.

# యూనియన్ పరీక్షలకు దక్షిణాది అభ్యర్థులు

## దేశవ్యాప్తంగా హిందీప్రచారం అయ్యేవరకు అసౌకర్యాలేవీ ఉండవని శ్రీ శాస్త్రి హామీ

మదరాసు, నవంబర్ 7: అఖిలభారత స్థాయిలో జరిగే యూనియన్ సర్వీస్ కమిషన్ పోటీపరీక్షలలో హిందీనిగూడా ప్రాయ సభాషగా ప్రవేశపెట్టినప్పుడు, ఇంగ్లీషులో జవాబులు వ్రాసే అభ్యర్థులు ఎలాంటి అసౌకర్యానికి లోనుగాలని, హిందీ దేశవ్యాప్తంగా ప్రచారం లోకివచ్చి అందరూ సులభంగా మాట్లాడ గలిగేవరకు: హిందీమాట్లాడని రాష్ట్రాల అభ్యర్థుల శ్రేయస్సును పూర్తిరక్షణ ఉంటుందనీ ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి హామీ యిచ్చారు.

ఈ పోటీ పరీక్షలలో హిందీరాష్ట్రాల అభ్యర్థులకు ఒక ప్రత్యేక సౌలభ్యం ఉంటుందని దక్షిణాది రాష్ట్రాలవారు భయపడటంలో అసహజం ఏమీ లేదనిగూడా ఆయన అన్నారు, విన్న సాయంత్రం, యిక్కడ దక్షిణభారత హిందీ ప్రచారసభద్వారా హిందీ పోస్టుగ్రాడ్యుయేట్ రీసర్చి శిక్షణలకు ప్రారంభోత్సవం జరుపుతూ ప్రధాని పై విధంగా పేర్కొన్నారు.

దేశంలోని ఒక ప్రాంతంవారు ప్రత్యేక సౌకర్యం పొందటాన్ని ప్రభుత్వం ఎన్నిటికీ అనుమతించదనీ, యీ విషయంలో దక్షిణ రాష్ట్రాలవారికి ఎలాంటి భయాందోళనకు తావులేదనీ ఆయన స్పష్టంచేశారు. "ఏకరూపవిధమైన అక్రమలాభాన్ని పొందటానికి వీలు అనుమతించం" అని ప్రధానమంత్రి ఖండితంగా చెప్పారు.

దక్షిణభారత హిందీ ప్రచారసభ కార్యాభరణమండలి అధ్యక్షులు పోస్టుగ్రాడ్యుయేట్ విభాగం కులపతి శ్రీ డి. శ్రీనివాస అయ్యంగార్, ప్రధానమంత్రి శ్రీ శాస్త్రికి, తదితర అతిథులకు ప్రారంభంలో స్వాగతంచెప్పుకూ, 46 సంవత్సరాల క్రిందట పూజ్య బాపూజీ శంకుస్థాపన చేయబడిన మదరాసు దక్షిణ భారత్ హిందీప్రచార సభ, దక్షిణాదిలో హిందీ ప్రచారానికి యీ శాఖలుగు దశాబ్దాలుగా కొనసాగిస్తున్న సేవాకలాపాలను సంక్షిప్తంగా పరామర్శించారు. 'సభ' నిర్వహించే వివిధ పరీక్షలకు యింతవరకు 25 లక్షలమంది హాజరైనారని ఆయన తెలిపారు.

హిందీలో పోస్టు గ్రాడ్యుయేట్, రీసర్చి శిక్షణకు—ఎం. ఏ., పిహెచ్. డి. డిగ్రీలు—ఏర్పాటు దరఖాస్తులు వచ్చాయనీ, అయితే యీ సంఖ్యను 20 కి పరిమితం చేయవలసి వచ్చినందుకు విచారిస్తున్నామనీ అధ్యక్షుడు చెప్పారు.

తరువాత ఆయన, యీ ఉత్సవానికి హాజరైన హిందీ ప్రచారసభ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ తెత్తె వెంకటస్వామినాయుడు, కోశాధికారి శ్రీమతి ఇందిరా రామదురై, సభ్యులు శ్రీయుతులు, ఏ. వి. కాకి, శింగ్ బ్రహ్మయ్య, ఎస్. రాజేశ్వరయ్య, ఎస్. భాగవ్, మోటూరి సత్యనారాయణ, ఎస్. చంద్రమౌళి ప్రభృతులను ప్రధానమంత్రికి పరిచయంచేశారు.

పిమ్మట ప్రధానకార్యదర్శి శ్రీ ఎస్. మహాలింగం, యీ ఉత్సవం జయప్రదంకావాలని కోరుతూ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రభృతులకు ప్రారంభోత్సవం జరుపుతూ ప్రధాని పై విధంగా పేర్కొన్నారు.

దేశంలోని ఒక ప్రాంతంవారు ప్రత్యేక సౌకర్యం పొందటాన్ని ప్రభుత్వం ఎన్నిటికీ అనుమతించదనీ, యీ విషయంలో దక్షిణ రాష్ట్రాలవారికి ఎలాంటి భయాందోళనకు తావులేదనీ ఆయన స్పష్టంచేశారు. "ఏకరూపవిధమైన అక్రమలాభాన్ని పొందటానికి వీలు అనుమతించం" అని ప్రధానమంత్రి ఖండితంగా చెప్పారు.

దక్షిణభారత హిందీ ప్రచారసభ కార్యాభరణమండలి అధ్యక్షులు పోస్టుగ్రాడ్యుయేట్ విభాగం కులపతి శ్రీ డి. శ్రీనివాస అయ్యంగార్, ప్రధానమంత్రి శ్రీ శాస్త్రికి, తదితర అతిథులకు ప్రారంభంలో స్వాగతంచెప్పుకూ, 46 సంవత్సరాల క్రిందట పూజ్య బాపూజీ శంకుస్థాపన చేయబడిన మదరాసు దక్షిణ భారత్ హిందీప్రచార సభ, దక్షిణాదిలో హిందీ ప్రచారానికి యీ శాఖలుగు దశాబ్దాలుగా కొనసాగిస్తున్న సేవాకలాపాలను సంక్షిప్తంగా పరామర్శించారు. 'సభ' నిర్వహించే వివిధ పరీక్షలకు యింతవరకు 25 లక్షలమంది హాజరైనారని ఆయన తెలిపారు.

హిందీలో పోస్టు గ్రాడ్యుయేట్, రీసర్చి శిక్షణకు—ఎం. ఏ., పిహెచ్. డి. డిగ్రీలు—ఏర్పాటు దరఖాస్తులు వచ్చాయనీ, అయితే యీ సంఖ్యను 20 కి పరిమితం చేయవలసి వచ్చినందుకు విచారిస్తున్నామనీ అధ్యక్షుడు చెప్పారు.

తరువాత ఆయన, యీ ఉత్సవానికి హాజరైన హిందీ ప్రచారసభ మేనేజింగ్ ట్రస్టీ శ్రీ తెత్తె వెంకటస్వామినాయుడు, కోశాధికారి శ్రీమతి ఇందిరా రామదురై, సభ్యులు శ్రీయుతులు, ఏ. వి. కాకి, శింగ్ బ్రహ్మయ్య, ఎస్. రాజేశ్వరయ్య, ఎస్. భాగవ్, మోటూరి సత్యనారాయణ, ఎస్. చంద్రమౌళి ప్రభృతులను ప్రధానమంత్రికి పరిచయంచేశారు.

పిమ్మట ప్రధానకార్యదర్శి శ్రీ ఎస్. మహాలింగం, యీ ఉత్సవం జయప్రదంకావాలని కోరుతూ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రభృతులు పంపిన సందేశాలను చదివారు.

శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి తమ ప్రసంగం కొనసాగిస్తూ, మన ప్రజలు జాతీయభాష అభ్యసించవలసిన అవసరాన్ని నొక్కిచెప్పారు. తన యిటీవలి సంయుక్త అరబ్ రిపబ్లిక్ పర్యటనను ప్రస్తావించి, అధ్యక్షుడు నాసర్‌కు, ఆంగ్లంలోనుంచి భాషాజ్ఞానం ఉన్నప్పటికీ కైరో విభాధరాజ్యాల సభలో ఆయన అరబిక్‌లోనే ప్రసంగించారనీ, యింకా పలువురు ఆఫ్రేషియన్ ప్రముఖులుగూడా వారి వారి జాతీయ భాషలలోనే ప్రసంగాలు చేశారనీ ప్రధానమంత్రి తెలిపారు. కాని మనదేశంలో హిందీలో మాట్లాడటం గౌరవహీనంగా పరిగణింపబడుతున్నదన్నారు.

దేశంలోని ప్రాంతీయభాషలన్నీ పరిపుష్టం కావటానికి ప్రభుత్వం సహాయం చేస్తుందనిచెప్పుతూ, అయితే వివిధరాష్ట్రాలమధ్య వ్యవహారాలు సాగటానికి ఒక సందానభాష అవసరమని ఆయన అన్నారు. జాతీయ ఐక్యతకు కూడా అలాంటిభాషయొక్క అవసరకతఎంతైనా ఉన్నదన్నారు. ఈ విషయంలో మహిళల దక్షతను శ్లాఘిస్తూ, దేశంయొక్క సమైక్యతను పెటిష్టీకరణకు దోహదం కలిగించే హిందీని వారు మనఃభంగా అభ్యసించగలుగుతున్నందువల్ల జాతీయైక్యతకు వారు దేశాన్ని సన్నిహితం చేస్తున్నారని శ్రీ శాస్త్రి చెప్పారు.

హిందీ వ్యాప్తికి దక్షిణభారత హిందీ ప్రచారసభ కొనసాగిస్తున్న కృషిని ఆయన కీర్తించారు.

ఈ సభకువచ్చిన అయిదారువందలమంది ప్రతినిధులు ప్రతినిధులు, తదితర అతిథులలో సగభాగం మహిళలు ఉన్నారు. ఆంధ్ర ప్రతినిధులలో ఒకరైన శ్రీ శీర్ల బ్రహ్మయ్య 'ఆంధ్రపత్రిక' ప్రతినిధితో మాట్లాడుతూ- యీ సందర్భంలో జరిగిన హిందీ ప్రచార సమ్మేళనకు ఆంధ్రప్రదేశ్‌నుంచి 20 మందిదాకా ప్రతినిధులువచ్చారని తెలియజేశారు. పోస్టుగ్రాడ్యుయేట్ శిక్షణలకు ఎన్నికచేయబడిన మొదటిబట్టు అభ్యర్థులలో ఆంధ్ర విద్యార్థులు నుమారు ఒక అరడజనుమందిదాకా ఉన్నారన్నారు.

వేదికమీద అధిష్ఠించినవారిలో మదరాసు ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం, మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప, ప్రధానమంత్రి సతీమణి శ్రీమతి శాస్త్రి, కేంద్ర రవాణాశాఖ సహాయమంత్రి శ్రీ రాజ్ బహదూర్ ఉన్నారు.

హిందీ పోస్టుగ్రాడ్యుయేట్ విభాగం 'రీడర్' డా. అంబాప్రసాద్‌సుమన్ వందనసమర్పణ అనంతరం 'జనగణమనతో' ఉత్సవం జయప్రదంగా సమాప్తమైంది.

Printed and published for Nageswara Rao Estates (Private) Ltd. by S. Rrdha krishna at The Andhra Patrika Press, 6&7 Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad, Phone: Madras. 29766, 29767&21747; Hyderabad: 42703

## మద్రాసులో తుపాను బీభత్సం

### ఒకరి మృతి: 100 మందికి నిరాశ్రయం

మద్రాసు, నవంబర్ 7: తుపాను వర్షపు గాలుల ఫలితంగా నిన్నసాయంత్రం దొరస్వామి అనే 50 ఏండ్ల వ్యక్తి చలిబాధకు స్పృహతప్పి పడిపోయాడు. జనరల్ ఆస్పత్రిలో ఆయనను చేర్పించారు. కాని నేటి ఉదయం ఆయన చనిపోయారు.

కొడంబక్కంలో ఒక ఇంటిగోడ కూలి 7 ఏండ్ల బాలిక గాయపడింది. జనరల్ ఆస్పత్రిలో చేర్పించబడిన ఆ అమ్మాయి పరిస్థితి ప్రమాదకరంగా వున్నది.

భారీవర్షాల ఫలితంగా రాయపురంలో నుమద్రానికి దగ్గరగావున్న 25 గుడిసెలు దెబ్బతిన్నాయి. ఫలితంగా 100 మంది నిరాశ్రయులైనారు. వారు కార్పొరేషన్ స్కూలులో తలదాచుకున్నారు. వారికి భోజనాదిసౌకర్యాలను కార్పొరేషన్ ఏర్పాటుచేస్తున్నది.

నగరంలోని రోడ్లు చాలావరకు దెబ్బతిన్నాయి. ఇంకా ప్రమాదము అప్పలేదన్న గుర్తును లేవులో ఎగురవేశారు.

## కాంగ్రెసు స్పెషల్ రైలు అందని సుబ్రహ్మణ్యం

నెల్లూరు, నవంబర్ 7: నిన్నరాత్రి మద్రాసునుండి గుంటూరుకు బయల్దేరిన కాంగ్రెసు స్పెషల్‌రైలుకు కేంద్ర ఆహార, వ్యవసాయమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం అందుకోలేక పోయారు.

ఆయన నిన్న కోయంబత్తూరులో ఉన్నారు. వాతావరణం బాగుండక విమానాలు సరియైన వేళలకు బయల్దేరక పోవటంవల్ల ఆయన సమయానికి మద్రాసు చేరుకోలేకపోయారు.

నేటి ఉదయం కాంగ్రెసు కార్యవర్గం ఆపార పరిస్థితికి సంబంధించిన ఒక అధికార తీర్మానంపై చర్చించవలసి యుండెను. ఇప్పుడు శ్రీ సుబ్రహ్మణ్య ఇక్కడకురాగానే ఈ తీర్మానంపై చర్చజరుపుతారు.

## సహకార దినోత్సవం

న్యూఢిల్లీ, నవంబరు 7: నవంబరు 7 మొదలు 14 దాకా దేశం అంతటా సహకారోద్యమ దినోత్సవాలు జరుగుతాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కేంద్ర సహకార సమాజదికనాశఖామాత్యుడు శ్రీ ఎస్. కే. డే, ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి సందేశాలు ఇచ్చారు.

1964-65 లో సహకారోద్యమం బలాన్ని పొందడమేగాక, దేశాభివృద్ధికిగాను వ్యవసాయరంగంలో, పరిశ్రమలరంగంలో ప్రధానమైన భూమికలను నిర్వహించగలదన్న ఆశమ గూడా వీరు వ్యక్తంచేశారు.

ఈ ఇద్దరు వేరువేరు సందేశాలు పంపారు. ఈ ఉద్యమం జయప్రదం కావడానికి అంతా గట్టిగా కృషిచేయాలని వీరు ఉద్బోధించారు.



మలేసియాలో ఒక స్థావరం ఏర్పాటుచేసుకునేందుకు ఇటీవల ఇండొనీసియన్ గెరిల్లా దళానికిచెందిన 56 మంది సైనికులు మలాకా రాష్ట్రంలోని మెర్లిమార్ ప్రాంతంమీద దాడిచేశారు. మలేసియా సైనికదళాలు వారిలో 49 మందిని ఖైదీలుగా పట్టుకున్నాయి. పట్టుబడినవారిలో నలుగురి ముఖాలు కప్పివేసి—గుర్తుపట్టడానికి వీలుకాకుండా—ఒక పోలీసు స్టేషన్‌నుంచి తీసుకువెడుతున్న దృశ్యం. (యు. పి. ఐ)

# భారత-అమెరికా సమష్టి పరిశ్రమలు

## మనదేశంలో మూడు ఏర్పాటయ్యే అవకాశం: ఢిల్లీలో అమెరికా పారిశ్రామికవేత్తల చర్చలఫలితం

న్యూఢిల్లీ, నవంబరు 5: 15 మంది అమెరికన్ పారిశ్రామికవేత్తలతోకూడిన ఒక బృందం, భారత ప్రభుత్వంతోనూ, భారతీయ పారిశ్రామికవేత్తలతోనూ వారం రోజులుగా ఇక్కడ జరిపిన మంతనాల పర్యవసానంగా, ఇంజనీరింగ్ యంత్రాలు, మందులు, తేలికరకం లోహ పరికరాల తయారీకి సంబంధించి కనీసం మూడు పరిశ్రమలు సమిష్టి కృషితో ఏర్పాటుకాగల అవకాశం కనిపిస్తోంది. బృందం చర్చలు నేడు సమాప్తమయ్యాయి.

ఈ మూడు పరిశ్రమలలో ఒకదానికి సంబంధించి ఉభయపక్షాలవారు ఒక ప్రాథమిక ఒప్పందంమీద సంతకాలు చేశారుక బవ్వందాన్ని అనుసరించి భారతీయులకే అధికాంశం వాటాలు ఉంటాయి.

ప్రస్తుత బృందాన్ని పంపిన అంతర్జాతీయ అభివృద్ధి కార్యాచరణసంఘం అధ్యక్షుడు డా॥ బిన్‌బాలింగర్, బృందనాయకుడు శ్రీ ఎన్. డి. ఆబి, విలేఖరులగోష్ఠిలో ఈ ఒప్పందాన్నిగూర్చి ఒక ప్రకటన చేశారు. అయితే, ఒప్పందంమీద సంతకాలు చేసిన వారిపేర్లుగాని పెట్టుబడి మొత్తాన్నిగాని వెల్లడించ డానికి వారు నిరాకరించారు.

తేలికరకం విమానాలు తయారుచేసేందుకు వ్యక్తిస్వామికరంగంలో సమష్టిగా ఒక పరిశ్రమను నెలకొల్పేందుకు గల అవకాశాలనుగూర్చి కూడా బృందం చర్చలు జరిపినట్లు డా. బాలింగర్ తెల్పారు. భారతదేశంలో విమాననిర్మాణ పరిశ్రమ ప్రభుత్వరంగంలో ఉంది. భారీసైనిక విమానాలుమాత్రమే తయారుచేయాలని ప్రభుత్వం ఇంతవరకూ భావించింది. ఇప్పుడు జరిగిన చర్చలఫలితంగా, భారతప్రభుత్వం ఈ విషయాన్ని పునర్విమర్శించుకుని, తేలికరకం విమానవినిర్మాణ పరిశ్రమను వ్యక్తిస్వామికరంగంలో అభివృద్ధిపరచేందుకు నిర్ణయించగలదని ఆశిస్తున్నామని డా. బాలింగర్ అన్నారు. ఈ విషయమై మరికొంత దర్యాప్తు జరిపేందుకు తాము, శ్రీ ఆబి మళ్లీ భారతదేశం రావాలనుకుంటున్నామని చెప్పారు.

తేలికరకం విమానాల తయారీకి భారతదేశంలో ప్రభుత్వరంగంతో సహకరించే అవకాశం లేదని డా. బాలింగ్ ఒక ప్రశ్నకు సమాధానంగా తెల్పారు. తేలికరకం విమానాల తయారీని, భారీ సైనిక విమానాల తయారీతో జతపరచటం అర్థికంగా లాభదాయకమైన విషయం కాదనికూడా ఆయన చెప్పారు.

అమెరికన్‌బృందం ఎలెక్ట్రానిక్ పరిశ్రమను గూర్చికూడా మంతనాలు జరిపిందనీ, అయితే ఇదమిత్థమైన ప్రతిపాదన ఏదీ రూపొందలేదని డా. బాలింగర్ తెలియజేశారు.

## దాపుడుధనం ఆవిష్కృతి

### ప్రభుత్వంచే మరికొన్ని కొత్త చర్యలు

న్యూఢిల్లీ, నవంబరు 7: లెక్కలోకి రాకుండా ఉన్న డబ్బును బయట పెట్టించేందుకు కేంద్ర ఆర్థికశాఖ నేడు కొత్తగా కొన్ని చర్యలు ప్రకటించింది.

పెద్దపిట్టునజరిగే పన్ను ఎగవేతను కనుక్కునేందుకు ఉపకరించే సమాచారం అందజేసేవారికి ఉదారంగా బహుమతులు ఇవ్వటం, గుప్త ఆదాయాలను స్వచ్ఛందంగా బయట పెట్టినవారి విషయంలో కొంత సరళత్వం చూపటం వీటిలో కొన్ని సాదా చేసేందుకు, స్వాధీనం చేసుకునేందుకు ఆదాయపుపన్నుశాఖ కొత్తగా సంపాదించిన అధికారాలు, పెక్కు సందర్భాలలో "కట్టుదిట్టంగా వినియోగించుకొనబడినవి"నీ, సుమారు రు. 90 లక్షల విలువగల లెక్కలోకిరాని సంపద బయటపడిందనీ ఒక అధికారి తెల్పారు.

లెక్కలోకిరాని సంపదను కనుగొనే ఈ ప్రయత్నాలు "క్రమేణా ఎక్కువ అవుతాయ"నీ ఆయన చెప్పారు.

పన్ను చెల్లించవలసిన కొత్తవారిని, దాపుడు ఆస్తులను. వ్యాపారాలను కనుగొనేందుకు ఆదాయపు పన్నుశాఖ నూతన కార్యక్రమాన్ని ప్రారంభించిందని చెప్పారు.

దాదాపు 5 లక్షలమంది కొత్త "అసెసీ"లను కనిపెట్టాలని ఈ శాఖ లక్ష్యం పెట్టుకున్నదనీ, ఈ సంవత్సరంలో ఈ లక్ష్యం అధిగమింపబడవచ్చునేకూడా ఆయన తెల్పారు.

జరిమానా రద్దుచేయటం పెద్ద సౌకర్యం అన్నారు.

దాపుడు ధనంవల్ల ఎటువంటి కష్టాలను, నష్టాలను దేశం ఎదుర్కొనవలసి వస్తున్నదీ వివరిస్తూ, ఆయన ఇలా అన్నారు: "దేశంలో ద్రవ్యోల్బణ హేతువులలో ఇది ఒకటి. జీవన వ్యయం ఇందువల్ల పెరుగుతోంది. ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లుతోంది. న్యాయం ప్రకారం పన్నులు కట్టేవారి మీద పన్నుల భారం అధికమవుతోంది. దాపుడుధనం ఎంత ఉన్నదో చెప్పటం కష్టం. ప్రతి సంవత్సరం వేలకోట్లలో కాకపోయినా, కొన్నివందలకోట్లు దాపుడవుతోందని చెప్పవచ్చు."

## కువైట్ ప్రధాని షేక్ భారత పర్యటన

బొంబాయి, నవంబర్ 7: యువరాజు, కువైట్ ప్రధాని అయిన షేక్ అల్‌సలల్ అల్‌సబాహ్ భారతప్రభుత్వ ఆహ్వానంపై భారతదేశంలో 12 రోజులు పర్యటించే నిమిత్తం, నవంబరు 17 వ తేదీన కువైట్ నుండి విమానంలో న్యూఢిల్లీకి వస్తారనుకుంటున్నారు.

## పర్తకుని విడుదలకు మేజస్ట్రేటు ఆదేశం

హైదరాబాద్, నవంబరు 4: కాచిగూడకు చెందిన ధాన్యవ్యాపారి గుప్తా నందా నీవి విడుదలచేయాల్సిందిగా నాంపల్లినగర మేజస్ట్రేటు శ్రీ మహేశ్వరాయన్ మొన్న ఆదేశించారు.

నిందితుడు 48 బస్తాల బియ్యం నిలవచేసి లెక్కలో చేర్చలేదని, ఇది ఉత్పత్తుకు విరుద్ధమని ప్రాసిక్యూషన్ వాదించారు. పోలీసులు దేశరక్షణనిబంధనలక్రింద అరెస్టు చేశారు. నిందితుడు తన గిడ్డంగులపై పోలీసులు సెప్టెంబరు 1 వ దాడిచేసినప్పుడు ఆగిన అధికారాలను పొందివుండలేదని, కనుక ఆ 48 బస్తాలు స్వాధీనంచేసుకోవడం అక్రమమని వాదించాడు. పైగా ఆగస్టు చివరివారంలో ఆ సరుకును కొన్నానని, అప్పటికి ఈ చట్టప్రకారం తాను లెక్కచెప్పవలసిన పనిలేదని సూచించాడు.

ఈ వాదనను మేజస్ట్రేటు ఆమోదించారు. సరుకు తిరిగి ఇచ్చివేయాలని ఆదేశించారు.

# మద్రాసు చమురు శుద్ధి కర్మాగారంపై నిర్ణయం

## హాల్దియావద్దకూడా స్థాపన: 1971 నాటికి 250 లక్షల టన్నులు ఉత్పత్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, నవంబరు 5: మద్రాసు చమురుశుద్ధి కర్మాగార నిర్మాణానికి సంబంధించి ఒక పథకం దాన్ని భారతప్రభుత్వం "నేషనల్ ఇరానియన్ ఆయిల్‌కంపెనీ—అమెరికా కంబైన్"తో చేసుకోవడానికి ఆమోదించింది. ఈ కర్మాగారశక్తి 25 లక్షల టన్నులు.

కలకత్తా సమీపాన హాల్దియావద్ద మరో 25 లక్షల టన్నుల శక్తిగల చమురుశుద్ధి కర్మాగార నిర్మాణానికికూడా నిశ్చయించబడింది. 1971 నాటికి లక్ష్యం 250 లక్షల టన్నులుగా నిర్ణయించారు. మొదట్లో 285 లక్షలుగా భావించారు. దీర్ఘకాలం ఈ రెండు కంపెనీలతో సాగించిన చర్చలఫలితంగా ఇది సాధ్యమయింది.

ఈ ఇరానియన్ — అమెరికన్ సంయుక్త సంస్థ, ముసాయిదా సవ్వందం ప్రకారం ఈ క్విటీ మూలధనంలో 26 శాతం తీసుకుంటుంది. మిగతా 74 శాతం ప్రభుత్వానికి సడలిపేస్తుంది. యంత్రాలు, సామగ్రి, నిమిత్తం ఆ సంస్థ అందులోంచి కొంత పెట్టుబడి పెట్టుతుంది. మిగతాది రెండు అమెరికన్ బ్యాంకులుఇచ్చే 4 కోట్ల డాలర్ల అప్పు నుంచి సమకూర్చబడుతుంది. దీనిపై వడ్డీ 5 శాతం 25 అర్ధ సంవత్సరపు వాయిదాలలో తిరిగి చెల్లించాలి. ఉత్పత్తి ప్రారంభమయిన పిదప ఏడాదిగడిచాక లెక్కలోకి తీసుకుంటారు. బ్రూలిక్రెంట్ యంత్రాలు, ఎరువుల యంత్రాలు, పెట్రో—కెమికల్ కాంప్లెక్స్ లకు కూడా ఈ అప్పునుంచి పెట్టుబడి లభిస్తుంది.

చమురు కర్మాగారాల విషయంలో ప్రారంభంలో ట్యాంకర్లపై స్వతంత్రపాక్కు, నిర్వహణాధికారం సంయుక్తంగా వుంటాయి. తరువాత భారత్‌కు చెందుతాయి.

ఇక వేరే చమురుకంపెనీతో భారత ప్రభుత్వ సంప్రతింపులు సాగించదనీ, ఈ సంస్థలోకూడా తిరిగి కొనసాగించడం జరగదనీ, ఈ నిర్ణయాలవల్ల తేలుతున్నది. ఇప్పుడు ఆమోదించిన సవ్వందంలో కొన్ని స్వల్ప వివరాలుమాత్రమే ఇక తేలవలసివున్నది.

## లావోస్ సమస్య: రష్యా రాయబారితో రస్క్ చర్చ

వాషింగ్టన్, నవంబరు 5: లావోస్ పరిస్థితి గూర్చి అమెరికా విదేశాంగమంత్రి శ్రీ రస్క్ సోవియటు రాయబారి శ్రీ డోబ్రినిన్‌తో 35 నిమిషాలపాటు చర్చించారు. శ్రీ రస్క్ అభ్యర్థనము మీదనే ఈ సమావేశం జరిగింది.

రష్యా మార్పులు వచ్చినా, సోవియటు మూనియన్ జనవాసల సహ అధ్యక్షపదవిని వహిస్తూనే వుంటుందని హామీ ఇవ్వవలసిందిగా శ్రీ రస్క్ ఈ సందర్భంలో రాయబారి శ్రీ డోబ్రినిన్‌ను కోరినట్లు తెలుస్తున్నది.

అయితే ఇందుకు రష్యా రాయబారి ఏమి సమాధానం చెప్పింది తెలియరావడం లేదు.

G.E.C.
మేతస్సుకు ఒక నిదర్శనము
B.C. 5151 (A.C. మెయిన్స్) 200/250V 40-100 C/(S)
ఇది వాల్వులతో కూడిన అతి మన్నికైన రేడియో. మీకిదుకు చేపుతోనూ తెంపు పొట్టు శేపు ట్యూనింగు హెచ్చు-తగ్గు కరదీపకంతో పెద్ద లౌడ్ స్పీకరు, పెద్ద కీళ్లతో కోపిస్తుంది అలాగే పీపకు, శేపటా గ్రాఫు పిర్యాలు—అందమైన ప్లాస్టిక్ కేబినెట్‌లో—
వెల రు. 325/-మాత్రమే
(పన్నెండు మంగళూరు పన్ను)
ప్రాంతీయపు పన్నులు అదనము
GEC/G431 TE

## ఎంతో హాయిగా వంట చేయుటకు క్రమంగా అనేకమంది గృహిణులు

# కాల్‌గాస్

## ఉపయోగిస్తున్నారు

కాల్‌గాస్‌ను వంట గదియందు అమర్చి ఎంత హాయిగా వంట చేయవచ్చో తెలుసుకోండి. కాల్‌గాస్ ఉపయోగించుట చాల సులభము ... వెంటనే వెలుగుతుంది ... అక్షణమే వేడిని యిస్తుంది ... కన్నిగంటల కాలము వంట చేయుటలో కలిసివస్తుంది... ఇది లాభదాయకము కూడా. కాల్‌గాస్ పరిశుభ్రముగా వుంటుంది ... మసి లేదు ... పొగ రాదు ... శుభ్రపరచుటలో కష్టము లేదు ...

**కాల్‌గాస్ నిరపాయకరమైనది**

కాల్‌గాస్ ఉక్కు సిలిండర్లలో భద్రతగా, అప్పుగా వుపయోగించుట ప్రమాదములను నివారించుటకు స్పెషల్ సేఫ్టీ హాట్స్‌తో నిరపాయముగా మీ వద్దకు వస్తుంది.

హోమ్ డెలివరీ సర్వీసు లభించును

A CALTEX PRODUCT

సోల్ డిస్ట్రిబ్యూటరు: **ఈస్ట్ కోస్ట్ గాస్ కంపెనీ**

రామనాథన్ కృష్ణన్, మేనేజింగ్ డైరెక్టర్, మద్రాస్ సిలిండర్ గాస్ కంపెనీ (ప్రై) లిమిటెడ్, 37, తిరువేంకటం వీధి, మద్రాసు-28. ఫోన్: 71853-74448. 48/9/5, ద్వారకా నగర్, విశాఖపట్నం-4. *ఏజెంట్లు: ముప్పిడి ఆటోమొబైల్స్, సూర్యబాగ్, విశాఖపట్నం-2. ఫోన్: 879. * విజయవాడ గాస్ కంపెనీ, ప్రకాశం రోడ్, గవర్నర్‌పేట సెంటర్, విజయవాడ-2, ఫోన్: 2411. * గాస్ & జనరల్ ట్రేడర్స్, 4వ లైను, బ్రాడీపేట, గుంటూరు. * వెంకటరమణ ఏజెన్సీస్, గంజాంవారి పావుస్, గంజాంవారి వీధి, కాకినాడ. * ఎక్సెల్ ఏజెన్సీస్, బడేటి మునిసిపల్ పార్కు ఎదుట, జి.ఎస్.టి. రోడ్, ఏలూరు. ఫోన్: 243. * శ్రీ ప్రసాద్ గ్యాస్ కం., మైన్ రోడ్, రాజమండ్రి. ఫోన్: 117. * వి. వరదరాజులుఅండ్‌కం., మచిలీపట్నం. ఫోన్: 86. * మెసర్స్ ఎస్. వి. ఆర్. & సన్స్, పెద్దవారి వీధి, విజయనగరం. ఫోన్ నెం: 10. * మెస్సర్సు హోమ్ గ్యాస్ కంపెనీ, అత్యం బిల్డింగ్సు, మెయిన్‌రోడ్, పాలకొల్లు. ఫోన్: 102. తంతి: 'BONDADA' * మెస్సర్సు రెడ్డి & రెడ్డి, ట్రంక్ రోడ్, నెల్లూరు. ఫోన్: 264.

# నెలాఖరుకు అమెరికా బియ్యం రవాణా ప్రారంభం

## సుబ్రహ్మణ్యం వెల్లడి: పాకిస్తాన్ బియ్యానికి సంప్రతింపులు: థాయ్‌ల్యాండ్‌తో ఒప్పందం

కోయంబత్తూరు, నవంబరు 6: అమెరికానుంచి మూడు లక్షల టన్నుల బియ్యం రవాణా బహుశః ఈ నెలాఖరుకు ప్రారంభంకాగలదని కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు వెల్లడించారు. పి. ఎల్. 480 ప్రకారం ఈ కొనుగోలు జరుగుతుందన్నారు.

విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ సుబ్రహ్మణ్యం కాంబోడియా, థాయ్‌లాండ్‌నుంచి వెల 25 వేల టన్నులబియ్యం సప్లయికి సవ్వందాలు జరిగాయని, ఈజిప్టునుంచి 70 వేలటన్నుల సప్లయికి వదివరకే ఏర్పాట్లు చేశామని తెలిపారు. పాకిస్తాన్‌లో 15 వేల టన్నులబియ్యం సప్లయికి సంప్రతింపులు జరుగుతున్నవన్నారు. మద్రాసు, కేరళ, మైసూరుల అవసరాల విషయంలో అసలు ఆంధ్రనుంచి ఎంత లభించగలదో తెలుసుకోవలసివున్నదని చెప్పారు.

ఇంకా ఇలా అన్నారు.

"ఈ ఏడాదిలో విదేశాలనుంచి 56 లక్షల టన్నులు గోధుమ అందింది. వచ్చే ఏడుకూడా 50 లక్షలటన్నులు రావచ్చని ఆశిస్తున్నాను. గత 12 సంవత్సరాలలో ఆహారధాన్యాల ఉత్పత్తి 40 శాతం పెరిగింది. ఇందులో సగం అదనపుభూమిలో పంటద్వారాను, తతిమా సగం నీటివనరులు, ఎరువుల తదితర కారణాలవల్ల సాధ్యమయింది. మూడవ ప్రణాళికలక్ష్యం 10 కోట్ల టన్నులుగా నిర్ణయించినా 8 కోట్లు మాత్రమే లభ్యమయింది. కనుక ఉన్న భూమిలో అదనంగా పండించటం అవసరం ఇందుకు తగిన ప్రోత్సాహం కలిగించాలి, వ్యాపారపంటల ఉత్పత్తి పెరగడంవల్ల నేతవారు ఆహారకొరత ఏర్పడిందని నేను భావించడం లేదు.

"ఈ ఏడాది చక్కెర ఉత్పత్తి 30 లక్షల టన్నులకు అందుకోవచ్చు.

దేశంలో సప్లయి పరిస్థితి గమనించాకనే ఎగుమతి కోటా నిర్ణయిస్తాం."

"డిసెంబరువరకు ప్రస్తుతం కార్డుపై వారానికి కుటుంబానికి ఇవ్వదలచిన ఆరు పీటర్లు బియ్యం సప్లయి అవుతుంది. గోధుమ కోటా పెంచడం గురించి ఆలోచిస్తాం."

"మద్రాసు రాష్ట్రంలో కురుసైపంటలో వరంబరుదాకా కాలక్షేపం చేయవచ్చు. ఇదిగాక ఒరిస్సానుంచి 15 వేల టన్నులు రాబోతున్నాయి. డిసెంబరులో ఆంధ్రనుంచి ఇప్పటికంటె ఎక్కువగా వస్తాయి."

## రేషనింగు: ముఖ్యమంత్రుల బాధ్యత

"రాష్ట్రంలో రేషనింగు ప్రవేశపెట్టడం గురించి ముఖ్యమంత్రులే నిర్ణయించాలి. గుంటూరులో ఈ విషయం చర్చిస్తాం. కాని తుదినిర్ణయం జరుగదు. నేను సునీలనుంచి ఈ నెల 15 న తిరిగిరాగానే మళ్లీ ముఖ్యమంత్రులు సమావేశమవుతారు: ఆహారధాన్యాల సంస్థబిల్లు పార్లమెంటు సమావేశం మొదటిరోజా అనగా 16 న ప్రవేశపెట్టబడుతుంది"

# మద్రాసు చమురు శుద్ధి కర్మాగారంపై వప్పందం

## హాల్దియావద్దకూడా స్థాపన: 1971 నాటికి 250 లక్షల టన్నులు ఉత్పత్తి

(ఆంధ్రపత్రిక ప్